| 103104000001 | 1. ధర్మి రెడ్డి ప్రసాద్<br>2. ధర్మి రెడ్డి అప్పల నాయుడు<br>3. ధర్మి రెడ్డి ప్రశాంతి<br>4. మహేశ్వరి ఎడ్యుకేషనల్ సొసైటీ | బకాయిపడ్డ మొత్తం 1,00,61,894/- (రూపాయలు ఒక కోటి అరవది ఒక్కవేల ఎనిమిది వందల తొంభై నాలుగు మాత్రమే) వడ్డీతో సహా 18.08.2022 వరకు, మరియు పునర్‌చెల్లింపు వరకు భవిష్యత్ వడ్డీతో పాటుగా. | 13(2) నోటీసు తేదీ 22.08.2022 NPA తేదీ 31.05.2019 |

సెక్యూర్డ్ ఆస్తులు/స్థిరాస్తులు/తనఖాపెట్టిన ఆస్తుల వివరణ
ఆస్తి నెం-1:- డాక్యుమెంట్ నెం.4402/2011, విశాఖపట్నంలోని అచ్యుతాపురం పంచాయతీ మరియు మండలం, దుప్పితుర్రు గ్రామములోని సర్వే ఎం. 38ఎ యందు గల $1.32\frac{1}{2}$ సెంట్లు లేదా 0.535 హెక్టార్లు లేదా 6413 చ.గజముల భూమి. సరిహద్దులు : **తూర్పు** : కొనుగోలుదారులు మరియు ధర్మిరెడ్డి నాయుడు బాబుకు చెందిన భూమి, **దక్షిణం**: ధర్మిరెడ్డి నాయుడు బాబుకు చెందిన భూమి, **పడమర** : రోడ్డు మరియు కుంద్రపు దేముడుకు చెందిన భూమి, **ఉత్తరం** : కొనుగోలుదారు భూమి మరియు డి.నాయుడు బాబు భూమి, డి.అర్జున్ భూమి. ఆస్తి నెం-2: డాక్యుమెంట్ నెం. 4401/2011, విశాఖపట్నం యందలి అచ్యుతాపురం పంచాయతీ మరియు మండలం, దుప్పితుర్రు గ్రామం యందలి సర్వే నెం.లు 31,32,39లలోని ఎ॥ $3.89\frac{1}{2}$ సెంట్ల భూమి. **సరిహద్దులు** ఐటమ్ నెం.1. (సర్వే నెం.31 విస్తీర్ణం ఎ.1.93 సెంట్లు లేదా 9341.2 చ.గజములు) **తూర్పు** : డి.నాయుడు బాబుకు చెందిన భూమి, **దక్షిణం** : కుంద్రపు దేముడుకు చెందిన భూమి, **పడమర** : డి.నాయుడు బాబుకు చెందిన భూమి, ఈ షెడ్యూలు యొక్క ఐటమ్ నెం.2. **ఉత్తరం** : కుంద్రపు నరసమ్మకు చెందిన భూమి. ఐటమ్ నెం.2 (సర్వే నెం.32 యందుగల ఎ.0.89 సెంట్లు లేదా 4307.6 చ.గజములు) **తూర్పు** : కుంద్రపు నరసమ్మకు చెందిన భూమి, ఈ షెడ్యూలు యొక్క ఐటమ్ నెం.1, **దక్షిణం** : అమ్మకందారునకు చెందిన మిగులు భూమి, **పడమర** : ధర్మిరెడ్డి నాయుడు బాబుకు చెందిన భూమి, **ఉత్తరం** : ధర్మిరెడ్డి నాయుడు బాబుకు చెందిన భూమి. ఐటమ్ నెం.3. (సర్వే నెం.39 యందలి ఎ.1.07 సెంట్లు లేదా 5178.8 చ.గజములు). **తూర్పు** : అమ్మకందారుకు చెందిన మిగులు భూమి, **దక్షిణం** : కుంద్రపు నరసమ్మకు చెందిన భూమి, **పడమర** : అమ్మకందారునకు చెందిన భూమి. **ఉత్తరం** : ధర్మిరెడ్డి నాయుడు బాబుకు చెందిన భూమి. పై సరిహద్దులలోపు గల మొత్తం 5.22 ఎకరములు సెంట్లు లేదా 25264.8 చ.గజములు అన్ని ఉపయోగకరములు. నీటి కాలువులు మరియు సౌకర్యముల హక్కులతో కూడి యున్నది.

* రియలైజేషన్ లేదా/మరియు చెల్లింపు తేదీ వరకు సంభవించు ఇన్సిడెంటల్ ఖర్చులు, ధరలు, చార్జీలు వగైరా, పైన పేర్కొన తేదీలలో ఆయా డిమాండు నోటీసులలో పేర్కొన్న రేటు వద్ద అదనపు వడ్డీ, తదుపరి వడ్డీతో. పైన తెలిపిన విధంగా ISFC కి చెల్లించుటలో సదరు ఆబ్లిగేటర్స్ విఫలమైనచో, అపుడు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద స్థిరాస్తులు/పై సెక్యూర్డ్‌ఆస్తులపై ISFC ప్రొసీడ్‌అగును మరియు పరిణామాలు మరియు ధరలకు అనుగుణంగా సదరు ఆబ్లిగేటర్స్/చట్టపరమైన వారసులు/చట్టపరమైన ప్రతినిధులు వర్తించు నిబంధనలను అన్నింటినీ భరించవలసి ఉంటుంది.
ISFC యొక్క ముందస్తు లిఖితపూర్వక అనుమతి లేకుండా లేదా అమ్మకం, లీజు రూపంలో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి/స్థిరాస్తులను బదిలీ చేయుటకు సదరు చట్టం క్రింద సదరు ఆబ్లిగేటర్స్/చట్టపరమైన వారసులు/చట్టపరమైన ప్రతినిధులు నిషేధించబడినారు. నిబంధనలు లేదా చట్టం యొక్క ఏర్పాట్లను అతిక్రమించిన లేదా అతిక్రమించే ఏవ్యక్తికి అయినా చట్టం క్రింద ఏర్పాటు చేసిన విధంగా పెనాల్టీ లేదా/మరియు ఇంప్రిజన్‌మెంట్ విధించు అవకాశంకలదు.
ప్రదేశం : విశాఖపట్నం
తేదీ : 13.09.2022
సం/- అధీకృత అధికారి
ఇండియన్ స్కూల్ ఫైనాన్స్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్

13-9Pg4:Layout 1 9/13/22 11:52 PM Page 1



వార్త

జ్ఞానాన్ని మించిన మహా శక్తి ప్రపంచంలో మరొకటి లేదు.
-హాబ్స్

# వదలని వానలు

అతి వృష్టి లేకుంటే అనావృష్టి అన్నట్లుగా ఉంది వాతావరణ పరిస్థితి. రైతు పచ్చగా ఉంటే చూసి ఓర్వలేక పగ బట్టి పిచ్చిపట్టి పంతం పూని ప్రకృతి దెబ్బ మీద దెబ్బ కొడుతున్నట్లుగా ఉంది. లేకపోతే ఏమిటి, జూన్‌లో ఆరంభమైన వర్షాలు విడవకుండా కురుస్తున్నాయి. వ్యవసాయ పనులు చేసుకోవడానికి కూడా తెరిపి ఇవ్వడం లేదు. అటో ఇటో సాగు చేసిన పంటలు నీటిపాలవుతున్నాయి. గతంలో వర్షాలు కావాలని పూజలు, యజ్ఞాలు చేసే ప్రజలు ఇపుడు వర్షాలు వద్దని చేసే పరిస్థితులు దాపురించాయి. ఈ వర్షాలకు ఇప్పటికే కోట్లాది రూపాయలు పంటలు దెబ్బ తిన్నాయి. ఎన్నో చోట్ల చెరువులకు, కుంటలకు, కాలువలకు గండ్లు పడి భూములపై ఇసుకమేటవేసింది. రైతులకు దిక్కు తోచడం లేదు. కలియుగం అంటే ఇదే కాబోలు. మనుషులతో పాటు కాలం కూడా మారిపోతోందని అనిపిస్తుంది. రుతువులు, వాటినిబట్టి కాలాలు, అందుకు అనుగుణంగా సాగు చేయాల్సి పంటలను దృష్టిలో పెట్టుకుని రైతులు విధి విధానాలను రూపొందించుకుంటారు. ప్రభుత్వాలు రూపొందిస్తున్న వ్యవసాయ ప్రణాళికలు కూడా వాటికి తగినట్లుగానే తయారు చేసేవే. రైతులు తమ తమ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఏఏ పంటలు ఎప్పుడెప్పుడు వేయాలో కూడా ప్రణాళికలను వేసుకుంటారు. ఒక రకంగా చెప్పాలంటే రైతుల జీవన విధానం రుతుపవనాలపైన ఆధారపడి ఉంటుంది. ఇంకా సుడుగుండాలు, వాయుగుండాలు ఏర్పడడం కొత్త కాదు. వాటివల్ల భారీ వర్షాలు కురవడం, అవి మొత్తం వ్యవసాయ రంగాన్ని అతలాకుతలం చేయడం రైతులకు అనుభవమే. ఇదంతా సాధారణంగా సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు నెలల్లో జరుగుతాయి. కానీ ఈ సారి పరిస్థితి అలా లేదు. కొన్ని ప్రాంతాల్లో కుంభవృష్టి కురుస్తున్నది. వాతావరణశాఖ అధికారుల అంచనాలకు కూడా అందడం లేదు. భారీ వర్షాలని చెప్తున్నారే తప్ప ఏ ప్రాంతంలో ఎప్పుడు కురుస్తుందో చెప్పలేని పరిస్థితి. గత నాలుగయిదు రోజులుగా కురుస్తున్న కుంభవృష్టి వర్షాల వల్ల తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. గత దశాబ్దంలో ఎన్నడూ లేని విధంగా సెప్టెంబరు నెలలో అత్యధిక వర్షపాతం నమోదైంది. శనివారం ఉదయం నుండి ఆదివారం ఉదయం వరకు ఇరవై నాలుగు గంటల్లో భద్రాద్రి జిల్లా ఆళ్లపల్లిలో అత్యధికంగా 35 సెంటీమీటర్లకు పైగా కుంభవృష్టి నమోదైంది. వాయుగుండాలు ఏర్పడడం వల్ల కొన్ని ప్రాంతాల్లో అప్పటికప్పుడు కారుమేఘాలు ఏర్పడి కుంభవృష్టి వర్షాలు కురుస్తున్నట్టు వాతావరణ శాఖ అభిప్రాయపడుతున్నది. భారీ వర్షాలతో అనేక ప్రాంతాల్లో వాగులు పొంగిపొర్లుతున్నాయి. ఎన్నోగ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. తాజాగా గోదావరిమట్టం మళ్లీ పెరుగుతున్నట్లు వార్తలు అందుతున్నాయి. శ్రీరాంసాగర్‌కు క్రమేపీ వరద పెరుగుతున్నది. శనివారం డెబ్భై వేలకు పైగా క్యూసెక్కులు రాగా సోమవారం ఉదయం నాటికి దాదాపు రెండు లక్షల క్యూసెక్కులకు చేరుకున్నట్లు అధికార వర్గాలు చెపుతున్నాయి. ఇక గోదావరి పరీవాహక ప్రాంతంలోని సింగూరు, నిజాంసాగర్, శ్రీరాంసాగర్, మధ్యమానేరు, దిగువమానేరు, కడెంతో పాటు చిన్నచిన్న వనరులన్నీ పూర్తి స్థాయి నీటిమట్టంతో కళకళలాడుతున్నాయి. మరొకపక్క కృష్ణా పరీవాహక ప్రాంతంలో ఆల్మట్టి, నారాయణపూర్,జూరాల, తుంగభద్ర, శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల తదితర ప్రాజెక్టులన్నీ దాదాపు పూర్తిగా నిండిపోయాయి. కృష్ణాబేసిన్ నుంచి దాదాపు రెండు లక్షల నలభై వేల క్యూసెక్కులకు పైగా నీరు వృథాగా సముద్రం పాలవుతున్నది. ఈ పరిస్థితుల్లో వర్షాలు మరో రెండు, మూడు రోజుల పాటు కురిసే అవకాశం వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.తెలుగు రాష్ట్రాలోనే కాదు దేశవ్యాప్తంగా అన్నదాతల మరణాలు ఆగే పరిస్థితులు కనిపించడం లేదు. రైతుల ఆత్మహత్యలకు కారణమేమిటి అన్నదొక రాజకీయ వివాదంగా మారుతున్నది. ప్రభుత్వ పెద్దలు ఎవరికి తోచిన కారణాలు వారు చెప్పి ఇందులో తమ బాధ్యత లేదని తప్పించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. పెట్టుబడులు విపరీతంగాపెరిగిపోయాయి. ఇన్ని కష్టనష్టాలకోర్చి పంటలు పండించినా గిట్టుబాటు ధరలు రాకపోవడంతో రైతులు కుంగిపోతున్నారు. రుణమాఫీ ప్రకటించినాకొందరు బ్యాంకర్ల చేతివాటంతో అది బుక్ అడ్జెస్ట్‌మెంటుగానే మారిపోయింది. వ్యవసాయ సంక్షోభానికి మూలకారణాల గురించి సమగ్ర అధ్యయనం జరిగినా, ఎన్నో నివేదికలు అందినా పట్టించుకున్నదాఖలాలు లేవు. గత ఇరవై ముప్పై ఏళ్లుగా వ్యవసాయ రంగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని చెప్పవచ్చు. పొరుగునున్న చైనా, తైవాన్, జపాన్, కొరియా వంటి దేశాలు వ్యవసాయ రంగంలో నూతన పరిశోధనల ద్వారా పంటల దిగుబడి పెంచడమే కాక వ్యవసాయాన్ని లాభసాటి వ్యాపకంగా మార్చుకుంటే భారత్‌లో మాత్రం వ్యవసాయ పరిశోధనాలయాలను మూలకు పెట్టి మూడు దశాబ్దాల నాటి పాత వంగడాలతోనే కాలం గడుపుతున్నాం. కొత్త వంగడాలు లేవు. నీటి యాజమాన్య పద్ధతులు ఆధునీకరణ లేదు. ఎరువులు, పురుగుమందులు వాడకంలో మెళకువలు కనిపెట్టడం లేదు. మార్కెటింగ్ వ్యవస్థ నవీకరణ లేదు. అవసరం మేరకు గోడౌన్లు లేవు. శీతలీకరణ గిడ్డంగులు లేవు. ఏ సమయంలో ఏ పంటకు గిట్టుబాటు ధర వస్తుందోముందుగా చెప్పే యంత్రాంగం లేదు. వీటన్నిటి ఫలితంగా వ్యవసాయం రోజురోజుకు సంక్షోభంలో కూరుకుపోతున్నది. ఒక పక్క ప్రకృతి వైపరీత్యాలు, మరొక పక్క పాలకుల అసమర్థత, నిర్లక్ష్యంతో పాటు మరికొందరు అధికారుల అవినీతితో రైతులు కుంగిపోతున్నారు. పెట్టుబడి పెరిగి రాబడి తగ్గి అప్పులపాలవుతున్నారు. ప్రకృతి సహకరించక ఒక ఏడాది నష్టపోయినా వ్యవసాయం లాభసాటిగా వుంటే తట్టుకోగలరు.



ప్రకృతిని అనుసరించడం వల్లకాక, ప్రకృతితో పోరాడటం వల్లనే మానవుడు ఈనాటి స్థితికి రాగలిగాడు.
స్వామి వివేకానంద



దేశం అభివృద్ధి చెందడం అంటే అద్దాలమేడలు, రంగులగోడలు నిర్మించడం కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి
గాంధీజీ

# పేదలవి ఉచితాలు- కుబేరులవి ప్రోత్సాహకాలా!

జర్మనీ, జపాన్, ఇంగ్లాండ్, ఇటలీ తదితర దేశాల్లో కార్పొరేట్లపై 30-40శాతం పన్నులు వసూలు చేస్తున్నారు. ఆహార ఇతర సంక్షేమ సబ్సిడీలు పెద్ద ఎత్తున ఇస్తున్నారు. కానీ మన ప్రభుత్వం 2019న ఒక జీ.వో ద్వారా కార్పొరేట్లు చెల్లించే 30శాతం పన్నును 22శాతానికి తగ్గించారు. ఇంకా తగ్గిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు విజయ్ మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారు 13 రంగాల్లో మోసాలు చేసి లక్షల కోట్లు ఎగనామం పెట్టారు. మన పాలకులు ఇలా వివక్ష ద్వంద్వ విధానాలను కొనసాగిస్తూ ఉచితాల పేరుతో అభాగ్యులైన పేదల నోట్లో మట్టి కొట్టడానికి సిద్ధపడ్డారు. ఆ సంపదలో ప్రజలకు హక్కు లేదా? అనే అంశాన్ని ఎందుకు చర్చలో పరిగణలోకి తీసుకోవాలి.



మేకిరి దామోదర్

అవకాశవాద ఓటు బ్యాంకు రాజకీయాలలో అన్ని పార్టీలు ఆరితేరినాయి. 77శాతం మన దేశ సంపద ఒక్క శాతం కుబేరుల దగ్గర ఉండడం దుర్మార్గం. ఉచితాలు అభాగ్యులకు, అర్హులకు సముచితం. మరోవైపు బడా కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రాయితీలు ఇవ్వడం అనుచితం. ఉచితాల వలలో పడి బడా కార్పొరేట్ శక్తులకు ఇచ్చే అనుచితాలను ప్రశ్నించకుంటే? ఉచితాల పేరుతో సంక్షేమ పథకాలను రద్దుచేసే పెద్ద కుట్రకు తెరలేపినారు. నేడు ఉచిత పథకాల మీద పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. ఉచితాల పేరుతో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం అనే శీర్షికలతో కార్పొరేట్ మీడియా గగ్గోలు పెడుతుంది. ప్రజల మధ్య అసమానతలను రూపుమాపడానికి ప్రభుత్వాలు పాటుపడాలని 308(2) రాజ్యాంగ అధికరణ నిర్దేశిస్తుంది. అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వ చేయూత అత్యంత కీలకమనేది నిర్వివాదాంశం. దశాబ్దాల కాలంలో ఆర్థిక అసమానతలు పెరిగాయి. కోవిడ్ కాలంలో సాధారణ ప్రజలందరూ ఉపాధి కోల్పోయి ఆకలితో అలమటిస్తున్నారు. అదే సమయంలో సంపన్నులు ఆదాయం మాత్రం మరింత రెట్టింపు కాబడ్డాయని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. ఉచితాలు, తాయిలాలు, సంక్షేమ పథకాల మధ్య వ్యత్యాసాన్ని విస్మరించడం అమానవీయం. నేడు జరుగుతున్నచర్చంతా ప్రధానంగా పేదల సంక్షేమం కోసం ఇచ్చే పథకాలను ఉచితాలని, కార్పొరేట్, వ్యాపార రంగానికి ఇచ్చే పథకాలను రాయితీలు, ప్రోత్సహకాల నేలా చర్చకు తెరలేపడంతోనే వివక్ష కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఉచిత పథకాలైన, ప్రోత్సాహకాలైన ప్రజల సంపదే ఇది. ముమ్మాటికి కాదనలేని నిజం. మన కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో బడా కార్పొరేట్, వ్యాపార, పారిశ్రామిక రంగాలకు ఇస్తున్న పన్ను రాయితీలు భూములు, మౌలిక సదుపాయాలు, కరెంటు రుణాలు, నీరు లాంటి సౌకర్యాలు ప్రోత్సాహకాలు రాయితీలు ఉచితంగా భావించడం లేదు. అంతేకాకుండా మరోవైపు ఎంతో మంది పారిశ్రామిక రుణాల పేరుతో అప్పులు తీసుకొని బ్యాంకులను మోసం చేసి తప్పుడు పద్ధతుల్లో ఆర్థిక రంగాన్ని వ్యవస్థలను లక్ష కోట్లు ధనాన్ని చెల్లించకుండా విదేశాలకు వెళ్లిన వారి గురించి చేర్చలేదు. జర్మనీ, జపాన్, ఇంగ్లాండ్, ఇటలీ తదితర దేశాల్లో కార్పొరేట్లపై 30-40శాతం పన్నులు వసూలు చేస్తున్నారు. ఆహార ఇతర సంక్షేమ సబ్సిడీలు పెద్ద ఎత్తున ఇస్తున్నారు. కానీ మన ప్రభుత్వం 2019న ఒక జి.వో ద్వారా కార్పొరేట్లు చెల్లించే 30శాతం పన్నును 22శాతానికి తగ్గించారు. ఇంకా తగ్గిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు విజయ్ మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారు 13 రంగాల్లో మోసాలు చేసి లక్షల కోట్లు ఎగనామం పెట్టారు. మన పాలకులు ఇలా వివక్ష ద్వంద్వ విధానాలను కొనసాగిస్తూ ఉచితాల పేరుతో అభాగ్యుల పేదల నోట్లో మటి కొట్టడానికి సిద్ధపడ్డారు. ఆ సంపదలో ప్రజలకు హక్కు లేదా? అనే అంశాన్ని ఎందుకు చర్చలో పరిగణలోకి తీసుకోవాలి. మన రాజకీయ నాయకులు దేశ ప్రజల నుంచి ఓట్లు, కార్పొరేటర్ శక్తుల నుండి పార్టీలకు ధనం పొందుతూ ఒకరి నుంచి ఒకరిని కాపాడుతామనే అద్భుతమైన హామీ కల్పించడంలో ఆరితీరినారు. ఎన్నికల సమయంలో



అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి అవకాశావాద ఓటు బ్యాంకు మేనిఫెస్టోలను, వాగ్దానాలను, ఆర్థిక వ్యవస్థతో సంబంధం లేకుండా వివిధ పథకాలను ప్రకటిస్తున్నారు. గెలుపు కోసం నగదు, మద్యం, బహుమతులుగా ఇవ్వడం లాంటి స్వార్థ పూరిత విధానాలపై చర్చ జరగాలి. అధికారం చేపట్టాక పాలకులు ప్రాధాన్యతలు మారి పోతున్నాయి. ఎన్నికల హామీలను అమలు చేయని మేనిఫెస్టోలను ప్రజలు అడిగే హక్కు లేదా మేధావులు మీడియా ఆర్థిక నిపుణులు రాజకీయ విశ్లేషకులు ఎందుకు ప్రభుత్వాలని నిలదీయడం లేదు. ఓటు వేసిన ప్రజలకు ప్రశ్నించే హక్కు లేదా? ప్రతిసారి ఎన్నికల్లో ధన ప్రవాహం, మద్యం మూకదాడులు చూస్తున్నాం. ఎన్నికల సంఘం లక్షల కోట్ల ధనాన్ని ఆ వేలపట్టుకు ఉంటుంది. ఎక్కడి దా ధనం? వీటిపై చర్చ జరగడం లేదు. పై చర్చలు చైతన్యం, అవగాహనలు కల్పించకుండా ఉచితాల పేరుతో అభాగ్యులకు, పేదలకు, అర్హులకు అందాల్సిన సంక్షేమ పథకాలను రద్దు చేయడం మంచిది కాదు. స్వాతంత్య్రం వచ్చి 75 యేళ్ల వజ్రోత్సవాలు జరుపుకున్న వేళ గత ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలు చేసినవి శ్వేతపత్రం విడుదల చేయాలని రాజకీయ పార్టీల నాయకులు "ఎర్ర గురిగింజ నీతినే కూడా బలుక్కుని" అవలంబిస్తున్నారు. ప్రజాధనాన్ని కాపాడాల్సి పాలకులు అవినీతికి, బంధుప్రీతికి స్వార్థంతో కార్పొరేట్ శక్తులు తోడుదొంగలా వ్యవహరిస్తూ ప్రభుత్వసంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ వర్గాలకు అమ్మకానికి పెట్టడం కోసమేనా వీరిని ఎన్నుకున్నది. ఎన్నికల ముందు ఇదే చెప్పారా? నల్లధనం తెస్తామన్నారు. పేదోడి ఖాతాలో వేస్తున్న డబ్బు రాలేదు. జిఎస్‌టి రూపంలో ప్రజల వద్ద పన్ను సెన్సు రూపాలలో దోచుకుంటుంది కాదనగలరా? అనే చర్చ జరగాలి. బడా కార్పొరేట్ వ్యాపార వర్గాలు, పాలకుల వద్ద ప్రజల సంపద కేంద్రీకృతమైంది. ఆ సంపద ప్రజలకు పంచాలి. దీనిపై చర్చ జరగాలి. నేటి పాలకులు సరికొత్తగా ఉచిత పథకాల గురించి చర్చ జరగాలని ఇవి ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ఓటు బ్యాంకు విధానాలని వీటి వలన ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన ప్రభావం భారం పడుతుందని అనడం హాస్యాస్పదంగా ఉంది. వీటి నివారణకు కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం, ఆర్థికసంఘం, నీతి ఆయోగ్, లా కమిషన్, రిజర్వ్ బ్యాంకు, రాజకీయ పార్టీలు, ఇతర సభ్యులుగా కమిటీలో ఉండాలని నిర్ణయించినారు. ఈ కమిటీ గానీ, ఉచితాలపై చర్చలు తెరలేపిన వర్గాలుగా గానీ, పైన చర్చించిన అంశాలతో పాటు విస్తృత చర్చ జరిపి ప్రజాధనాన్ని కొద్దిమంది చేతిలోకి కాకుండా దేశ సంపద సమంగా పంచబడేలా విస్తృతస్థాయిలో అధికారాలు గల ఓ స్వయం ప్రతిపత్తి గల సంస్థనో, చట్టమో ఏర్పరచుకొని ఇన్నాళ్ల దోపిడిని అరికట్టాలి. ఆర్థిక, రాజకీయ సామాజిక సమానతను సాధించబడాలి. ప్రజల స్వేచ్ఛ పరిరక్షించబడాలి. నిజంగా చిత్తశుద్ధి ఉంటే సమిష్టిగా అన్ని రాజకీయ పార్టీలు ముందుకు వచ్చి కార్యరూపం దాల్చాలి. నేటి రాజకీయ పార్టీలు, నాయకులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాబోయే ఎన్నికల్లో బకా కార్పొరేట్ వ్యాపార వర్గములకు ఎలాంటి రాయతీలు, ప్రోత్సాహకాలు ఉచిత ఓటు బ్యాంకు పథకాల వల వేయకుండా, దేశ, రాష్ట్ర ఆర్థికస్థితిని పరిగణలోకి తీసుకొని ఎన్నికల మేనిఫెస్టో వాగ్దానాలతో ఎన్నికలలో నిలబడాలి. కొంతమంది రాజకీయ నాయకులకు కార్పొరేట్, వ్యాపార వర్గాలకు, కుబేరులకు దేశ సంపదను దోచిపెట్టే విధానాలకు అడ్డుకట్ట వేయాలి. వెంటనే సంస్కరణలతో గత లోపభూయిష్ట విధానాలకు దిద్దుబాటు చర్యలకు పూనుకోవాలి. ●

# చమురు నిల్వలను సద్వినియోగం చేసుకోవాలి

జన్నాభట్ల నరసింహప్రసాద్

నేటి ఆధునిక ప్రపంచంలో చమురు మరియు చమురు పదార్థాల వినియోగానికి ఎంతో ప్రాధాన్యత ఉన్నది. అభివృద్ధి చెందుతున్న దేశాలు పెద్ద మొత్తాలలో విదేశీ మారక ద్రవ్యాన్ని చెల్లించి చమురును దిగుమతి చేసుకుంటున్నారు. ఎగుమతుల కన్నా దిగుమతుల కరెన్సీ విలువలు దారుణంగా దిగజారిపోతున్నాయి. ఈ విధమైన పరిణామాలకు మన భారతదేశం కూడా మినహాయింపు కాదు. రెండు దశాబ్దాల వరకు గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయదారులు తమ పొలం పనులను పశువులు, సాంప్రదాయ పనిముట్లతో సాగుచేస్తూ ఆహార ఉత్పత్తులను పండించేవారు. జనాభా పెరుగుదల దృష్ట్యా ఆహార అవసరాలను తీర్చటానికి సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేయటానికి తగిన సౌకర్యాలు, పద్ధతులు ప్రవేశపెట్టడం జరిగింది. వాటిలో భాగంగా ట్రాక్టర్, నీటి మోటారు పంపుసెట్లు, ఆధునిక యంత్రాలు ఉపయోగించి పంట దిగుబడిని జనాభా నిష్పత్తికి సరిపడా సాధించడం జరిగింది. దీనిమూలంగా డీజిల్, పెట్రోల్, విద్యుచ్ఛక్తి వినియోగానికి గిరాకీ బాగా పెరిగింది. మనదేశంలో అవసరాలకు తగ్గ చమురు నిల్వలు లేవు కనుక విదేశాల నుండి తప్పనిసరిగా దిగుమతి చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. దేశ ప్రజలకు ఆహారం, వైద్య, విద్య అవసరాలు కల్పించే విషయంలో సాంకేతిక పరిజ్ఞానంతో యంత్రాలు ఉపయోగించి తగు విధమైన సహాయ సహకారాలు చేయడం ప్రభుత్వం ప్రథమ కర్తవ్యం. ప్రస్తుతం సమాజంలో చమురుతో నడిచే వాహనాల వినియోగం



బాగా పెరిగింది. గతంలో ఇంటికి ఒక స్కూటర్‌గాని మోపెడ్‌లాంటి రవాణా వాహనాలు ఉన్నస్థానంలో ఇప్పుడు ఒక్కొక్క ఇంట్లో రెండు లేక మూడు వాహనాలు ఉన్నాయి. చమురు నిల్వలను సమాజశ్రేయస్సుకు వస్తు ఉత్పత్తికి వినియోగించినంత వరకు అభిలాషించవలసినదే. కాని కొంతమంది ధనికులు, రాజకీయ పార్టీలు తమ ఆడంబరాలకు, ఆర్భాటాలకు విచ్చలవిడిగా చమురు నిల్వలను ఖర్చు చేస్తున్నారు. వివాహాలకు, బరాత్‌లకు, సభలు సమావేశాలకు, ధర్నాలకు బహిరంగ సభలకు బైక్ ర్యాలీలకు వందల లీటర్ల పెట్రోల్, డీజిల్, విద్యుచ్ఛక్తిని దుర్వినియోగం చేస్తున్నారు. వందల సంఖ్యలో లారీలను బస్సులను ఉపయోగిస్తూ తమ అభిమానులను మద్దతుదారులను తమ విందులకు వినోదాలకు, కార్యక్రమాలకు తరలిస్తు తమ గొప్పను దర్పాన్ని తెలియజేస్తున్నారు. ఒక వ్యక్తి ఒక రాజకీయ పార్టీలో చేరుతున్నా, లేక ఒక వ్యక్తి అవినీతి ఆరోపణలను ఎదుర్కొని జైలుకు వెళుతున్నా లేక బెయిల్‌పై విడుదలై జైలు నుంచి బయటకు వస్తున్నా వందల కొద్ది వాహనాలతో అభిమానులను తరలించి ర్యాలీగా వెళ్లి మద్దతు తెలుపుతున్నారు. ఇలాంటి చర్యల వల్ల వేల లీటర్ల చమురు నిల్వలు వృథా అవుతున్నాయి. ప్రభుత్వాలు కూడా తమ కార్యక్రమాలను అట్టహాసంగా కాకుండా తగు మాత్రంగా నిర్వహించుకోవాలి. కనుక సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతతో తమవంతు కర్తవ్యంగా ఇంధనాన్ని పొదుపు చేస్తూ దేశ ప్రగతికి పునరంకితులు కావాలని ఆశిద్దాం. ●

# అంతుపట్టని అమెరికా ఆంతర్యం

కనుమ ఎల్లారెడ్డి

పాకిస్థాన్ నైరుతి ఆసియాలో అరేబియా సముద్ర తీరంలో ఉంది. పాక్ 1947 పూర్వ భారత్‌లో భాగం. 1947, ఆగస్టులో బ్రిటిష్ ప్రభుత్వం నుండి విడివడి స్వాతంత్య్రం పొందింది. అప్పుడు జరిగిన అనేక రాజకీయ సంఘటనల వలన ఒక్క రోజు తేడాతో ఆగస్టు 14పాక్, 15న భారతదేశం స్వాతంత్ర దేశాలుగా ఆవిర్భవించాయి. పాక్‌లో ఎక్కువగా తివాచీలు లభ్యమవుతాయి. దీనికి తోడు బియ్యం, పత్తి, తోళ్ళు ప్రధాన ఎగుమతులు, ఇక దిగుమతులలో పెట్రోలియం, నూనెలు, యంత్రాలు, ఆహార పదార్థాలు మొదలయినవి. ఇది పాక్ చరిత్ర టూకీగా, పాకిస్థాన్‌కు అమెరికాకు ఎప్పటినుంచో స్నేహ సంబంధాలు ఉన్నాయి. అమెరికా భారత్ కంటే పాకిస్థాన్‌కే ఎక్కువ సహాయం చేసింది, చేస్తోంది కూడా. సంబంధాలు బెడిసినా, భారత్‌లోని ప్రభుత్వాలు రష్యాకు దగ్గరైనాయి. రష్యాకు మనకు స్నేహం ఎవ్వరూ కాదనలేని నిజం. భారతదేశం స్వాతంత్య్రం పొందినప్పటి నుంచి రష్యా, భారత్‌లు బలమైన, దృఢమైన మిత్రులు, ఇందిరాగాంధీ హయాంలో రష్యాతో మనకు ఇంకా ఎక్కువ సంబంధాలు బలపడ్డాయి. రష్యాతో దీర్ఘకాల స్నేహం కొనసాగుతుందని, రష్యాను భారత్ ఎప్పుడు విడనాడదని తమ అభిప్రాయం వెలిబుచ్చారు. తదనుగుణంగా ఆనాటి నుంచి నేటి వరకు కూడా రెండు దేశాల సంబంధాలు మెరుగుపడ్డాయి. అప్పట్లో భారత్‌కు, అమెరికా, పాక్‌తో సరైన సంబంధాలు పటిష్టమనాయి. పాక్ అనేక శిఖరాగ్ర సమావేశాలలో చర్చించవలసిన అంశాన్ని ప్రక్కన పెట్టి కాశ్మీర్ విషయం లెవనెత్తడం దానికి భారత్ గట్టిగా హెచ్చరించడం జరిగింది. కాశ్మీర్ మాదే అని పాక్ అగ్రదేశాల మద్దతు కొరినట్లైంది. దానికి భారత్ కాశ్మీర్ ఎప్పుడూ భారత్‌లో అంతర్భాగమేనని తేల్చి చెప్పింది. ఒక దశలో కాశ్మీర్ విషయంలో అమెరికా మధ్యర్తిత్వం వహిస్తానని చెప్పినా, అప్పటి పరిస్థితుల దృష్ట్యా భారత్ అంగీకరించలేదు.

కాశ్మీర్ విషయంలో మూడవ వ్యక్తి ప్రమేయం భారత్ ఎప్పటికి అంగీకరించదని తేటతెల్లం చేసింది. చర్చల ద్వారానే కాశ్మీర్ విషయాన్ని తేల్చుకుంటామని భారత్ అనేక పర్యాయాలు చెప్పింది. చెబుతూ వస్తోంది కూడా. ఉగ్రవాదాన్ని ఎగదోస్తు, ఉగ్రమూకలకు మద్దతు ఇస్తూ పాక్ అంతర్జాతీయంగా చెడ్డ పేరు మూటగట్టుకుంది. అందుకు నిదర్శనంగా ఉగ్రవాద నాయకుడు ఒసామా బిన్ లాడెన్ సహాయ, సహకారాలు పాక్‌కు ఉన్నాయనేది లోగుట్టే. పాక్‌కు ఉగ్రవాదుల అండ ఉందని తెలిసి కొన్ని దేశాలు ఉగ్రవాద దేశంగా కూడా ప్రకటించారు. కాశ్మీర్‌లో ఇప్పటికి చొరబాటు జరుగుతూనే ఉంది. రెండు దేశాల మధ్య కాల్పులు జరుగుతూనే ఉన్నాయి. భారతదేశం స్వాతంత్ర వేడుకల నాడు ఉగ్రవాదులు కుట్రలను బట్ట బయలు చేసి భారత్ తమ రక్షణ నిఘా వ్యవస్థ ఏపాటిదో పాక్‌కు తెలియపరచింది. పాక్ కుట్రలు అన్నీ కుదేలు కావడంతో మిన్నకుండి పోయింది. అందుకే పాక్, అమెరికాకు దగ్గర కావడానికి ప్రయత్నం మొదలు పెట్టింది. ముందు నుంచి కూడా పాక్, అగ్రదేశం అమెరికాతో సత్సంబంధాలు ఉన్నాయి.



మనకన్న పాకిస్థాన్‌కే అమెరికా ఎక్కువ సహాయం చేసింది. చేస్తూ వస్తోంది. ఇటీవల బైడెన్ ప్రభుత్వం ఎఫ్ 16 యుద్ధ విమానాలు అందించడానికి ఒప్పుకుంది. ట్రంప్ హయాంలో పాక్‌కు ఎటువంటి సహాయం అందలేదు. ట్రంప్ అధికారంలో ఉన్నప్పుడు ఉగ్రవాద నివారణ చర్యలకు సహాయం అందించినా ఆ దిశలో పాక్ సరైన విధంగా స్పందించలేదు. అందుకే ట్రంప్ అన్ని రకాల సహాయ, సహకారాలు నిలిపి వేశాడు. పాక్ ఉగ్రవాద పోరులో సరైన లక్ష్యం సాధించలేదని ట్రాంప్ వ్యాఖ్యానించడం ప్రశంసించదగ్గదే. ఉగ్రవాదం అరికట్టడానికే ట్రంప్ పాక్‌కు సహాయం చేసినా ఆ దిశలో పాక్ పూర్తిగా పనిచేయకపోవడం, ఉగ్రమూకలను ఏరివేయటంలో పాక్ విఫలమైందని ట్రంప్ పాక్‌కు సహాయం నిలిపివేశాడు. అప్పుడు భారత్‌కు ట్రంప్ దగ్గరైనారు. ట్రంప్ హయాంలో భారత్, అమెరికా సంబంధాలు బాగా బలోపేతం అయినవి కూడా. అందుకు నిమిత్తమే ట్రంప్ భారత్‌లో పర్యటించడం, భారత్‌తో కలిసి పని చేస్తాం అని ప్రకటించడం గమనార్హం. అయితే అమెరికాలో మారిన ప్రభుత్వాల వల్ల బైడెన్ ప్రభుత్వం ఇటీవలే పాక్‌కు అతిపెద్ద మిలటరీ సహాయం అందించడం దేనికొరకో అర్థం కావడం లేదు. ఇక్కడ అమెరికా ఆంతర్యం అంతుబట్టడం లేదు. భారత్ కూడా అమెరికా పాకిస్థాన్‌కు అందిస్తున్న మిలటరీ సహాయంపై ఏమి స్పందించలేదు. విశ్వంలో భారత్ శాంతి కోసం ఏ దేశముతోనైనా పని చేస్తుందని అందరికీ, అన్ని దేశాలకు తెలుసు. వాస్తవానికి బైడెన్ ప్రభుత్వం పాక్‌కు గట్టిగా హెచ్చరికలు కూడా చేసిందని భోగట్టా. ఉగ్రవాద నివారణకు తమతో కలిసి రావాలనే పాక్‌కు భారీ మిలటరీ సహాయం అందించామని, అది నెరవేర్చకుంటే భవిష్యత్‌లో ఏ సహాయ, సహకారాలు పాక్‌కు లభించవని ఓ హెచ్చరిక కూడా జారీ చేసిందని విశ్లేషకుల అభిప్రాయం. ప్రస్తుతం బైడెన్, నరేంద్రమోడీ స్నేహం కంటే, ట్రంప్ మోడీల స్నేహం బలమైనది. తరచి చూస్తే బైడెన్ భారత్‌ను కూడా వదులుకోరు. ఎందుకంటే భారత్ ఒక లక్ష్యంకు కట్టుబడిన తర్వాత దానికోసం పోరాడుతుంది. సాధిస్తుంది అని బైడెన్‌కు తెలుసు. భారత్ కూడా ఇంతవరకు అమెరికా అధిపతులందరితో స్నేహాన్ని కోరుకుంది. ఒక ప్రక్క రష్యాతో సంబంధాలు కొనసాగిస్తూ, మరోపక్క అమెరికాతో సంబంధాలు మెరుగుపరచుకోవడం అంటే అది భారత్ విదేశాంగ లక్షణం అని చెప్పొచ్చు. ప్రస్తుతం రష్యా, ఉక్రెయిన్ యుద్ధ వాతావరణంలో అమెరికా, పాక్‌కు మిలటరీ సహాయం చేయడం అంతుబట్టకుండా ఉంది. అసలు అమెరికా ఆంతర్యం ఏమిటో అర్థం కాని విషయం. ఇక్కడ ఒక్కటే గ్రహించవచ్చు. అమెరికా, భారత్, పాకిస్థాన్ రెండింటిని సమదృష్టితో చూస్తున్నదేమో, ఆ దిశలో ప్రయత్నాలు సాగిస్తుందేమో! అమెరికా ఆంతర్యం ఏమిటో మరి. ●

# ప్రజావాక్కు



### భారీ వర్షాలతో అతలాకుతలం

ఇటీవల రెండు తెలుగురాష్ట్రాలు అతివర్షాలతో అతలాకులం అవుతున్నాయి. మొన్న బెంగళూరు నగరం భారీ వర్షాలకు నగరంలో అనేకప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రజలు నిత్యావసర వస్తువులను కొనుగోలు చేసుకునేందుకు కూడా ఇబ్బందులు పడ్డారు. ఐటీకాలనీలు మొత్తం వారం రోజులు నీటిలోనే వుండిపోవాల్సి దుస్థితి ఏర్పడింది. తరచుగా అల్పపీడనం వల్ల అతివర్షాలతో చేతికి వచ్చిన పంటలు నీటమునిగిపోయాయి. దీంతో ధరలు ఆకాశం అంటుతున్నాయి. కూరగాయల ధరలు కూడా పెరిగిపోయాయి. వర్షాలు ఆగిపోయిన తర్వాత నిల్వ నీటివల్ల అంటురోగాలు ప్రబలే అవకాశం ఉంది. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండడం మంచిది.

- వాణి, హైదరాబాద్

### ప్లాస్టిక్ వాడకంతో ముప్పు

ప్రభుత్వాలు ఎన్ని హెచ్చరికలు చేస్తున్నా ప్లాస్టిక్ వాడకాన్నిమాత్రం తగ్గించడంలేదు. దీనివల్ల ప్రకృతి తలకిందులుగా మారిపోతున్నది.అధికవర్షాలు, అధికఎండలు, అధిక చలితో భూమి తన సహజత్వాన్ని కోల్పో తున్నది. ప్లాస్టిక్ వాడకం పెరగడం వల్ల భూమిలో ఆ వ్యర్థాలు కొన్ని వందల సంవత్సరాలైనా కరిగిపోకుండా అలాగే వుండపోవడంతో భూమి వేడి అధికం అవుతున్నది. అంతేకాదు వర్షాకాలంలోను, వేసవిలో అల్పపీడనాలు అధికంఅయి, విపరీతమైన వర్షాలు కురుస్తున్నాయి. ప్లాస్టిక్ వాడకాన్ని ఇలాగే వాడుతూపోతే స్వచ్ఛమైన ఆక్సిజన్ కూడా కరువైపోతుంది. రానున్న తరాల వారికి స్వచ్ఛమైన గాలి లభించదు. కాబట్టి ప్రజలంతా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి.

- పి. శామ్యూల్, ఫిలిప్పైన్స్

### పెరుగుతున్న నిరుద్యోగం

యువత నిరుద్యోగంతో సతమతమవుతున్నది. డిగ్రీలు పూర్తిచేసి, ఐదారు సంవత్సరాలు గడుస్తున్నా తగిన ఉపాధిని పొందలేకపోతున్నారు. డబ్బున్నవారు విదేశాలకు ఉన్నత విద్యకోసం తరలిపోతుంటే, మధ్యతరగతి, పేదలు మాత్రం విదేశాలకు వెళ్లలేక, ఉన్నఊర్లో ఉద్యోగాలు దొరకక ఇబ్బందులు పడుతున్నారు. తెలుగురాష్ట్రాల ప్రభుత్వాలు ఉపాధికి తగిన మార్గాలను కల్పించాలి. యువతకు వారి అర్హతలను బట్టి ఉద్యోగాలను భర్తీ చేయాలి. ఇందుకు తగిన నోటిఫికేషన్లను ఆలస్యం చేయకుండా విడుదల చేసి, ఆయాపోస్టులు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్నవాటిని వెంటనే భర్తీచేయాలి.

- ప్రతిభ, సికిందరాబాద్

### రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి

ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. ప్రత్యేకంగా వీకెండ్ రోజుల్లో ఈ ప్రమాదాలు అధికంగా ఉంటున్నాయి. నగరాల్లో అయితే మరీ ఎక్కువగా జరుగుతున్నాయి. అర్ధరాత్రివేళ్లలో పబ్బులు, ఆయామద్యం షాపుల్లో తాగి, మత్తులో వాహనాలు నడపడం వల్ల సగం ప్రమాదాలకు కారణంగా ఉంటున్నారు. డ్రైవింగ్‌లో నిర్లక్ష్యం, వేగంతో అమాయక ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. కుటుంబాలు అనాథల్లా మారిపోతున్నాయి. ట్రాఫిక్ పోలీసులు ఎన్ని జాగ్రత్తలు పాటిస్తున్నా, ప్రమాదాలను మాత్రం అరికట్టలేకపోతున్నారు. ప్రజల్లో మార్పు రానంతవరకు ఈ ప్రమాదాలు అదుపు కాలేవు. వేగం కన్నా ప్రాణం మిన్న అని ప్రతిఒక్కరు డ్రైవింగ్ సమయంలో జాగ్రత్తలు తీసుకుంటే రెండువైపుల కుటుంబాలకు క్షేమకరం ఉంటుంది.

- శోభారాణి, చెంగిచెర్ల, హైదరాబాద్

### ప్రత్యామ్నాయం లేకనే!

మూడు దశాబ్దాలపాటు పశ్చిమబెంగాల్‌ను ఏకచ్ఛత్రాధిపత్యంగా పాలించిన కమ్యూనిస్టు పార్టీని చిత్తుగా ఓడించి అధికారంలోకి రాగలిగింది తృణమూల్ కాంగ్రెస్. అది కూడా ఒకసారి కాదు రెండుసార్లు కాదు ముచ్చటగా మూడుసార్లు. వివిధ రాష్ట్రాలలో ఉన్న ప్రాంతాయపార్టీలు కూడా శాసనసభ ఎన్నికలలో ఘనవిజయం సాధిస్తూ అధికారంలోకి వస్తున్నాయి. డి.ఎమ్.కె, వైఎస్‌ఆర్‌సిపి, తెలుగుదేశం, టిఆర్‌ఎస్, ఆమ్‌అద్మీపార్టీ ఇవికాక మరికొన్నిరాష్ట్రాలలో కూడా ప్రాంత్రీయ పార్టీలు ఏకపక్ష విజయాలు సాధిస్తున్నాయి. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపి దిమ్మ తిరిగి మైండ్ బ్లాక్ అయ్యేలా చేస్తున్నాయి. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలను దశాబ్దాలపాటు కాంగ్రెస్ పాలించింది. ఇప్పుడు బిజెపి పాలిస్తోంది. ఈ రాష్ట్రాలలో మరో ప్రత్యామ్నాయం లేదు. అందువల్లనే జాతీయపార్టీలు గెలుస్తున్నాయి.

-ఎం. శ్రీనివాస్, హైదరాబాద్

### ఆన్‌లైన్ మోసాలతో జాగ్రత్త

ఇటీవలకాలంలో ఆన్‌లైన్‌మోసాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. అకౌంట్లలో ఉన్న డబ్బు ఎప్పుడు ఎవరు మాయం చేస్తారో తెలియని అయోమయస్థితిలో డిపాజిట్‌దారులు ఆందోళనలతో ఉంటున్నారు. డబ్బు డ్రా చేద్దామని ఎటిఎంలకు వెళ్తే అక్కడ కేటుగాళ్లు మాటువేసి, పాస్‌వర్డులను తెలుసుకుని, మన కష్టార్జితాన్ని గంటల వ్యవధిలో తమ అకౌంట్లలో జమచేసుకుంటున్నారు. అనుమతి లభించింది,

- ప్రసాద్, నిడదవోలు

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## ఒక్కరోజులో కరోనా కేసులు 5217, మృతులు 11
### దేశంలో మొత్తం బాధితులు 4,44,97,995

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు12:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 5217కేసులు నమోదయ్యాయి.11మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,97,995కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,39,25,239మంది కోలుకోగా 44,591మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,165కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.71 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,10,832కి చేరగా,79,56,324మంది వరకు కోలుకున్నారు.1,48,288మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,71,229కిచేరింది.అందులో 66,89,494మంది కోలుకున్నారు.70,908మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,58,557కి చేరింది.అందులో 40,14,027మంది కోలుకున్నారు. 40,259 మందిమరణించారు.తమిళనాడులో కరోనాబాధితులసంఖ్య 35,73,667కి చేరింది. అందులో 35,30,763 మంది కోలుకున్నారు. 38,038మంది మరణించారు.

## ఎఐఎడిఎంకె కార్యాలయం జప్తు తీవ్రమైన చర్య
### తమిళనాడు మాజీ సిఎం పన్నీర్‌సెల్వం వినతిని తోసిపుచ్చిన సుప్రీం ధర్మాసనం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** మద్రాస్ హైకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వం దాఖలు చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చినప్పటికీ ఎఐఎడిఎంకె పార్టీ కార్యాలయాన్ని జప్తు చేయడమనేది ప్రజాస్వామ్య వ్యవస్థలో తీవ్రమైన చర్య అని సుప్రీంకోర్టు సోమవారం తెలిపింది. రెండు నెలల క్రితం హైకోర్టు తీసుకున్న నిర్ణయంతో మొత్తానికి శాంతి పునరుద్ధరణ జరిగిందని జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొన్నది. గత జూలై 11న పార్టీ జనరల్ కౌన్సిల్ సమావేశం తర్వాత పార్టీ ప్రధాన కార్యాలయం బయట పన్నీర్‌సెల్వం, పళనిస్వామి అనుచరుల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకున్నది. ఈ సమావేశంలోనే పార్టీనుంచి పన్నీర్‌సెల్వంను బహిష్కరించిన విషయం తెలియడంతోనే ఇద్దరు నేతల అనుయాయులు గొడవకు దిగడంతో సమస్య మొదలైంది. ఈ గొడవ ముదిరి హింసకు దారితీయడంతో పార్టీ ప్రధాన కార్యాలయానికి దక్షిణ చెన్నై ఆర్డీవో తాళంవేసి సీల్‌వేసి జప్తు చేశారు. ఇదిలా ఉండగా.. ఇద్దరు నాయకుల విజ్ఞప్తులను హైకోర్టు పరిగణనలోకి తీసుకున్నప్పటికీ రెవెన్యూ విభాగం ఆర్డర్‌ను పక్కనపెట్టి పార్టీ కార్యాలయాన్ని పళనిస్వామికి స్వాధీనం చేసింది. దాంతో మద్రాస్ హైకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ పన్నీర్‌సెల్వం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఓ రాజకీయ పార్టీని జప్తు చేయడమే తీవ్రమైన చర్య అని జస్టిస్ చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. ఆయా నేతల అనుచరులు పార్టీ కార్యాలయం బయట గొడవకు దిగితే అది శాంతిభద్రతలకు సంబంధించిన అంశమని, దాన్ని ఆసరాగా తీసుకుని పార్టీ కార్యాలయాన్ని జప్తు చేయడమనేది ప్రజాస్వామ్యవ్యవస్థలో చాలా తీవ్రమైన చర్య అని కోర్టు వ్యాఖ్యానించింది.

## రాణి రాసిన రహస్య లేఖ..
## వెలుగు చూసేది 2085లోనే!



**సిడ్నీ, సెప్టెంబరు 12:** బ్రిటన్ మహారాణి ఎలిజబెత్ 2 అస్తమయంతో ఆమెకు సంబంధించిన పలు విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఆమెకు ఆస్ట్రేలియాతో ముడిపడిన ఓ ఆసక్తికరమైన విషయం ప్రపంచానికి తెలిసింది. ఇదంతా రాణి రాసిన లేఖ గురించే. ప్రస్తుతం ఆ లేఖను సిడ్నీలో ఓ రహస్య ప్రాంతంలో భద్రపరిచారట. మరో 63 ఏళ్ల వరకు దానిని తెరిచే వీలు లేదట! ఆస్ట్రేలియా మీడియా వెల్లడించిన కథనం ప్రకారం 1986, నవంబర్‌లో ఎలిజబెత్2 ఆస్ట్రేలియాలోని సిడ్నీ ప్రజలను ఉద్దేశించి లేఖ రాశారు. ప్రస్తుతం దానిని సిడ్నీలోని క్వీన్ విక్టోరియా భవనంలో ఓ రహస్య ప్రదేశంలో భద్రపరిచారు. అయితే అందులో ఏముందో ఆమె వ్యక్తిగత సిబ్బందితో సహా ఎవరికీ తెలియదు. మరో విషయం ఏమిటంటే 2085 వరకు దానిని తెరిచి, చదివేందుకు వీలు లేదు. 2085లో తగిన రోజు చూసుకుని ఈ లేఖను తెరవండి.సిడ్నీప్రజలకు నా సందేశాన్ని చేరవేయండి అని నాటి నగర మేయర్‌ను ఉద్దేశించి రాణి సూచించినట్లు తెలుస్తున్నది. ఆ లేఖపై ఎలిజబెత్ ఆర్ అనే సంతకం కూడా ఉంది. ఇదిలా ఉంటే తమ దేశాధినేత ఎలిజబెత్ 2 మృతి పట్ల ఆస్ట్రేలియా సంతాపం తెలియచేసింది. 16 సార్లు తమ దేశంలో పర్యటించినట్లు వెల్లడించింది. ఇక దేశాధినేతగా రాణిని కొనసాగించాలా వద్దా? అనే దానిపై 1999లో ఆ దేశం ప్రజాభిప్రాయ సేకరణ కూడా నిర్వహించింది. అయితే అది నెగ్గలేదు. ప్రస్తుతం కింగ్ ఛార్లెస్3ని తమ దేశాధినేతగా ప్రకటించింది.

## ఎస్‌సివో సదస్సుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్
### ద్వైపాక్షిక చర్చలపై ఎటువంటి స్పష్టతలేని చైనా



**బీజింగ్, సెప్టెంబరు 12:** ఉజ్బెకిస్థాన్‌లో ఈ వారం జరగబోయే షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ హాజరుకానున్నారు. ఈ మేరకు డ్రాగన్ సర్కార్ సోమవారం అధికారంగా ప్రకటించింది. సెప్టెంబరు 14 నుంచి 16 వరకు జిన్‌పింగ్ కజకిస్తాన్, ఉజ్బెకిస్థాన్ దేశాల్లో పర్యటించనున్నారని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి హువా చున్‌యింగ్ ఓ ప్రకటనలో వెల్లడించారు. సెప్టెంబరు 14న జిన్‌పింగ్ కజకిస్థాన్ వెళ్లనున్నారు. అక్కడి నుండి ఉజ్బెకిస్థాన్ వెళ్లి సెప్టెంబరు 15,16 తేదీల్లో జరిగే ఎస్‌సివో సదస్సులో పాల్గొంటారు అని చున్‌యింగ్ తెలిపారు. అయితే సదస్సులో భాగంగా ఇతర దేశాధినేతలతో ద్వైపాక్షిక చర్చలపై డ్రాగన్ ఎటువంటి ప్రకటనా చేయలేదు. దీంతో జిన్‌పింగ్, మోడీ భేటీపై సందిగ్ధత కొనసాగుతోంది. ఉజ్బెకిస్థాన్‌లోని సమర్‌కండ్‌లో ఎస్‌సివో సదస్సు జరగనుంది. ఎనిమిది దేశాల ఈ ఆర్థిక, భద్రతా కూటమిలో చైనా,భారత్ ప్రధాన సభ్యదేశాలుగా ఉన్నాయి. రష్యా, పాకిస్థాన్, కజకిస్థాన్, కిర్గిస్థాన్, తజకిస్థాన్, ఉజ్బెకిస్థాన్ మిగతా సభ్య దేశాలు. ఈ సదస్సుకు భారత ప్రధాని మోడీ, రష్యా అధ్యక్షుడు పుతిన్, పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ హాజరుకానున్నారు. ఈ సదస్సు లో భాగంగా మోడీ, జిన్‌పింగ్, పుతిన్‌లతో ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశమున్నట్లు తెలుస్తున్నది. అయితే దీనిపై చైనా నుంచి ఇంతవరకు ఎలాంటి ప్రకటన రాలేదు. తూర్పులద్దాఖ్‌లోని కీలక ప్రాంతమైన గోగ్రా, హాట్‌స్ప్రింగ్స్ నుంచి బలగాల ఉపసంహరణకు రెండు దేశాలు సుముఖత చూపడంతో వీరి భేటీపై జోరుగా ప్రచారం సాగుతోంది.

## తూర్పులడక్ సరిహద్దులనుంచి ఇరుదేశాల
## సైనిక దళాలు వెనక్కి: ఆర్మీచీఫ్ మనోజ్‌పాండే



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** భారత్‌చైనా మిలిటరీ దళాలు గోగ్రా హాట్‌స్ప్రింగ్స్ నుంచి వెనక్కుమళ్లుతున్నట్లు భారత్ ఆర్మీచీఫ్ మనోజ్‌పాండే స్పష్టం చేసారు. 15వ నెంబరు పెట్రోలింగ్ పాయింట్‌గా గోగ్రా హాట్‌స్ప్రింగ్స్ వద్ద ఇరుదళాలు భారీ ఎత్తున మొహరించిన సంగతి తెలిసిందే. తూర్పులడక్‌లో భారీ ఎత్తున నెలకొన్న ఉద్రిక్తతల అనంతరం దశలవారీగా ఇరువైపులా దళాల ఉపసంహరణ మొదలయింది. విదేశాం గ మంత్రిత్వశాఖ పరంగా చూస్తే ఈనెల 9వ తేదీనుంచే ఇరుదేశాల సైనికదళాలను ఉపసంహరించడం ప్రారంభం అయిందని, 12వ తేదీతో ముగుస్తుందని ప్రకటించింది. చివరి విడత సైనికదళాల ఉపసంహరణ సోమవారం కొనసాగింది. లడక్‌లో రెండురోజులపర్యటన అనంతరం ఆర్మీచీఫ్ మనోజ్‌పాండే సోమవారం ఢిల్లీకి తిరిగివచ్చారు. మాణెక్‌షా కేంద్రంలో సైనికరవాణా వ్యవస్థపై జరిగిన సదస్సులో ప్రసంగించారు. రెండేళ్లక్రితం తూర్పుడక్ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రి క్తతలు,ప్రతిష్టంభనను కూడా తనప్రసంగంలో ప్రస్తా వించారు. తూర్పుడక్ ప్రాంతంలో నెలకొన్న భద్రతాపరిస్థితులపై సమగ్రస్థాయిలో సమీక్షనిర్వహించారు. ఆ తర్వాతనే గోగ్రా హాట్‌స్ప్రింగ్స్ నుంచి రెండుదేశాల దళాలను ఉపసంహరించాలని నిర్ణయించినట్లు చెప్పారు. తూర్పుడక్ సరిహద్దుల్లోప్రతిష్టంభన 2020 మే ఐదవ తేదీనుంచి ప్రారంభం అయింది. ప్యాంగాంగ్ సరస్సు ప్రాంతంలో ఇరుదళాల మధ్య నెలకొన్న వివాదం తారస్థాయికి చేరింది. దీనితో వేలాదిగా సైని కులు, ఆయుధాలు, యుద్ధ సామగ్రిని అక్కడకు తరలించారు. రక్షణ మంత్రిత్వశాఖ కూడా ఈనెల 9వ తేదీనే గోగ్రా ప్రాంతంనుంచి రెండుదేశాల సైనికుల ఉపసంహరణ కొనసాగుతుందని వెల్లడించింది. విదేశాంగశాఖప్రతినిధి అరిందమ్‌బాగ్చి ఈప్రాం తంలో దళాల ఉపసంహారణ ఎనిమిదవ తేదీఉదయం ఎనిమిదిన్నరగంటలనుంచి ప్రారంభం అయిందని, సోమవారంతోనే ముగుస్తుందని తెలిపారు.

## పరుగెత్తి సర్జరీచేసిన వైద్యనిపుణుడు
### వైద్యరంగానికే స్ఫూర్తినిచ్చిన బెంగళూరు గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు



**బెంగళూరు, సెప్టెంబరు 12:** బెంగళూరు నగరం అంటేనే ట్రాఫిక్ రద్దీలతోను, ట్రాఫిక్ జామ్‌లతో నిరంతరం సమస్యలతో కూడుకున్న నగరం అనేది తెలిసిందే. ఐటినగరంగా పేరుపొందిన ఈ మహానగరంలో అత్యవసర పనులనిమిత్తం వెళ్లాలంటే గగనమే. అలాంటిది ట్రాఫిక్‌జామ్‌లో ఇరుకున్న ఒక వైద్యుడు రోగికి అత్యవసరంగా చికిత్స అందించాలన్న తపనతో ట్రాఫిక్‌జామ్‌ను అధిగమించేందుకు మూడు కిలోమీటర్లు పరుగెత్తుకుంటూ వెళ్లిన సంఘటన అన్ని రంగాల వారికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. గ్యాస్ట్రో ఎంటరాలజీ సర్జన్‌గా మణిపాల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న డా.గోవింద్ నందకుమార్ అత్యవసరంగా ల్యాపరోస్కోపిక్ గాల్‌బ్లాడర్ శస్త్రచికిత్సను నిర్వహించాల్సి వచ్చింది. షార్జాపూర్ మరథల్లి మార్గంలో ట్రాఫిక్‌జామ్‌లో ఆయన చిక్కుకుపోయాడు. శస్త్ర చికిత్స అత్యవసరంగా చేయాల్సి రావడంతో జాప్యం జరిగితే మహిళా రోగికి నష్టం వాటిల్లుతుందని భావించిన నందకుమార్ తన కారును అక్కడే వదిలేసి మూడు కిలోమీటర్లు పరుగెత్తుకుంటూవెళ్లి ఆసుపత్రికి చేరుకుని శస్త్రచికిత్సను చేసాడు. అంతేకాకుండా ట్రాఫిక్ దుర్గతులను వివరించేందుకు తాను పరుగెడుతున్న లఘు చిత్రాన్ని ఇన్‌స్టా హ్యాండిల్‌లో పోస్టుచేసాడు. సెంట్రల్ బెంగళూరునుంచి మణిపాల్ ఆసుపత్రికి రోజువెళతానని, ఈశాన్యబెంగళూరులో ఉన్న ఈ ఆసుపత్రికి వెళ్లాలంటే కొంత వ్యవధిపడుతుందని, శస్త్రచికిత్స ఉన్నందున సత్వరమే ఇంటినుంచి బయలు దేరానని, నాసర్జరీలోని బృందం కూడా తాను వెళ్లినవెంటనే శస్త్రచికిత్స చేసేందుకు అన్ని ఏర్పాట్లుసిద్ధంచేసారని తెలిపాడు. డ్రైవర్‌ను కారును అక్కడే వదిలేసి ఆసుపత్రికి వెళ్లేపరిస్థితి ఉన్నందున పరుగుతోనే ఆసుపత్రికి చేరుకున్నట్లు తెలిపాడు. వెనువెంటనే నందకుమార్ టీమ్ అనస్తీషియా ఇచ్చి ఆపరేషన్ థియేటర్‌కు తీసుకువచ్చారు. ఎలాంటి జాప్యం లేకుండా వైద్యుడు తన సర్జరీదుస్తులు ధరించి శస్త్రచికిత్సను పూర్తిచేసాడు. విజయవంతంగాపూర్తి చేయడంతోపాటు రోగిని సకాలంలో డిశ్చార్జి చేసారు. బెంగళూరులోని భారీ వర్షాల కారణంగా అనేకప్రాంతాల్లో వర్షపునీరు రోడ్లపైనే నిలిచిపోయి ట్రాఫిక్‌జామ్‌లకుకారణం అయింది. బెంగళూరు మైసూరు హైవేపై కూడా అనేక వాహనాలు వర్షపునీటిలోమునిగి వెళుతుండటంకనిపించింది. కొన్ని చోట్ల పడవల్లో నిర్వాసితులను ఒడ్డుకు తరలించిన సందర్భాలు కూడా లేకపోలేదు. ఈపరిస్థితిలో నందకుమార్ తీసుకున్న నిర్ణయం అటు వైద్యరంగంలోనే కాకుండా ప్రజాబాహుళ్యంలో కూడా ప్రశంసలకు నోచుకుంది.

## ఎల్ఎస్‌డి నివారణకు సత్వర చర్యలు
### అంతర్జాతీయ డెయిరీ సదస్సులో ప్రధానిమోడీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పాడిపశువులకు సోకుతున్న లంపి చర్మవ్యాధిని కట్టడిచేసేందుకు తక్షణ చర్యలు చేపట్టామని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. ఎల్ఎస్డీగా పేర్కొంటున్న ఈ చర్మవ్యాధి అనేక రాష్ట్రాల్లోని పాడిపశువులకు సోకిందని తెలిపారు. ప్రత్యేకించి పాడిపరిశ్రమ రంగానికి విఘాతం కలిగిస్తున్నందున తక్షణమే కట్టడి కార్యాచరణచేపట్టాలని రాష్ట్రాలను ఆదేశించినట్లు తెలిపారు. మన శాస్త్రవేత్తలు కూడా ఇందుకోసం ఎల్ఎస్‌డి వ్యాక్సిన్‌ను దేశీయంగానే రూపొందించారని స్పష్టంచేసారు. అంతర్జాతీయ డైయిరీ సమాఖ్య ఆధ్వర్యంలోప్రపంచ డైయిరీ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఇండియా ఎక్స్‌పోసెంటర్ అండ్ మార్ట్ నిర్వహణ ప్రాంగణంలో ఈ సదస్సు జరిగింది. అనేక రాష్ట్రాల్లో ఎల్ఎస్‌డి కారణంగా విలువైన పశుసంపదకు నష్టం వాటిల్లిందని ఆయన అన్నారు. పాడిపశువుల గణాంకాలపై భారత్ అతిపెద్ద డేటాబేస్ రూపొందిస్తోందని, డైయిరీ రంగానికి లింక్ అయి ఉన్న ప్రతి పాడిపశువు లెక్కలు కూడా ఇందుకు జతచేయడం జరుగుతుందని మోడీ అన్నారు. అంతేకాకుండా ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి బయోమెట్రిక్ గుర్తింపు వ్యవస్థను కూడా పశుసంపదకు ప్రవేశపెడుతున్నామని, ఇందుకోసం యానిమల్‌బేస్(పశుసంపదబేస్)స్కీం కింద ఈ గణాంకాలుసేకరిస్తున్నట్లు తెలిపారు. పశు ఆధార్‌కింద డిజిటల్ గుర్తింపు అమలవుతోందని, దీనిద్వారా ఆపశువుల ఆరోగ్యం నిరంతరం పరిశీలించేందుకు వీలుకలుగుతుందన్నారు. అంతేకాకుండా డైయిరీ రంగాన్ని మరింత విస్తరించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ప్రపంచంలోనే భారత్ అతిపెద్ద పాల ఉత్పత్తి దేశమని, సాలీనా 210 మిలియన్ టన్నులు ఉత్పత్తి అవుతున్నాయని ప్రధాని వివరించారు. ప్రపంచస్థాయిలో పాల ఉత్పత్తి వృద్ధి రెండుశాతం ఉంటే భారత్‌లో పాల ఉత్పత్తి వృద్ధిరేటు ఆరుశాతంగా ఉందన్నారు. ఎల్ఎస్‌డి అనేది ప్రమాదకరమైన వైరల్ వ్యాధిగా గుర్తించారని, దీనివల్ల పశువులకు జ్వరం రావడం, చర్మంపై దద్దుర్లు, పెద్ద మచ్చలు సోకుతాయని అన్నారు. దీనివల్ల తరచూ పశువులు చనిపోయే ప్రమాదం కూడా ఉందని తేలింది. దోమలు, ఈగలు, కందిరీగలు, పేలు కారణంగానే ఈ వైరస్ సోకుతుందని, అంతేకాకుండా కాలుష్య ఆహారం, కలుషిత నీరుసేవించడం వల్లకూడా సోకుతుందని పశుసంవర్ధకశాఖ ఉన్నతాధికారులు వెల్లడించారు. అంతర్జాతీయ సదస్సులో మత్స్యశాఖ, పశుసవంర్ధకశాఖ, డెయిరీ మంత్రిత్వశాఖల మంత్రి పరషోత్తం రూపాలా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, డైయిరీశాఖలమంత్రి సంజీవ్ బల్యాన్‌లు కూడా పాల్గొన్నారు.

## డ్రాగన్‌ఫ్రూట్ సాగుతో సిరులు కురిపిస్తున్న ఇంజినీర్



**షాజహాన్‌పూర్(యుపి), సెప్టెంబరు 12:** బీటలు వారిన బంజరుభూముల్లో ఇపుడు సిరులు పండించడమే కాకుండా రాష్ట్రంలోని పలువురు రైతులకు స్ఫూర్తిగా నిలిచాడో యువ ఇంజినీరు. డ్రాగన్‌ఫ్రూట్‌ను పండిస్తూ భారీ ఎత్తున దిగుబడులు తెస్తున్నాడు. ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్‌జిల్లాలో ఒక ఇంజనీరింగ్‌గ్రాడ్యుయేట్‌చేసిన అవిరళకృషికి ఇపుడు రాష్ట్రంలోని రైతులు ఫిదా అవుతున్నారు. చెన్నైలో కంప్యూటర్‌సైన్స్‌లో బిటెక్ పూర్తిచేసిన అతుల్‌మిశ్రాయుపిలోని షాజహాన్‌పూర్ జిల్లా చిలాహువా గ్రామానికి చెందిన యువకుడు వ్యవసాయంపై దృష్టిపెట్టాడు. తన చదువుపూర్తయిన తర్వాత కూడా తాను ఎక్కువ జీతం వచ్చే జాబ్ ఆఫర్లు ఉన్నా పోలేదని చెప్పాడు. తన సహగ్రామస్తులు కూడా తనను ముందు వ్యతిరేకించినా తన గ్రామాన్ని ఉన్నత స్థాయిలో నిలబెట్టాలన్న లక్ష్యంతో డ్రాగన్‌ఫ్రూట్ సేద్యంలోకి దిగినట్లు తెలిపాడు. ఇంటర్నెట్‌లో తనిఖీలుచేసిన తర్వాత డ్రాగన్‌ఫ్రూట్ సాగుచేయాలని లక్ష్యంగాపెట్టుకున్నానన్నాడు. మహారాష్ట్రలోని షోలాపూర్‌లో 2018లోనే కొన్ని శాంపిల్స్ తెచ్చాడు. వాటిని స్థానికభాషలో పితహాయాగా పిలుస్తారు. తన కుటుంబానికి ఉన్న బంజరుభూమిలో వీటిని నాటాడు. విజయవంతం కావడంతో ఇపుడు ఐదెకరాల్లో డ్రాగన్‌ఫ్రూట్ పండిస్తున్నాడు. తన కుటుంబానికి మరో ఏడు ఎకరాలు భూమి ఉందని, వాటిలోకూడా ఈ పంటనే సాగుచేయనున్నట్లు తెలిపాడు. వచ్చే సీజన్‌నుంచి అక్కడకూడా డ్రాగన్‌ఫ్రూట్ పండిస్తానని చెప్పాడు. ముగ్గురు కూలీలు, ఒక మహిళను కూడా ఇందుకోసం నియమించుకున్నాడు. ముందు దిగుబడిలో ఉత్పత్తి వ్యయంకంటే కూడా దిగుబడి రాబడి తక్కువ వచ్చింది. గోమూత్రం, యూరిన్‌ను చల్లి మొక్కలకు ఫంగస్ రాకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపాడు. పండ్లతోపాటే డ్రాగన్‌ఫ్రైట్ శాంపిల్స్‌ను కూడా విక్రయిస్తున్నాడు. ఇపుడు అనేక రాష్ట్రాలనుంచి రైతులు ఆతడి వద్దకు వస్తున్నారు. ఎక్కువగా బీహార్, మధ్యప్రదేశ్, హర్యానా ప్రాంతాలనుంచి వీరున్నారు. మొక్కలు కొనుగోలుచేసే రైతులకు తనకు చేతనైనంతగా సాగులో మెళుకువలు కూడా చెపుతున్నట్లు అతుల్‌మిశ్రా చెప్పాడు. మధ్య అమెరికాలోని మెక్సికో ప్రాంతంలోనే ఈ డ్రాగన్‌ఫ్రూట్ సీజనల్‌గా పండుతుంది. కివి, పీయ్స్ పండ్ల రుచితో ఉంటుంది. భారత్‌లో మహారాష్ట్రలోని అనేక ప్రాంతాల్లో సాగుచేస్తున్నారు. ఈ పంటను వియత్నాం, థాయిలాండ్, ఫిలిప్పైన్స్, ఇండోనేసియా దేశాల్లోకూడా విస్తృతంగా సాగుచేస్తున్నారు. మొక్కనాటిన ఏడాదికి పండ్లు దిగుబడికి వస్తాయి. మేనెలనుంచి పండ్ల దిగుబడిప్రారంభం అయి డిసెంబరువరకూ కొనసాగుతుందని, ఢిల్లీలోని ఆజాద్‌పూర్‌మండికి వీటిని అమ్మకానికి తరలిస్తున్నట్లు మిశ్రా చెప్పాడు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను కలిసి అగ్రిటూరిజం అభివృద్ధికి రాష్ట్రంలో అనేక వనరులున్నాయని, ఆదిశగా అభివృద్ధిచేయాలని కోరనున్నట్లు తెలిపాడు. అంతేకాకుండా ముఖ్యమంత్రియోగికి ఒక ప్రతిపాదనను కూడా అందచేయాలనినిర్ణయించుకున్నట్లు తెలిపాడు. డ్రాగన్‌ఫ్రైట్ సాగుకు ఎంతో వ్యయం అవుతుందని, అయితే రాష్ట్రప్రభుత్వపరంగా ఎలాంటి సాయం అందడంలేదని తెలిపారు. ముఖ్య అభివృద్ధి అధికారి శ్యామ్ బహదూర్‌సింగ్ సాయం అందిస్తామని తెలిపారు. డ్రాగన్‌ఫ్రూట్ సేవించడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయని ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపల్ డా.రాజేష్‌కుమార్ తెలిపారు. విటమిన్‌సి, మెగ్నిసియం, ప్రొటీన్, ఐరన్ వంటి పోషకాహార విలువలుంటాయని తెలిపారు. దీనివల్ల సేవించినవారిలో రోగనిరోధకశక్తి మరింతగాపెరుగుతుందని తెలిపారు.

## ఆప్ కార్యాలయంలో సోదాలు
### గుజరాత్ ప్రజల మద్దతు చూసి బిజెపికి మతిపోతోందన్న కేజ్రీవాల్



**అహ్మదాబాద్, సెప్టెంబరు 12:** గుజరాత్ పర్యటన నిమిత్తం ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అహ్మదాబాద్ చేరుకున్నారు. అయితే ఆయన నగరానికి వచ్చిన కొద్ది గంటలకే అహ్మదాబాద్‌లోని ఆప్ కార్యాలయంలో పోలీసులు సోదాలు జరపడం వివాదాస్పదంగా మారింది. అహ్మదాబాద్‌లోని నవరంగ్‌పురా ప్రాంతంలో గల పార్టీ కార్యాలయంలో స్థానిక పోలీసులు సోదాలు జరిపారని ఆమ్‌ఆద్మీ పార్టీ ట్విటర్‌లో వెల్లడించింది. రెండు గంటలపాటు జరిగిన ఈ తనిఖీల్లో వారికి ఏం దొరకలేదని పేర్కొంది. కేజ్రీవాల్ అహ్మదాబాద్‌లో ల్యాండ్ అయిన కొద్ది గంటలకే ఈ సోదాలు జరిగాయి. దీంతో ఈ పరిణామాలపై ఢిల్లీ సియం ట్వీట్ చేస్తూ బిజెపిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గుజరాత్ ప్రజల నుంచి ఆమ్ ఆద్మీ పార్టీకి వస్తోన్న మద్దతును చూసి బిజెపికి మతిభ్రమిస్తోంది. ముందు ఢిల్లీలో తనిఖీలు చేశారు. ఇప్పుడు గుజరాత్‌లోనూ సోదాలు మొదలుపెట్టారు. ఢిల్లీ మాదిరిగానే ఇక్కడ కూడా వారికి ఏం దొరకదు. ఎందుకంటే మేం నిజాయతీ గల నాయకులం అని రాసుకొచ్చారు. అయితే ఈ సోదాలను గుజరాత్ పోలీసులు తోసిపుచ్చారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపణలపై నవరంగ్‌పురా పోలీసు ఇన్‌స్పెక్టర్ పికె పటేల మాట్లాడుతూ సోదాలపై ఆప్ నేతల ట్వీట్లు చూడగానే నేనే స్వయంగా పార్టీ కార్యాలయానికి వెళ్లి పరిశీలించాను. తనిఖీలు చేసేందుకు ఎవరు వచ్చారనే వివరాల గురించి అక్కడ ఉన్న నేతలను అడిగాను. కానీ ఆప్ నేతలు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు అని పేర్కొన్నారు. కేజ్రీవాల్ నిన్న సాయంత్రం అహ్మదాబాద్ చేరుకున్నారు. ఇందులో భాగంగా ఆటోరిక్షా డ్రైవర్లు, వ్యాపారవేత్తలు, లాయర్లు, పారిశుధ్య కార్మికులతో నేడు, రేపు ఆయన టౌన్‌హాల్ సమావేశాలు నిర్వహించనున్నారు. మరోవైపు ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ సర్కారు మరో సమస్యలో చిక్కుకుంది. ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ కొనుగోలు చేసిన లోఫ్లోర్ బస్సుల వ్యవహారంలో అవినీతి జరిగిందంటూ వచ్చిన ఫిర్యాదును సిబిఐకి పంపేందుకు లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె.సక్సేనా ఆమోదం తెలిపినట్లు అధికార వర్గాలు తెలిపాయి. అయితే దీనిపైన ఆప్ నేతలు మండిపడ్డారు. బిజెపి కావాలనే తమ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తోందని ఆప్ సర్కారు దుయ్యబట్టింది.

## దేశవ్యాప్త మద్యనిషేధం పిటిషన్ కొట్టివేసిన సుప్రీం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** దేశవ్యాప్తంగా మద్యపాన నిషేధం విధించేలా ఆదేశాలు జారీచేయాలంటూ దాఖలయిన పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు విముఖత వ్యక్తంచేసింది. ఈ వ్యవహారం సుప్రీంకోర్టు పరిధిలోనికి రాదంటూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయులలిత్ నేతృత్వంలోని ధర్మాసనం తేల్చిచెప్పింది. ఈమేరకు తమ ముందుకువచ్చిన పిటిషన్‌ను సోమవారం జస్టిస్ లలిత్ బెంచ్ కొట్టివేసింది. జాతీయ స్థాయిలో మద్యపాన నిషేధం విధించేలా ఆదేశాలు జారీ చేయాలంటూ సుప్రీంకోర్టులో ఇటీవలే ఓ పిటిషన్ దాఖలయింది. దేశవ్యాప్తంగా మద్యపాన నిషేధంపై ఒక సమగ్ర విధానం రూపొందించేలా ఆదేశాలు ఇవ్వాలని సదరుప పిటిషన్‌ను దాఖలుచేసినవ్యక్తి కోర్టును కోరారు. ఈ పిటిషన్ సోమవారం జస్టిస్ లలిత్‌ధర్మాసనం ముందుకురాగా ఇది సుప్రీంకోర్టు పరిధిలోనికి రాదని జస్టిస్ లలిత్ పిటి షన్‌ను కొట్టివేసారు.

## మళ్లీ విసురుతున్న వైరస్ పంజా
### ప్రపంచదేశాల్లో 61.39 కోట్లకు పెరిగిన కేసులు
### 65.16 లక్షలకు చేరుకున్న మృతులు



**జెనీవా, సెప్టెంబరు 12:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ వస్తున్నాయి. ప్రతి పదిలక్షల జనాభాలో వైరస్‌సోకుతున్న కేసులు సగటున 79 వేలకు పెరిగాయి. అలాగే మరణాలు కూడా సగటున 836మంది చనిపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సోమవారం నాటికి మొత్తం 61.39 కోట్లమందికి కరోనాసోకి వారి లో 65.16 లక్షలమంది చనిపోయారు. మరో 41,536 మందిపరిస్థితి విష మంగా ఉంది. రికవరీలు 59.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.46కోట్ల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.34 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.09 లక్షలమంది చనిపోయారు. మరో 9060మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.76 కోట్లకుపైగా నమోదుకాగా మరో 38.84 లక్షలమంది మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.52 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.29 లక్షలమంది చనిపోయారు. మరో 9వేలమందిపరిస్థితి సీరియస్‌గా ఉంది. రికవరీలు 10.93 కోట్లకుపైగా నమోదుకాగా మరో 43.31 లక్షలమంది ఇప్పటికీ కరోనాతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.65 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.73 లక్షలమంది చనిపోయారు. మరో 11,982 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.98 కోట్ల కుపైగా నమోదుకాగా మరో 53.16 లక్షలమంది మృత్యువుతో పోరాటం చేస్తు న్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.38 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా 13.27 లక్షలమంది చనిపోయారు. మరో 10,358 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.19కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 5,59 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికికరోనాసోకి వారిలో 2.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,404,140 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాల పరంగా చూస్తే 1.22 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20,053 మంది మృతిచెందారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,67,741 మంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఈ ద్వీపకల్పదేశాల్లో ఏ మూ డునాలుగుదేశాలోమినహా మిగిలిన అన్ని దేశాల్లోను ఐదువేలనుంచి లక్షల్లో కేసులు నమోదయ్యాయి. ఈ దేశాలు వెంటనే అప్రమత్తం కావాలని ప్రపంచ ఆరోగ్యసంస్థ హెచ్చరికలు జారీచేసింది.

## సోనాలి ఫొగట్ హత్యకేసు సిబిఐకి



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** టిక్‌టాక్‌స్టార్, భారతీయ జనతాపార్టీ మహిళా నేత సోనాలి ఫొగట్ హత్యకేసును సిబిఐ దర్యాప్తునకు అప్పగించాలని గోవా ముఖ్యమంత్రి ప్రమోద్‌సావంత్ రాసిన లేఖను ఆధారంగా చేసుకుని కేంద్ర హోంశాఖ ఫొగట్ మృతికేసును సిబిఐ దర్యాప్తునకు అప్పగిస్తూ ఆదేశాలు జారీచేసింది. ఇందుకోసం హోంశాఖ వ్యక్తిత్వ వికాస శిక్షణ మంత్రిత్వ శాఖకు సిఫారసుచేస్తూ సిబిఐకి అప్పగించాలని సూచించింది. కేంద్ర దర్యాప్తు సంస్థ కేంద్ర వ్యక్తిత్వ వికాసం శిక్షణ పరిధిలో ఉంటుంది. హర్యానాలోని హిసార్ కు చెందిన బిజెపి మహిళా నేత సోనాలి ఫొగట్ గోవాలోని కర్లీస్ రెస్టారెంట్ నుంచి హోటల్‌గదికి వెళ్లినతర్వాత మృతిచెంది ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. గత ఆగస్టు 22,23 తేదీల్లో జరిగిన ఈకేసును హత్యకేసుగా నమోదు చేసారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్‌సావంత్ విలేకరులతో మాట్లాడుతూ గోవాపో లీసులు అత్యంత అద్భుతంగా దర్యాప్తుజరిపారని, కేసులో కీలకమైన క్లూలను సాధించగలిగారన్నారు. అయితే హర్యానా ప్రజల డిమాండ్, సోనాలి ఫొగట్ కుమార్తె విజ్ఞప్తుల మేరకు కేంద్ర హోంశాఖకు లేఖరాసి సిబిఐ దర్యాప్తుజరిపించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈకేసులో ఇప్పటివరకూ గోవాపోలీసులు ఐదుగురిని అరెస్టుచేసారు.వీరిలో ఫొగట్ సన్నిహి తులు ఇద్దరు ఉన్నారు. హత్యకేసు అభియోగాలపైనే వీరిని అరెస్టుచేసినట్లు గోవా సిఎం సైతం వెల్లడించారు.

## మూసేవాలా హత్య కేసు నేపథ్యంలో..
### గ్యాంగ్‌స్టర్ల నివాసాలపై ఎన్ఐఎ దాడులు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** గ్యాంగ్‌స్టర్ల ఆటకట్టించేందుకు జాతీయ దర్యాప్తు సంస్థ సోమవారం భారీ స్థాయిలో దాడులు చేపట్టింది. ఉత్తర భారత్‌లో దాదాపు 60 ప్రాంతాల్లో వీటిని నిర్వహించింది. హర్యానా, పంజాబ్, రాజస్థాన్, ఢిల్లీలోని స్థానిక పోలీసుల సహకారంతో పలువురు గ్యాంగ్‌స్టర్లకు చెందిన ప్రాంగణాల్లో ఈ సోదాలు జరిగాయి. లారెన్స్ బిష్ణోయ్, బంబిహా, నీరజ్ బవానా గ్యాంగ్‌లకు చెందిన 10 మందిపై చట్టవిరుద్ధ కార్యకలాపాల చట్టం కింద ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసులను ఎన్ఐఎ విచారణ జరుపుతోంది. పంజాబ్ సింగర్ సిద్ధూ మూసేవాలా హత్య కేసులో అరెస్టయిన నిందితులకు, ఉగ్ర గ్రూపులకు మధ్య బలమైన సంబంధాలున్నాయని పంజాబ్ డిజిపి గౌరవ్ యాదవ్ ఇంతకు ముందే వెల్లడించారు. వీరి బంధాన్ని ఐఎస్ఐ ఉపయోగించుకుంటోందని చెప్పారు. ఈ క్రమంలోనే దేశీయంగా, అంతర్జాతీయంగా జైళ్లలో ఉండి కార్యకలాపాలు సాగిస్తోన్న వారిని కట్టడి చేసేందుకు ప్రస్తుతం ఎన్ఐఎ ఈ దాడులు నిర్వహిస్తోంది. ఎన్ఐఎ గురిలో గోల్డీ బ్రార్ కూడా ఉన్నాడు. అతడు కెనడా నుంచే మూసేవాలా హత్యకు ప్రణాళిక అమలు చేసిన సంగతి తెలిసిందే. అలాగే ఆయుధాలు స్మగ్లింగ్ చేసేవారిపై కూడా ఎన్ఐఎ దృష్టి సారించింది. ఎన్ఐఎ నివేదిక ప్రకారం నీరజ్ బవానా, అతడి గ్యాంగ్ ప్రముఖ వ్యక్తులే లక్ష్యంగా హత్యలకు పాల్పడుతోన్నట్లు, సోషల్‌మీడియా వేదికగా ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేస్తున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం నీరజ్ గ్యాంగ్‌కు, లారెన్స్ బిష్ణోయ్‌కు మధ్య విభేదాలు ఉన్నాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మూసేవాలా హత్య జరిగిన కొన్ని గంటల్లోనే ఆయన మరణానికి లారెన్స్ గ్యాంగ్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని నీరజ్ బవానా ప్రకటించారు. లారెన్స్, గోల్డీ బ్రార్ సహా పలువురు గ్యాంగ్‌స్టర్లు దేశంలోని పలు జైళ్లతో పాటు, కెనడా, పాకిస్థాన్, దుబాయ్ వంటి దేశాల నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

## జైలునుంచి తప్పించుకున్న
## ఖైదీలను కొట్టిచంపిన గ్రామస్తులు



**షిల్లాంగ్, సెప్టెంబరు 12:** మేఘాలయ జైలునుంచి ఆరుగురుఖైదీలు తప్పిం చుకు న్న సంఘటన సంచలనం సృష్టించింది. అయితే ఆఆరుగురిలో నలుగురు అండర్ ట్రయల్‌ఖైదీలను ఒక గ్రామంలోని ప్రజలు దాడిచేసి కొట్టిచంపేసారు. వివరాల్లోకి వెళితే ఈనెల 10వ తేదీ ఆరుగురు ఖైదీలు తలాంగ్,రెక్మెన్‌లాంగ్ లామారె,లోబెస్టార్‌తాంగ్, మార్స్ంకి తరియాంగ్, షిడోర్కి ధకార్, రమేష్‌ధకార్‌లు జైలుసిబ్బందిపై దాడిచేసి తప్పించుకుని పరారయ్యారు. వీరిలో ఐదు గురు ఆదివారం జైలుకు 70 కిలోమీటర్ల దూరంలోని షాంగ్‌పంగ్ గ్రామానికి చేరుకున్నారు.మధ్యాహ్నం మూడు గంటలసమయంలో ఖైదీల్లో ఒకరు సమీ పంలోని టీ దుకాణానికి ఆహారం కోసం వెళ్లారు. అయితే అప్పటికే ఆ గ్రామపెద్ద ఖైదీలగురించి అందరినీ అప్రమత్తంచేయడంతో వారిని గ్రామస్తులు వెంబడిం చారు. ఖైదీలు సమీప అడవిలోకి పారిపోతుండగా గ్రామస్తులు కర్రలు, ఇనుపరాడ్లతో తీవ్రంగా కొట్టడంతో నలుగురు మరణించారు. మరోఖైదీ పారిపోయి నట్లు పోలీసులు తెలిపారు. నలుగురు ఖైదీలపై గ్రామస్థులు మూకదాడికి పాల్ప డినట్లు జైలు ఐజి జెకె మరాక్ స్పష్టం చేసారు. ఐదో ఖైదీ తప్పించుకోగా మరో ఖైదీ జాడ తెలియలేదని చెప్పారు.

13-9Pg6exHMNWJQE:Layout 1 9/13/22 1:29 AM Page 1



# ముమ్మాటికీ జగన్‌మోహన్‌రెడ్డి గిరిజన ద్రోహి!

## - టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి మనోహార్ నాయక్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** గిరిజనులు,దళితులకు చెందిన 12 సంక్షేమ పథకాలను రద్దు చేసి,ఎస్సీ,ఎస్టీ సబ్-ప్లాన్ నిధులను పక్కదారి మళ్లించిన రాష్ట్ర ముఖ్యమంత్రి




జగన్‌మోహన్‌రెడ్డి ముమ్మాటికీ గిరిజన ద్రోహేనని టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి బి.మనోహర్ నాయక్,తిరుపతి ఎస్టీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు ఎం.సుబ్బయ్య ధ్వజమెత్తారు.సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారు నేతలతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఈ దుర్మార్గానికి తమ దళిత గిరిజనులు భిక్షమెత్తుకోవాలంటూ ప్లేట్లలో రూపాయి బిల్లలు వేసి అడుక్కుంటూ జగన్‌రెడ్డి బుద్ధి మారాలంటూ వినూత్నంగా నినాదాలు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కోసం గత ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన 12 సంక్షేమ పథకాలను ఈ వైసిపి ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమన్నారు.అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు కావస్తున్నా గిరిజనుల కోసం ఒక్క సంక్షేమ పథకం కూడా ప్రవేశపెట్టని అసమర్థ ప్రభుత్వమని దుయ్యబట్టారు.గత టిడిపి ప్రభుత్వంలో 81 ఎస్సీ హాస్టళ్లను గురుకుల పాఠశాలలుగా మార్చడం జరిగిందన్నారు.అయితే వాటిని రద్దు చేయాలనే కుట్రలో ప్రస్తుత ప్రభుత్వం ఉండటం సిగ్గుచేటన్నారు.రాష్ట్రంలో దళిత,గిరిజన బాలికలు,మహిళలపై అగాయిత్యాలు,మానభంగాలు జరుగుతున్నా, కనీసం నోరెత్తి ఖండించలేని వ్యక్తి మన రాష్ట్రానికి సిఎంగా ఉండటం మన దౌర్భాగ్యమన్నారు.గత ప్రభుత్వంలో ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనారిటీలకు అనేక రకాల సంక్షేమ పథకాలు అందేవాటిని మొత్తం ఈ ప్రభుత్వం రద్దు చేసిందని మండిపడ్డారు.కనీసం ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్ లోన్లు కానీ,సబ్సిడీలో వాహన లోన్లు కానీ ఉంచకుండా రద్దు చేసిన ఘనత ఈ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరచి తమ దళిత,గిరిజనులకు దక్కాల్సిన సంక్షేమ ఫలాలను అందించాలని,లేని పక్షంలో 2024లో తమ సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎస్టీ సెల్ తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి సి.చలపతి,పార్లమెంట్ ఉపాధ్యక్షులు బి.రెడ్డి నాయక్,ఆర్.రెడ్డెప్ప, తిరుపతి పట్టణ అధ్యక్షుడు రాజారాం ఉన్నారు.

# శరన్నవరాత్రి ఉత్సవాలకు భక్తులకు ఆహ్వానం

## పోస్టర్ ఆవిష్కరించిన ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



బంగారు కిరీటాలను ఇఒకు అందజేస్తున్న దాతలు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో ఏటావైభవంగా నిర్వహించే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు తరలిరండంటూ భక్తులకు ఆహ్వానం పలుకుతూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ చేతుల మీదుగా సోమవారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఉత్సవాలకు సంబంధించిన అని న్ని ఏర్పాట్లు పకడ్బంధీగా శరవేగంతో పూర్తి చేస్తున్నట్లు మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ డా హరిజవహర్‌లాల్, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ ధర్భముళ్ళ భ్రమరాంబ, దేవదాయ శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్, అదనపు కమీషనర్ చంద్రకుమార్, సంయుక్త కమీషనర్ అజాద్, ఆలయ ఇంజనీర్లు కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి, ఏఇఓ బి వెంకటరెడ్డి, ఇతర అధికారులు, అర్చస్వాములు పాల్గొన్నారు.

- దుర్గమ్మకు బంగారు కిరీటం: అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ ఉత్సవ మూర్తికి అలంకరించడానికి సోమవారం 1308 గ్రాముల బరువైన 3బంగారు కిరీటాలను ముంబాయికి చెందిన మెరైన్స్ ప్రై. లిమిటెడ్ సంస్థకు చెందిన జి హరికృష్ణారెడ్డి ఆలయ ఇఓ డి భ్రమరాంబకుఅందజేశారు. వారికి శ్రీ అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన అధికారులు శ్రీ అమ్మవారి ప్రసాదం, చిత్రపటం, శేషవస్త్రాన్ని అందజేయగా వేదపండితులు ఆశీర్వచనాలు పలికారు.

# అనుమానంతో భార్యను హతమార్చిన భర్త

**శాంతిపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** కట్టుకున్న భార్యను అనుమానంతో భర్త కడతేర్చిన సంఘటన చిత్తూరు జిల్లా శాంతిపురం మండలంలో చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి వివరాలిలా.. మండలంలోని రాళ్లబూదుగూరు పంచాయతీ శెట్టిగాని కురుబూరులో మురుగేష్ (47), మునెమ్మ (45)లు నివాసం ఉండేవారు. అయితే వీరికి ఓ కుమారుడు, కుమార్తె సంతానం కాగా కుమార్తెకు వివాహం చేశారు. కొడుకు అతని చిన్నాన్న వద్ద ఉంటున్నాడు. అయితే భార్యభర్తలు ఇద్దరూ మద్యంకు అలవాటుపడినట్లు స్థానికులు తెలిపారు. మురుగేష్‌కు కొంతకాలంగా భార్య మునెమ్మపై అనుమానం ఉండేదన్నారు. దీంతో ఆదివారం రాత్రి ఇద్దరూ మద్యం సేవించి తర్వాత ఇంట్లోనే నిద్రించారు. అయితే అర్థరాత్రి మురుగేష్ తన భార్య మునెమ్మ తలపై సుత్తితో దాడి చేసి హతమార్చాడు. అయితే తన భార్యను చంపిన అనంతరం మురుగేష్ ఫోన్‌లో తన కుమార్తెకు చంపేశానని చెబితే మద్యం మత్తులో మాట్లాడుతున్నాడని భావించారు. సోమవారం ఉదయం మునెమ్మ హత్యకు గురైన విషయాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు రాళ్లబూదుగూరు ఎస్సై మునస్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ రాష్ట్ర నాయకులు జగదీష్

# లేపాక్షి నాలెడ్జ్ హాబ్ భూముల్ని దుక్కి దున్ని రైతులకు అప్పగిస్తాం

## కంపెనీలతో కుదుర్చుకున్న ఒప్పందం ఎపిఐసి బయటపెట్టాలి

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫన్

**అనంతపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో** శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములను రాష్ట్ర ప్రభుత్వం తిరిగి రైతులకు ఇవ్వని పక్షంలో తామే దుక్కిదున్ని భూములను రైతులకు అప్పగిస్తామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్ధయర్శిజాఫర్ సంయుక్తంగా పేర్కొన్నారు. ఆ పార్టీ అనుబంధం ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో సోవమారం నగర శివారుల్లోని ఎపిఐసి జోనల్ మేనేజర్ ప్రధాన కార్యాలయం ఎదుట సిపిఐ రైతు సంఘం నాయకులు ధర్నా చేపట్టారు. రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్,జిల్లా కార్యదర్శి జాఫర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ.. కోట్లు విలువ చేసే లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములు సీఎం జగన్ తనమేనల్లుడు రవీంద్రారెడ్డికి దారాదత్తం చేసేందుకు కుట్ర జరుగుతోందన్నారు. వేల మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని 2009లో ఎపిఐసిలో ఒప్పందం కుదుర్చుకున్నారని గుర్తు చేశారు. 2013 భూ సేకరణ చట్టాన్ని అనుసరించి పరిశ్రమలు, కంపెనీలు నిర్మించలేని పక్షంలో తిరిగి భూములు రైతులకే అప్పగించాలని డిమాండ్ చేశారు. లేపాక్షి హబ్ భూములు అప్పట్లో 150 కోట్ల పెట్టుబడితో తీసుకున్నారని అభ్రివృద్ధి కోసం రైతులకు తాము కూడా నచ్చ జెప్పామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున, రూరల్ మండల కార్యదర్శి రమేష్, ఆ పార్టీ రైతు సంఘం నాయకులు, కార్యదకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# షుగర్ ఫ్యాక్టరీ లాకౌట్ ఎత్తేయాలంటూ రైతుల ఆందోళన

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** సంగారెడ్డి జిల్లాలోని గణపతి షుగర్ ఫ్యాక్టరీ లాకౌట్‌ను ఎత్తివేయాలని రైతులు ఆందోళన చెందుతున్నారు. నవంబర్ మధ్యలో క్రషింగ్ సీజన్ ప్రారంభం కానున్న దృష్ట్యా షుగర్ ఫ్యాక్టరీని ప్రారంభించాలనే డిమాండ్ తీవ్ర స్థాయికి చేరుకుంది. వేతన ఒప్పందాన్ని సవరించడంపై యాజమాన్యం, ఉద్యోగుల మధ్య వివాదం మొదలైంది. ఇది మార్చి 2021లో జరగాల్సి ఉంది. అయితే ఇందుకు షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం నిరాకరించడంతో వివాదం తారా స్థాయికి చేరుకుంది. రోజుకు 5 వేల మెట్రిక్ టన్నుల క్రషింగ్ సామర్థ్యంతో ఈ కర్మాగారం 238 మందికి సాధారణ ఉపాధిని కల్పించింది. ఈ షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో 35 వేల ఎకరాల్లో చెరకు సాగవుతోంది. ఈ క్రషింగ్ సీజన్‌లో దాదాపు 3 లక్షల టన్నుల చెరకు దిగుబడి అవుతుందని అంచనా. ఈ ఫ్యాక్టరీని తెరపించాలని రైతులు, కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతో ఆత్మీయ కలయిక



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్శిటీ వద్ద (విజయవాడ) జరిగిన ఆత్మీయ సమావేశంలో భారత 13వ ఉపరాష్ట్రపతి మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడును మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మన్నె శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా, ఆత్మీయంగా కలుసుకుని పలకరించి తమ పూర్వ అనుబంధాలను గుర్తుచేసుకున్నారు. దేశానికి వెంకయ్యనాయుడు అందించిన సేవలను ఈసందర్భంగా కొనియాడారు. అమరావతి నుండి అరసవల్లికి చేపట్టిన మహాపాదయాత్ర కార్యక్రమంలో కృష్ణాయపాలెం వద్ద ఉద్యమకారులను కలుసుకున్న జగ్గయ్యపేట ప్రాంత టిడిపి నాయకులు తమ సంఘీభావం తెలిపారు.

ఈకార్యక్రమంలో మాజీమంత్రి, విజయవాడ పార్లమెంట్ టిడిపి జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, అమరావతి జెఏసి నేత పోతుల బాలకోటయ్య, చలసాని శ్రీనివాస్, హైకోర్టు న్యాయవాదులు ఉన్నం మురళీధరరావు, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# వరి చేలల్లో అంతర పంటగా చేపల పెంపకం

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** వరి చేలల్లో అంతర పంటగా చేపలను పెంచే దిశగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. చెరువుల్లో చేపలు పెంచినట్లుగా తెలంగాణలోని వరి చేలల్లో కూడా పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణం నేపథ్యంలో వరి సాగుకు సాగు నీటి కొరత లేకుండా పోయింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని సన్న, చిన్నకారు రైతులతో వరి చేలల్లో చేపలను సాగు చేయిస్తే వారికి అదనపు ఆదాయం సమకూరుతుందనే ఉద్దేశ్యంతో వ్యవసాయ శాఖ అందుకు ఏర్పాట్లు చేస్తోంది. అంతేకాకుండా వరి చేలల్లో చేపలను పెంచడం ద్వారా రసాయనిక ఎరువుల వినియోగం కూడా తగ్గుతుండడంతో తద్వారా భూ సారంతోపాటు, ధాన్యం ఉత్పత్తి పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ఏయే ప్రాంతాలు వరితోపాటు, చేపల పెంపకానికి అనువుగా ఉంటాయనే దానిపై వ్యవసాయ శాఖ దృష్టిసారించింది.

# జ్ఞానవాపి కేసులో హిందుమహిళల పిటిషన్ విచారణకు స్వీకరణ

## మసీదుకమిటీ అభ్యంతరాలను పక్కనపెట్టిన జిల్లాకోర్టు

## తదుపరి విచారణ 22కి వాయిదా

**వారణాసి, సెప్టెంబరు 12:** కాశీలోని గ్యానవాపి మసీదులో నెలకొన్న హిందూ దేవుళ్ల విగ్రహాలకు రోజు పూజలు నిర్వహించుకునేందుకు అనుమతివ్వాలని దాఖలయిన పిటిషన్‌ను వారణాసి జిల్లాకోర్టు విచారణకు స్వీకరించింది. ముస్లిం పెద్దల తరపున దాఖలయిన పిటిషన్‌ను తిరస్కరిస్తూ కోర్టు ఐదుగురు హిందూ మహిళలు దాఖలుచేసిన అభ్యర్థన పిటిషన్‌ను పరిగణనలోనికి తీసుకుని హిందూ దేవుళ్ల విగ్రహాలకు ఏడాదిపొడవునా ప్రార్థనలుచేసుకునేందుకు అనుమతించాలన్న పిటిషన్‌ను విచారణకు స్వీకరించింది. అంతేకాకుండా సిఆర్‌పిసి రూల్, ఏడు, 11 కింద అంజుమన్ ఇంతజామియా మసీదుకమిటీ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఐదుగురు హిందూ మహిళలు దాఖలుచేసిన పిటిషన్‌ను పరిగణనలోనికి తీసుకోవద్దని కోరుతూ దాఖలుచేసిన పిటిషన్ నిర్వ హించవీలుకాదని కోర్టు న్యాయమూర్తి వెల్లడించారు. ఏడాదిపొడవునా గ్యానవాపి మసీదులోగుర్తించిన హిందూదేవుళ్ల విగ్రహాలకు పూజలు నిర్వహిం చుకునేందుకు అనుమతించాలని చేసిన అభ్యర్థన విచారణార్హమైనదేనని కోర్టు అభిప్రాయపడింది. హిందూ మహిళల తరపున వాదించిన న్యాయవాది కోర్టు తీర్పు వివరాలను వెల్లడిస్తూ వారణాసి జిల్లాజడ్జి ఎకె విశ్వేష్ గ్యానవాపి మసీదు, శృంగార్‌గౌరి కేసు విచారించదగినదేనని చెప్పారన్నారు. కాశీవిశ్వనాథ్ మందిరానికి పక్కనే



ఉన్న గ్యాన్‌వాపి మసీదులో ఉన్న హిందూదేవుళ్లను నిత్యం ప్రార్థనలుపూజలునిర్వహించుకునే విచారణను స్వీకరించిన తర్వాత ఈకేసును ఈనెల 22వ తేదీకి వాయిదా వేసింది. హిందూ సంస్థలకు చెందిన ఐదుగురు మహిళలు ఈ హిందూ దేవతలను నిత్యం పూజించేందుకు అనుమతించాలనికోరుతూ పిటిషన్లు వేసిన సంగతి తెలిసిందే. అయితే మసీదుకు సంబంధించి అంజుమన్ ఒతెజామియా మసీదుకమిటీ ఇందుకు అభ్యంతరాలు తెలిపింది. గ్యానవాపి మసీదు వక్ఫ్ ఆస్తి అని ఈ అభ్యర్థన ఎంతమాత్రం ఆచరణీయం కాదని పిటిషన్ దాఖలుచేసింది. హిందువుల తరపున వాదించిన మదన్‌మోహన్ యాదవ్‌మాట్లాడుతూ హిందూ దేవాలయాన్ని కూలగొట్టి మసీదునునిర్మించారని వాదనల్లో వినిపించారు. సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు జిల్లాకోర్టు ఈ పిటిషన్‌ను విచారించింది. అంతకుముందు దిగువస్థాయి కోర్టు గ్యానవాపి కాంప్లెక్స్‌లో హిందూ దేవతల విగ్రహాలు గుర్తించిన ప్రాంతాన్ని విడియోగ్రఫీచేసి సర్వేచేయాలని ఆదేశించింది. గతమేనెల 16వ తేదీనే సర్వే పనులు పూర్తిచేసారు. అదేనెల 19వ తేదీ కోర్టుకు అందచేసారు. దిగువ కోర్టులో హిందు మహిళలు గ్యానవాపి మసీదులో ఒక శివలింగాన్ని గుర్తించామని, విడియో సర్వేలో కూడా ఈ శివలింగాన్ని చూపించినట్లు తెలిపారు. గ్యాన్‌వాపి మసీదు, శృంగార్‌గౌరి కాంప్లెక్స్‌లో ఈ శివలింగానికి నిత్యప్రార్థనలుచేసుకునేందుకు అనుమతించాలనే వారు కోరుతున్నారు. అయితేముస్లింలవైపునుంచి హిందువుల వాదనలకు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి.

# హైదరాబాద్‌లో వెంకన్న వైభవోత్సవాలు పదిరోజుల ముందే ప్రచారం

**తిరుమల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి తిరుమలలో జరిపించే నిత్య,వారసేవలను వీక్షించే అవకాశం సామాన్యభక్తులకు వారిచెంతనే కల్పించేలా తిరుమల తిరుపతి దేవస్థానం వైభవోత్సవాల పేరుతో ఏర్పాట్లు చేస్తోంది. రానున్న అక్టోబర్ 11నుంచి 15వతేదీ వరకు ఐదురోజులుపాటు ఈ వైభవోత్సవాలను వేడుకగా హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో ఈ సేవలు చేసే విధంగా లక్షలామంది భక్తులకు అవకాశం కల్పించనున్నారు. వైభవోత్సవాల గురించి హైదరాబాద్ మహానగరంలో 10రోజుల ముందు ప్రచార రథాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులు నిర్ణయించారు. స్టేడియంలో భక్తులు సులభంగా సాఫీగా కూర్చునేలా చూడాలని, టిటిడి పంచగవ్య ఉత్పత్తుల విక్రయాల కౌంటర్లు ఏర్పాటుచేయాలని చూస్తున్నారు. శోభాయమానంగా పుష్పాలంకరణ, విద్యుత్ అలంకరణలు, ప్లెక్సీలు, ఆర్చిలు నిర్మాణం చేయనున్నారు. వైభోవత్సవాలు భక్తుల కళ్లకు కట్టినట్లు వీక్షించేలా ఎండకు, వానకు ఇబ్బంది పడకుండా జర్మన్ షెడ్లు నిర్మాణంచేయనున్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలు పరిష్కరించాలి: ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ డబ్బుతో నడిచే అన్నిరకాల పాఠశాలల్లో సమస్యలు ఉన్నాయని వాటిని ప్రభుత్వం వెంటనే పరి ష్కరించాలని ఎమ్మెల్సీ నర్సి రెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం శాసన మండలి మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ "పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల అనేక రోజులగా విజ్ఞాపన పత్రాలు అందజేస్తున్నాయని గత్యంతరం లేక 13న (నేడు) చలో అసెంబ్లీ కార్యక్రమానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపునిచ్చిందన్నారు. సిఎం కెసిఆర్, విద్యాశాఖ మంత్రి వెంటనే జోక్యం చేసుకుని స్పందించాలని కోరారు. పాఠశాలల్లో గ్రామ పంచాయతీ ద్వారా, మున్సిపాలిటీల ద్వారా శుభ్ర:పరిచే కార్యక్రమం జరగడం లేదని సర్వీస్ పర్సన్‌ను ప్రతిపాఠశాలలో వెంటనే నియమించాలన్నారు. అలాగే పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్ల కొరత హెడ్‌మాస్టర్ల కొరత ఉందని ముఖ్యంగా నల్గొండలో 200 మంది టీచర్లు ఖమ్మంలో 150 మంది ములుగు జిల్లాలో 150 మంది టీచర్లు, భద్రాద్రి కొత్తగూడెంలో 90, వరంగల్‌లో 60, భూపాల్‌పల్లిలో 402, మహబూబాద్‌లో 82మంది టీచర్లు తక్షణమే అవసరం ఉందన్నారు. అలాగే 2000 హెడ్మాస్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని నర్సి రెడ్డి డిమాండ్ చేశారు.

# పిఎం కిసాన్‌లో 56 లక్షల మంది అనర్హులు

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** రైతులకు వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకంలో దాదాపు 56 లక్షల మందికిపైగా అనర్హులు ఉన్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అంచనా వేస్తోంది. ఇందులో ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే 21 లక్షల మంది అబ్దిదారులు అనర్హులు ఉన్నట్లు తేలింది. ఉత్తరప్రదేశ్‌లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం అమలుపై విచారణ చేయగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ పథకం కింద ప్రభుత్వ ఉద్యోగులు, ఎమ్మెల్యేలు తదితర ప్రజా ప్రతినిధులు, ఆదాయపు పన్ను చెల్లించేవారు, భార్యాభర్తలు తదితరులు పెట్టుబడి ఆర్థిక సాయాన్ని పొందినట్లు ఇందులో తేలింది. ఈ పథకం కింద ఇప్పటి వరకూ అనర్హులకు చెల్లించిన మొత్తాన్ని వీలైనంత త్వరితగతిన వారి నుండి రికవరీ చేసేందుకు చర్యలు చేపట్టారు. కాగా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన నిధి పథకం కింద పెట్టుబడి సాయంలో మార్పులు చోటు చేసుకున్నాయి. నిబంధనల ప్రకారం భార్యాభర్తలిరువురికీ సాగు భూమి ఉన్నా వీరిలో ఏ ఒక్కరికే పీఎం కిసాన్ పథకాన్ని వర్తింప చేయనుంది. అంతేకాకుండా వీరిరువురూ ఆదాయపు పన్ను చెల్లిస్తుంటే ఇద్దరికీ పిఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద సాగు పెట్టుబడి సాయంనకు అనర్హత కలిగి ఉంటారని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. అదేవిధంగా నియమ నిబంధనల ప్రకారం ఒక రైతు తన వ్యవసాయ భూమిని పంటలను పండించేందుకు వినియో గించకుండా ఇతర పనులకు ఉపయోగించినట్లయితే అతను ఈ పథకానికి అనర్హుడు అవుతారు. ఎవరైనా వ్యవసాయ భూమి యజమాని ప్రభుత్వ ఉద్యోగి, రిటైర్డ్, సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు ఈ పథకానికి అనర్హులుగా కేంద్రం స్పష్టం చేసింది. అంతేకాకుండా డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, చార్టర్డ్ అకైంటెంట్లు లేదా వారి కుటుంబ సభ్యులు కూడా అనర్హుల జాబితాలోకి వస్తారు. ఆదాయం పన్ను చెల్లించేవారు కూడా ఈ పథకం కింద లబ్ధిపొందడానికి అనర్హులు అవుతారు. ఇటువంటి వారు పిఎం కిసాన్ పెట్టుబడి సాయాన్ని పొందుతున్నట్లు తెలిస్తే తీసుకున్న మొత్తం సొమ్మును తిరిగి కేంద్ర ప్రభుత్వం వసూలు చేయనుంది.

# విఆర్‌ఎల అరెస్టు

## మంత్రుల క్వార్టర్స్ వద్ద ఉద్రిక్తత

**హైదరాబాద్, సెప్టెంబరు, 12, ప్రభాతవార్త** :రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పే స్కేల్ ఇవ్వాలన్న డిమాండ్‌తో విఆర్‌ఏలు చేస్తున్న నిరసనలు తీవ్రరూపం దాలుస్తున్నాయి. 50 రోజులుగా విధులు బహిష్కరించి నిరసన తెలుపుతు న్నప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడంతో వీఆర్‌ఏలు సోమవారం మినిస్టర్స్ క్వార్టర్స్ ముట్టడికి పిలుపునిచ్చారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా వీఆర్‌ఏలను ఎక్కడికక్కడే ముందస్తుగా అరెస్టు చేసి ఆయా పోలీస్ స్టేషన్లకు తరలించారు. వరంగల్, హన్మకొండ, జనగామ, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, నల్లగొండ, కరీంనగర్ తదితర జిల్లాల నుంచి హైదరాబాద్ బయల్దేరిన వీఆర్‌ఏలను మధ్యలోనే అడ్డుకుని అరెస్టు చేశారు. కాగా, తమ న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలని వీఆర్‌ఏలు సోమవారం బంజారాహిల్స్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్ వద్ద ఆందోళనకు దిగారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పే స్కేల్ ఇవ్వాలనీ, అర్హులైన వీఆర్‌ఏల కుటుంబంలో ఒకరికి వారసత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్లకార్డులు పట్టుకుని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సంద ర్భంగా పోలీసులు వారిని అరెస్టు చేసేందుకు ప్రయత్నించడంతో మినిస్టర్స్ క్వార్టర్స్ వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. వీఆర్‌ఏలు మంత్రుల వాహనాలకు అడ్డు రాకుండా అడ్డుకుని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు, వీఆర్‌ఏలకు మధ్య తోపులాట జరిగింది. ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలుపేందుకు ప్రయత్నించిన తమను పోలీసులు అరెస్టు చేయడం ఎంత వరకు సమంజసమని వీఆర్‌ఏలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, వీఆర్‌ఏల న్యాయపరమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు. ఇదే అసెంబ్లీ వేదికగా రెండేళ్ల క్రితం వీఆర్‌ఏలకు రెగ్యులర్ పే స్కేల్ ఇస్తామని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. భట్టి విజ్ఞప్తిపై స్పందించిన సీఎం కేసీఆర్ వీఆర్‌ఏల సమస్యలను సాధ్యమైనంత త్వరగా ప్రభుత్వం పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు.





ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి మాతృమూర్తి వైఎస్ విజయమ్మను విశాఖ ఎయిర్‌పోర్టులో గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, ఎంపి ఎంవివి సత్యనారాయణ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛెం ఇచ్చి ఘనస్వాగతం పలికారు.
(గాజువాక, ప్రభాతవార్త)



## టిటిడి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి రాక నేడు



విశాఖపట్నం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల ఇంచార్జి, టిటిడి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మంగళవారం విశాఖపట్నం రానున్నారు. ఉదయం 5 గంటలకు విశాఖ రైల్వేస్టేషన్‌కు చేరుకుంటారు. అనంతరం 9.30 నిమిషాలకు పెందుర్తి నియోజకవర్గం, రాంపురం గ్రామంలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 10.30 నిమిషాలకు అనకాపల్లి పార్టీ కార్యాలయంలో అనకాపల్లి జిల్లా కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3 గంటలకు పెందుర్తి నియోజకవర్గం, 77వ వార్డు నడుపూరులో జగనన్న కాలనీలో భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు.

### ఉద్యోగాల పేరిట నట్టేట ముంచిన

# స్మార్ట్‌యోజన సుధాకర్‌రాజు అరెస్ట్

**రంగంలోకి సీఐడీ- రూ.కోట్లలోనే మోసం చేసినట్టు గుర్తింపు! - నిగ్గుతేల్చేపనిలో నిమగ్నమైన సీఐడీ**



విశాఖపట్నం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

ఉద్యోగాల పేరిత నిరుద్యోగుల్ని మోసం చేసి, పరారైపోయిన స్మార్ట్ యోజన వెల్ఫేర్ సొసైటీ, స్మార్ట్ విలేజ్ ఎండీ ఇందుకూరి సుధాకర్ రాజును సీఐడీ పోలీసులు ఆదివారం అరెస్ట్‌చేశారు. మోసం, ప్రభుత్వ నిధులు కాజేసే ప్రయత్నం తదితర సెక్షనుల నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. కోర్టు అనుమతితో మళ్లీ ఆయన్ను కస్టడీలోకి తీసుకొని పూర్తిస్థాయి విచారించేందుకు ప్రయత్నిస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు, ఉన్నతాధికారుల ఆదేశాలతో, కోర్టు అనుమతితో ఆయన్ను విచారిస్తామని సీఐ బుచ్చిరాజు తెలిపారు. అనాకపల్లికి చెందిన సుధాకర్ రాజు నర్సీపట్నం కేంద్రంగా కార్యాలయం తెరిచి పలు ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాలిప్పిస్తామని మూడేళ్ల క్రితం ప్రకటించారు. అనకాపల్లికి చెందిన ఆయన ఎగ్జిక్యూటివ్‌లుగా నెలకు రూ.25 వేల చొప్పున జీతానికి తీసుకుని కార్యాలయంలో ఉంచారు. వీళ్ళ దగ్గర కాషన్ డిపాజిట్ పేరిట మూడు నుంచి ఐదు లక్షల రూపాయల చొప్పున అనధిరికంగా తీసుకున్నట్టు సమాచారం. అదే విధంగా ఉత్తరాంధ్రతో పాటు ఉభయ గోదావరిజిల్లాల్లో 25మంది వరకు ప్రతినిధుల్ని నియమించుకుని వారికి నెలనెలా సుమారు 18 జీతం ఇచ్చేలా ఉద్యోగాలిచ్చినట్టు తెలుస్తోంది. వారి నుంచి కూడా రూ.50 వేల నుంచి రూ.3 లక్షల చొప్పున కలెక్షన్ చేసినట్లు తేలినట్టు తెలిసింది. ఐదు జిల్లాల మేర నిరుద్యోగులకు ఉద్యోగాలిప్పిస్తామని, ప్రభుత్వ నిధులు సద్వినియో గమయ్యేలా, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు చేయాల్సి ఉంటుందని, డిగ్రీ పూర్తిచేసిన వారంతా ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలంటూ అప్పట్లో సుధాకర్ రాజు పెద్ద ఎత్తున ప్రచారం చేయడంతో అభ్యర్థులు క్యూ కట్టారు. కాగా, సుధాకర్‌కు పెద్దలతో వున్న పరిచయాలున్న కారణంగా... ఆయనతో పెద్దలు దిగిన ఫోటోలను సైతం తనకు అనుకూలంగా మలుచుకున్నట్టు సమాచారం. కాషన్ డిపాజిట్ కింద పెద్ద ఎత్తున నిధులు కాజేసినట్టు తెలిసింది. నెలలు గడుస్తున్నా... ఉద్యోగాలు రాకపోవడంతో వారు నిలదీ యంగా.. నకిలీ అపాయింట్‌మెంట్ లేటర్లను వారికి పంపించినట్టు తెలిసింది. ఆ లేటర్లు నకిలీవి అని తెలియడంతో ... సుధాకర్ బాధితుల సంఖ్య కూడా విపరీతంగా పెరిగింది. నర్సీపట్నం పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదులు సంఖ్య పెరిగింది. బాధితుల సంఖ్య పెరిగితుండడంతో ప్రభుత్వం ఈ కేసును సీఐడీకి అప్పగించినట్టు సమాచారం. తక్షణం రంగంలోకి దిగిన సీఐడీ .. సుధాకర్‌రాజుకు చెందిన కార్యాలయంలోని కంప్యూటీర్ హార్డ్‌డిస్క్ తదితర వాటిని స్వాధీపనం చేసుకున్నట్టు తెలిసింది. సుధాకర్‌రాజు చేసిన మోసాన్ని నిగ్గుతేల్చేపనిలో సీఐడీ అధికారులు నిమగ్నమైనట్టు తెలుస్తోంది. కాగా, ఈ రెండు తెలుగు రాష్ట్రాల్లో సుధాకర్ బాధితుల సంఖ్య తక్కువేమీ కాదు. ఇదిలావుండగా, సుధాకర్ రాజు పూర్వాపరాల మేరకు కొన్ని ఆస్తులతో పాటు బినామీలను కూడా పోలీసులు గుర్తించినట్టు సమాచారం . పక్కా సమాచారంతోనే మరోమారు సుధాకర్‌రాజును కస్టడీలోకి తీసుకున్నట్టు తెలిసింది. కస్టడీలోకి తీసుకున్నాక.. సుధాకర్‌ను విచారించగా పలు విషయాలను తెలియజేసినట్టు సమాచారం.

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

**పెట్టుబడులు పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్**



విశాఖపట్నం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని పెట్టుబడులు పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ప్రతి పేదవాడికి ఉచితంగా వైద్యం అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైద్యానికి వేల కోట్ల రూపాయలు నిధులు విడుదల చేస్తున్నారని ఆయన అన్నారు. ఎన్టీఆర్ ఆస్పత్రిలో కలెక్టర్ రవి సుభాష్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన అభివృద్ధి సమావేశంలో అమర్‌నాథ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆస్పత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఎక్కడా అవినీతికి పాల్పడితే సహించేది లేదని ఆయన అన్నారు. ఆస్పత్రికి సంబంధించి ఐదు పరికరాలకు నిధులు కావాలంటే నేను ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ఆస్పత్రికి సంబంధించి ఎక్కడ కూడా సమస్యలు లేకుండా అభివృద్ధి పథంలో ఉండాలని ఆయన అన్నారు. ల్యాబ్‌కు జనరేటర్ తన సొంత ఖర్చులతో డీజిల్ సప్లై చేసేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లా కలెక్టర్ ఆస్పత్రికి నాలుగు ఇంవేటర్స్ అందజేస్తామన్నారు. ఎంపీ సత్యవతి మాట్లాడుతూ హాస్పిటల్ అభివృద్ధికి తన వంతు కృషి ఎప్పుడూ ఉంటుందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో డిసిహెచ్.శ్రావణ్‌కుమార్, స్థానిక నాయకులు ఎంపిపి గొర్ల సూరిబాబు, పట్టణ అధ్యక్షుడు జానకీరాము, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపి కొణతాల రామకృష్ణకు సుప్రీంకోర్టు నోటీసులు



ప్రభాతవార్త, విశాఖపట్నం

పార్లమెంట్ మాజీ సభ్యులు, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణకు సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. ఏపీకి ప్రత్యేక హోదాతోపాటు విభజన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ కేంద్రానికి వ్యతిరేకంగా రాష్ట్ర హైకోర్టులో కొణతాల పిటీషన్ దాఖలు చేసిన విషయం విధితమే. కొణతాల పిటీషన్ను సుప్రీంకోర్టు బదిలీ చేయాలని కేంద్రం పిటీషన్ వేసింది. రాష్ట్ర విభజనకు సంబంధించి సుప్రీం కోర్టులో దాఖలైన అనేక సిటీషన్లతో పాటు కొణతాల రామకృష్ణ పిటీషన్‌పై విచారణ జరపాలని కేంద్ర హోంశాఖ వేసిన పిటీషన్‌పై సోమవారం విచారణ జరిపిన సీజేఐ లలిత్ ధర్మాసనం కొణతాలకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణ ఈనెల 30వ తేదీకి వాయిదా వేసింది.

# పేదల సొంతింటి కల నెరవేర్చడం తమ అదృష్టం

**జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజని**



ప్రభాతవార్త, భీమునిపట్నం

ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూస్తున్న పేదల సొంతింటి కళ నెరవేర్చడం తమ అదృష్టంగా భావిస్తున్నామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని అన్నారు. సోమవారం ఆనందపురం మండలం గిడిజాలలో వైఎస్సార్ ఇళ్ళ పథకానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదలకు గూడు కల్పించాలన్న లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మందికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇళ్ళ స్థలాలు మంజూరు చేశారని, అయితే ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్ష నేతలు కోర్టులు ద్వారా ప్రతిబంధకాలు సృష్టిస్తూ ప్రభుత్వ ఆశయాలను తీరుగార్చుతున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ తన నియోజకవర్గ పరిధిలో 17వందల మంది పేదలకు ఇళ్ళ పట్టాలు పంపిణీ చేశామన్నారు. మధ్యలో కోర్టు జోక్యం కారణంగా పట్టాల పంపిణీ ఆలస్యం అయిందన్నారు. అయినప్పటికీ నేడు వారి కల నెరవేర్చడం ఆనందంగా ఉందన్నారు. పట్టాలు పొందిన వారందరూ విధిగా గృహాలను నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. శంకుస్థాపన చేసిన తామే గృహాల ప్రారంభోత్సవానికి వస్తామన్నారు. కార్యక్రమంలో విఎంఆర్‌డిఏ ఛైర్మన్ అక్కరమాని విజయనిర్మల, 6వ వార్డు కార్పొరేటర్ జీవీఎంసీ చీఫ్ విప్ ప్రియాంక, జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున, కమిషనర్ లక్ష్మీశ, పలువురు కార్పొరేటర్లు, వార్డు ఇన్‌చార్జిలు, పలు మండలాల ఎంపిపిలు, జెడ్పాటీసీలు, తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసిన స్వాత్మానందేంద్ర స్వామి

**రాజశ్యామల అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాల ఆహ్వానపత్రిక అందజేత**



ప్రభాతవార్త, విశాఖపట్నం

విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి సోమవారం ఢిల్లీలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిశారు. ఈనెల 26 నుంచి పీఠం నిర్వహించనున్న శ్రీశారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాల ఆహ్వానపత్రికను అందజేశారు. రాజశ్యామల అమ్మవారి ప్రసాదాన్ని అందించి ఆదిశంకరాచార్యుల వారి విగ్రహాన్ని నిర్మలా సీతారామన్‌కు బహూకరించారు. రాజశ్యామల అమ్మవారి అనుగ్రహం, స్వరూపానందేంద్ర స్వామి ఆశీస్సుల కోసం గతంలో విశాఖ శ్రీశారదాపీఠాన్ని సందర్శించిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేసుకున్నారు. స్వధర్మ వహిని సంస్థ ద్వారా విశాఖ శారదాపీఠం చేపట్టనున్న ధర్మప్రచారం గురించి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు స్వాత్మానందేంద్ర స్వామి వివరించారు. గిరిజన తండాలు, దళిత వాడల్లో ధర్మ ప్రచారం కోసం రూపకల్పన చేసిన ప్రణాళికపై చర్చించారు. స్వధర్మ వాహిని సంస్థకు కేంద్ర ప్రభుత్వ సహకారం ఉండాలని ఆకాంక్షించారు. పూజాధికాల నిర్వహణ కోసం మత్స్యకారులు, గిరిజనులకు ప్రత్యేక తర్ఫీదునిస్తున్నట్టు తెలిపారు. కోస్టల్ కారిడార్ వెంబడి మత్స్యనారాయణుడి ఆలయాలను నిర్మించడం ద్వారా ఆయా వర్గాలపై అన్యమతాల ప్రభావం తగ్గుతుందని సూచించారు.

# అన్నా క్యాంటీన్ నిర్వహణపై పోలీసుల అభ్యంతరం

**టీడీపీ నేతలు-పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట**

**ఫుట్‌పాత్‌పై క్యాంటీన్ నిర్వహణకు అనుమతి.. శాంతించిన టీడీపీ శ్రేణులు**



ప్రభాతవార్త, విశాఖపట్నం

కింగ్‌జార్జి ఆసుపత్రి వద్ద అన్న క్యాంటీన్ ఏర్పాటుకు సిద్ధమైన టీడీపీ శ్రేణులను పోలీసులు అడ్డుకోవడంతో సోమవారం మధ్యాహ్నం కేజీహెచ్ వద్ద తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కెజిహెచ్ వద్ద అన్నా క్యాంటీన్ భవనం ఏర్పాటు చేసి నిత్యం అన్నదానం నిర్వహించే వారు. దాన్ని వైయస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ పథకాన్ని రద్దుచేసిన విషయం విధితమే. అయితే గత కొన్ని రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తూ ప్రజలకు అన్నదానం నిర్వహిస్తున్నారు. ఇందులోభాగంగా విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధిలోని కేజీహెచ్ వద్ద ఆపార్టీ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జి నేతృత్వంలో అన్నక్యాంటీన్ వద్ద పేదలకు భోజనం పంపిణీకి సిద్ధపడి వంటకాలతో అక్కడకు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న వన్ టౌన్ పోలీసులు రంగ ప్రవేశం చేసి క్యాంటీన్ నిర్వహణకు అనుమతులు లేవంటూ అడ్డుకున్నారు. దీంతో టీడీపీ శ్రేణులు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పేదలకు అన్నదానం చేస్తామంటే అడ్డుకోవడం దుర్మార్గమంటూ టీడీపీ నేతలు వ్యాఖ్యానించారు. చివరికి ఫుట్‌పాత్‌పై క్యాంటీన్ నిర్వహణకు పోలీసులు అనుమతించడంతో కథ సుఖాంతమైంది.

## జీవీఎంసీ కమిషనర్‌గా పి.రాజబాబు

**ఏపి అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండిగా ప్రస్తుత కమిషనర్ లక్ష్మీశ**





ప్రభాతవార్త, విశాఖపట్నం

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కమిషనర్ లక్ష్మీశ బదిలీ అయ్యారు. ఆయన్ను ఏపి అర్బన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండిగా కమిషనర్ లక్ష్మీశ నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో ఏపి ఆర్బన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండిగా, ఏపీ ట్రాన్స్‌పోర్టు ఇంచార్జి కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న పి.రాజబాబును నియమించింది. ఆయన గ్రూప్ వన్ ఆఫీసర్‌గా కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌లో జాయింట్ కమిషనర్‌గా ఉంటూ 2013 బ్యాచ్ ఐఏఎస్‌గా ఎంపికయ్యారు. రాజబాబు తూర్పుగోదావరి జిల్లాకు చెందినవారు. ఆయన జాయింట్ కలెక్టర్‌గా, ఎస్ఇఆప్‌పి సిఈఓగా పని చేశారు. ఇక ప్రస్తుత కమిషనర్‌గా కొనసాగుతున్న లక్ష్మీశ గత 10 నెలల క్రితం జీవీఎంసీ కమిషనర్‌గా నియమితులయ్యారు. లక్ష్మీశ పదవీకాలంలో జీవీఎంసీలో శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపారు. గ్రేటర్‌లో ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. పలు కార్యక్రమాల ద్వారా ప్రజలకు దగ్గరయ్యారు. 'కాఫీ విత్ కార్పొరేటర్' కార్యక్రమం ద్వారా కార్పొరేటర్లతో మమేకమవుతూ వార్డు సమస్యల పరిష్కారానికి తనదైన ముద్ర వేశారు. ఇదిలా ఉండగా లక్ష్మీశ కమిషనర్‌గా నియమితులైన పది నెలలకే ఆయన్ను బదిలీ చేయడం వెనుక ఆంతర్యం ఏమిటన్న వాదన వినిపిస్తోంది.

## ఈపీడీసీఎల్ డైరెక్టర్‌గా డి.చంద్రం కొనసాగింపు



ప్రభాతవార్త, విశాఖపట్నం

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఫైనాన్స్, హెచ్‌ఆర్‌డి డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న డి.చంద్రం పదవీకాలాన్ని రెండేళ్ళు పొడిగిస్తూ సోమవారం రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఐఆర్‌ఏఎస్ సర్వీసుకు చెందిన చంద్రం 2020లో ఈపీడీసీఎల్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన అందిస్తున్న సేవలకు గుర్తింపుగా నవంబర్ 2024 వరకూ కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈమేరకు సంస్థ సీఎండి కె.సంతోషరావు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన పదవీకాలం పొడిగించడం పట్ల సంస్థ అధికారులు, ఉద్యోగులు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## 87వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గాజువాక, సెప్టెంబర్12, ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డులో సుమారుగా 34.26లక్షలకు గానూ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని శంకుస్థాపన చేశారు. డ్రైన్లు, కల్వర్టులకు గానూ కణితి విశ్వబ్రాహ్మణ వీధిలో 16.28 లక్షలు, 17.98 లక్షలతో పాత వడ్లపూడి ఏరియాలో శంకుస్థాపనలు జరిగాయి. రానున్న కాలంలో గాజువాక నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విశాఖ పరిపాలన రాజధానిగా ఏర్పాటు చేయుటకు అన్ని విధాల కృషి చేస్తున్నారని అలాగే గాజువాక ప్రాంతం పారిశ్రామిక ప్రాంతం కాబట్టి అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్, వైసీపీ నాయకులు కోమటి శ్రీనివాస్, ప్రగడ వేణుబాబు, బొడ్డ గోవింద్, దుగ్గపు దానప్పలు, ప్రగడ శ్రీను, జీవీఎంసీ ఈఈ ప్రసాద్‌బాబు, సిబ్బంది, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 68వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గాజువాక, సెప్టెంబర్12, ప్రభాతవార్త



జీవీఎంసీ 68వ వార్డు మింది, రాంనగర్, కాళికానగర్ ప్రాంతాలలో సుమారు 80లక్షల రుపాయలతో రోడ్లు, డ్రైనేజీలకు సోమవారం శంకుస్థాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరయి ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూడాలని గుత్తేదారునిని ఆదేశించారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్, వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్, నాయకులు సంద్రాన నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణంరాజుకు పప్పు రాజారావు ఘననివాళులు

గాజువాక, సెప్టెంబర్12, ప్రభాతవార్త



ప్రముఖ సినీ నటులు పార్లమెంటు సభ్యులు కేంద్ర మాజీ మంత్రి యూవీ కృష్ణంరాజు అకాలమరణంకు గాజువాక ప్రజల తరుపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరక్టర్ పప్పు రాజారావు సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాజువాకలో 2000మున్సిపల్ ఎన్నికలలో గాజువాక మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా బీజెపి తరుపున పోటీ చేసిన తిప్పల చినఅప్పారావు, తెలుగుదేశం పార్టీ 27వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పప్పు రాజారావు పోటీ చేస్తున్న సందర్భంగా పార్లమెంటు సభ్యులు కేంద్ర మాజీ మంత్రి యూవీ కృష్ణంరాజు ఎన్నికల ప్రచారం నిమిత్తం శ్రీనగర్ వచ్చారు అంటూ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

## మాజీ కేంద్రమంత్రి కృష్ణంరాజు మరణం తీరని లోటుః మేడపాటి రవీంద్ర

గాజువాక, సెప్టెంబర్12, ప్రభాతవార్త.



జీవీఎంసీ 70వ వార్డు ఎల్‌వీ నగర్ బీజెపి కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు దీనకొండ కృష్ణంరాజు ఆధ్వర్యంలో ప్రముఖ సినీ హీరో, మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ కృష్ణంరాజు చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘననివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ కేంద్ర మంత్రి, ప్రముఖ సినీ హీరో కృష్ణంరాజు మరణం బీజెపికి తీరని లోటని ఆయన కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు మన రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేసారని ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో గాజువాక కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు, నాయకులు పొలిమేర శ్రీనివాసరావు, సిరసపల్లి నూకరాజు, బాటా శ్రీను, పావని, పేర్ల అప్పారావు, నాగేశ్వరరావు, పుష్పలత, గీతాసింగ్ తదితరులు పాల్గొన్నారు

## దేశ చరిత్రలో నిలిచే నిజమైన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

గాజువాక, సెప్టెంబర్12, ప్రభాతవార్త.



ముస్లీం మైనార్టీ సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న కృషికి యావత్ రాష్ట్ర ముస్లీంలందరూ రుణపడి ఉంటారని 66వ వార్డు కార్పొరేటర్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మహ్మద్ ఇమ్రాన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా వచ్చే నెల 1వ తేదీ నుండి ముస్లీం మైనార్టీలకు షాది తోఫా, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కళ్యాణ్ కానుక ద్వారా సుమారు 1లక్ష రుపాయలు అందిస్తున్న శుభసందర్భంగా 66వ వార్డు పరిధి కొత్త గాజువాక ప్రధాన కూడలి వైఎస్సార్ విగ్రహం వద్ద సోమవారం కార్పొరేటర్ ఇమ్రాన్, మైనార్టీ సెక్రటరీ ఎస్‌ఎండీ గౌస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌కు ప్రజలందరి తరుపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, నాయకులు ధర్మాల శ్రీనివాస్, శ్రీమతి అలియా నూరాని, దుబాయి భాషా, పెదిరెడ్ల ఈశ్వరరావు, రెహ్మాన్ భాయ్, నూర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## పెదలబుడు పంచాయతీ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరిన పాలక వర్గం

అరకులోయ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:



అరకులోయ మండలంలోని పెదలబుడు మేజర్ పంచాయతీ పరిదిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి అభివృద్ధికి సహకరించాలని సోమవారం పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు ఆధ్వర్యంలో పాలకవర్గం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను కోరారు. పెదలబుడు సర్పంచ్ ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులు జిల్లా కలెక్టర్ కార్యాలయంకు చేరుకుని కలెక్టర్ సుమిత్ కుమార్ ను ప్రత్యేకంగా కలుసుకుని సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుమిత్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ సుమిత్ కుమార్‌ను కోరామన్నారు. కలెక్టర్ ను పాలకవర్గం సభ్యులతో కలుసుకుని ఇక్కడి సమస్యలను వివరించినట్లు తెలిపారు. పంచాయతీ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని మ్యూజియం నుండి వచ్చే ఆదాయంలో 30 శాతం ఆదాయను పంచాయతీకి కేటాయించాలని కోరామన్నారు. స్థానిక గిరిజన మ్యూజియం ఎదురుగా నిర్మించిన వ్యాపార సముదాయం లోని దుకాణాల అద్దెను మూడు వేల రూపాయిలకు తగ్గించాలని, క్రీడాకారుల సౌకర్యార్థం మినీ స్టేడియంను నిర్మించాలని విజ్ఞప్తి చేసినట్లు సర్పంచ్ దాసుబాబు తెలియజేసారు. పెదలబుడు పంచాయతీ పరిదిలో ఉన్న పర్యాటక శాఖలో ఖాళీలు భర్తీ చేసే సమయంలో స్థానికులకు ప్రాధాన్యత కల్పించాలని కోరామన్నారు. 14, 15వ ఆర్థిక సంఘం నిధులు లేక పంచాయతీలో కనీసం చేపట్టాల్సిన పారిశుద్య కార్యక్రమాలు చేపట్టలేకపోతున్నామని, పన్నుల రూపేలా రావాల్సిన బకాయిలు కూడా లేవని కలెక్టర్‌కు తెలియజేసినట్లు సర్పంచ్ చెప్పారు. పంచాయతీ పారిశుధ్య పనులకు సంబందించి మినీ జేసిబి ని స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ద్వారా కేటాయించాలని కోరామన్నారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, దశల వారీగా సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇచ్చినట్లు సర్పంచ్ దాసుబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

## పందుల బెడదపై జీవీఎంసీ కమిషనర్ సార్ స్పందించరూ





గాజువాక, సెప్టెంబర్12, ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గంలో ఎక్కడపడితే అక్కడ పందులు దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా ఈ పందుల బెడద 66వ వార్డులో అన్ని ప్రాంతాల్లోనూ అత్యధికంగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. జనారణ్యంతో పాటు పందులను కూడా కలిపి ఉంచటంలో కీలక భాగస్వామ్యం కల్పిస్తుంది మహా విశాఖ నగర పాలక సంస్థ(జీవీఎంసీ). వార్డులో పందులు బెడద చాలా ఎక్కువగా ఉందని కార్పొరేషన్ ఏర్పడిన మొదటి కౌన్సిల్‌లో వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ ప్రస్తావించి అలాగే తదుపరి సభల్లో కూడా పలుమార్లు ప్రస్తావించిన కూడా జీవీఎంసీ నుండి ఎలాంటి చర్యలు లేకపోవడం గమనార్హం. స్కూల్స్‌కి వెళ్ళే చిన్నారుల పైన, వాహనదారుల పైన, బాటసారులపైన దాడి చేస్తూనే ఉన్నాయి. ఇటీవల నలుగురు చిన్నారులపై దాడికి యత్నాంచగా స్థానికులు రక్షించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ స్పందించి పందులు నివారణకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ఉక్కు ఉద్యమానికి ఊపిరిపోసిన కాకి గోవిందరెడ్డి

గాజువాక, సెప్టెంబర్12, ప్రభాతవార్త



సోమవారానికి 578వ రోజుకు చేరిన ఉక్కు ఉద్యమానికి 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ఊపిరిపోశారు. తమ స్వగ్రామ మైన తుంగ్లాం నుండి భారీ బైకు ర్యాలీగా పెద్ద ఎత్తున యువత, గ్రామ పెద్దలు ఆయనతో పాటూ తరలివచ్చారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా ఉక్కు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం కూడలి వద్ద నిర్వహిస్తున్న రిలే దీక్షలుకు తన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గోవిందరెడ్డి మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం కార్మికులు, నిర్వాశితులు 558రోజులుగా దీక్షలు నిర్వహిస్తున్నా కేంద్రం చలించకపోవడం తనను కలిచివేసిందని అందుకే ఈ ర్యాలీకి శ్రీకారం చుట్టామని చెప్పారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో ఊపిరి పోసుకున్న విశాక స్టీల్‌ప్లాంటును ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకోవల్సిన బాధ్యత ప్రతీ ఒక్క ఆంధ్రుని పై ఉందన్నారు. కార్యక్రమంలో ఉక్కు అఖిలపక్ష పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, వరసాల శ్రీనివాస్, విల్లా రామ్మోహన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లి మండలంలో రికార్డుస్థాయిలో భవానీమాలలు

నక్కపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



నక్కపల్లి మండలంలో పలుగ్రామాలకు చెందిన భవానీభక్తులు సోమవారం రికార్డుస్థాయిలో దుర్గాభవానీ అర్థమండల దీక్షలు చేపట్టారు. మండలంలోని ఉపమాక, అయ్యన్నపాలెం, కొర్రవానిపాలెం, మనబానవానిపాలెం, సీతంపాలెం, తీనార్ల, సారిపల్లివానిపాలెం, ఎన్‌నర్సాపురం తదితర గ్రామాలకు చెందిన వందలాదిమంది దుర్గాభవానీ అర్థమండలదీక్షలు చేపట్టారు. గురుభవానీలు దవరసింగిరాంబాబు, తంగెళ్ళనానాజీ, అప్పారావు ఆధ్వర్యంలదీక్షాపరులు కూడా మాలధారణ చేసారు. ఈసంధర్భంగా గురుభవానీలు మాట్లాడుతూశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చాలా ఎక్కువమంది నవరాత్రి దీక్షలు చేపడతారనిచెప్పారు. హిందూధర్మపరిరక్షణలో భవానీ దీక్షాపరులు ఎంతో ప్రముఖపాత్ర పోషిస్తున్నారనిచెప్పారు. అనంతరం పురవీదుల్లో దీక్షాపరులు చేపట్టిన శోభాయాత్ర పలువురిని ఆకట్టుకుంది.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన అనూరాధ

పాయకరావుపేట రూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



ఈనెల 10వతేదీన ఇంధిరాగాంధీ మున్సిఫల్ స్టేడియం విజయవాడలో జరిగిన త్రోబాల్ 3వ జూనియర్ రాష్ట్రస్థాయిపోటీలలో ఉత్తమప్రతిభకనపరచిన పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యాసంస్థలో ఇంటర్‌మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఎ అనూరాధ జాతీయస్థాయిపోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిఫాల్ భానుమూర్తి తెలియచేసారు. ఈనెల 22నుండి 25వరకూ జరగనున్న జాతీయస్థాయిపోటీలలోఅనూరాధ పాల్గొననున్నట్లు తెలిపారు. ప్రతిభకనపరచిన విద్యార్థిని అనూరాధను విద్యాసంస్థ యాజమాన్యం నరసింహారావు, సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్, ప్రసాద్,శీనివాస్, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## టాప్‌రేట్‌లో టమోటాలు

పాయకరావుపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



టమోటాలు రైతుభజార్లలో కిలో రూ60ధరగా ప్రస్తుతం అమ్మకాలు జరుగుతున్నాయి. గత మూడురోజుల క్రిందట కిలో రూ25గా హోల్‌సెల్‌ధరలలో అమ్మకాలు జరిగినట మోటాలు ఉన్నట్టుండి కిలో రూ60గా ధరలు అమాంతంగా పెరిగాయి. రిటైల్‌మార్కెట్లు వీది కూరగాయల దుకాణాల వద్ద కిలోరూ80గా అమ్మకాలు చేస్తున్నారు. కొనుగోలు దారులు టమోటాలు కూరల్లో అవసరం మేరకు సామాన్యులు పావుకేజీతరహాలో కొనుగోళ్ళు చేస్తున్నారు. ఉల్లిపాయలు మాత్రం రైతుభజార్లలో కిలో రూ20అలాగే3కిలోలు రూ50గా ప్రస్తుత ధరలు నిలకడగా ఉన్నాయి.

## ఉప్పునీటి రొయ్యల చెరువులపై జెడి విచారణ

పాయకరావుపేటరూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



నిభందనలకు విరుద్దంగా ఉప్పునీటి రొయ్యల చెరువులకు అనుమతులు ఇస్తున్నారనిదీంతో త్రాగు నీరు భూగర్భజలాలు, వ్యవసాయ సాగుభూములు కలుషితం కావడంతోపాటుగా ఎడతెరపి లేకుండా కురిసే వర్షాలసమయంలో గజపతినగరం పూర్తిగాజ లమయం అయిపోతుండంతో గ్రామస్థులు ఎదుర్కొం టున్న ఇబ్బందులు కడువర్ణనాతీతంగా నెలకొన్నా యని గ్రామస్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పట్లచర్యలు తీసుకోవాలంటూ స్పందనలో గ్రామస్తుడు ఏడిదసురేష్ జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన పిర్యాదుమేరకు సోమవారం మత్సకార జెడి లక్ష్మణరావు,డి విజయకృష్ణ విచారణకు విచ్చేసారు. సమస్యపై స్పందన పిర్యాదుదారుడు ఏడిదసురేష్‌తోమాట్లాడారు. పైకారణాలు సురేష్ వివరించి విపులంగా చెప్పడంతో అక్కడపరిస్థితులను పరిశీలించారు. విచారణాంశాలు జిల్లాకలెక్టర్‌కు నివేదికగాఅందచేయనున్నట్లు అధికారులు తెలియచేసారు.

## వీనులవిందుగా గరుడసేవ



సింహాచలం ప్రభాతవార్త :

సింహాగిరిపై కొలువుతీరివున్న వరహాలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో సోమవారం గరుడసేవ ఉత్సవంను భక్తులు వైభవంగా జరిపించారు. స్వామికి సుప్రభాతసేవ, అభిషేకం, ఆరాధనలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శనభాగ్యం కల్పింగారు. గోవిందరాజు సన్నిధిలోని ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించారు. గరుడాళ్వార్ మండపంలోని వేదికపై దేవతామూర్తులను అధిష్టింపజేశారు. సాంప్రదాయం ప్రకారం విశ్వక్సేన పుణ్యాహావచనం పూజలు చేవారు. వేదమంత్రాలతో స్వామి నిత్యకల్యాణోత్సవాన్ని ఘనంగా జరిపారు. తర్వాత గరుడ వాహనంపై స్వామి ఉత్సవమూర్తిని అధిష్టింపచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## సింహాద్రినాథునికి రెండు ఎ.సి.లు విరాళం

సింహాచలం ప్రభాతవార్త



సింహాద్రినాధునికి విశాఖపట్నం చెందిన అచంట.వెంకట గణేష్ సుమారు ఒక లక్ష రూపాయలు విలువ చేసి రెండు ఎ.సి.లను సహయ కార్యనిర్వహిణాధికారి అందజేసారు. విశాఖ స్వామివారి ప్రత్యేక దర్శనం, వేదపండితులచే ఆశీర్వచనం చేయించి ప్రసాదాలను అందజేశారు. స్వామివారికి భక్తులు, దాతలు ఏమైనా వస్తువులు, ధన, చెక్కు, డి.డి. రూపేణా విరాళం ఇచ్చినా సంబంధిత అధికారివద్ద తగు రసీదు పొందాలని లేదంటే వారు ఇచ్చినా విరాళాలు స్వామివారికి చెందవు అని అధికారులు తెలిపారు. డిపాజిట్ చేసిన మొత్తం నుంచి వచ్చిన వడ్డీతో భక్తులు కోరినరోజు అన్నదానం నిర్వహించటం జరుగుతుంది.

## ఎర్రవరంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

అచ్యుతాపురం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



అచ్యుతాపురం మండలం ఎర్రవరంలో ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు, మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ సోమవారం ఉదయం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతీ ఇంటికీ తిరుగుతూ జగనన్న మూడేళ్ల పాలనలో వారి కుటుంబాలకి అందిన లబ్ది గురించి వివరించారు. గ్రామంలో కొంతమంది ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించే విదంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎర్రవరం గ్రామంలో అంగన్వాడి స్కూల్‌నందు చిన్న పిల్లలకు ఎమ్మెల్యే చేతులమీదుగా స్కూల్ బ్యాగుల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకరరావు, మండల ఎంపిపి కోనా బుజ్జి సర్పంచ్ పిన్నమరాజు వాసు, ఎమ్‌టీసీ రావి నాగలక్ష్మి, శోభన్‌బాబు, జెడ్‌పిటీసీలు లాలం రాంబాబు, నర్మల కుమార్, భీమిని వెంకటేశ్వరరావు, పంచదార్ల పైడిరాజు, గొల్లి రామజోగి, రెడ్డి దేముడు, కొమ్మోజి ఈశ్వరరావు, తోట వెంకటేష్, యలమంచిలి నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణపై ఎమ్మెల్యేకు తెలుపుతున్న బాధితులు

అచ్యుతాపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



అచ్యుతాపురం మండలం హరిపాలెం, తిమ్మరాజుపేట, మునగపాక గ్రామాలకు చెందిన రోడ్లు విస్తరణలో స్థలాలు, ఇళ్లు, షాపులు కోల్పోయిన యాజమాన్యం సోమవారం యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజును కలసి రోడ్లు విస్తరణలో నష్ట పరిహారం పెంచి 100 అడుగులు మాత్రమే తీసుకొని నష్ట పరిహారం పెంచాలని బాదితులు కోరారు.



## ఖాజీపాలెంలో గ్రామ సభ

అచ్యుతాపురం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

అచ్యుతాపురం మండలంలో ఖాజీపాలెం పంచాయతీలో ఎన్‌ఆర్‌జిఎస్ పనులపై సోమవారం పీలా నరసింహారావు ఆధ్వర్యంలో సంబందించిన అధికారులు గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎన్‌ఆర్‌జిఎస్ నిదులతో గ్రామానికి ఉపయోగపడేలా పనులు చేయాలని సభ్యులతో తీర్మానం చేసుకున్నారు.

## 'బాదుడేబాదుడు' కాదు.. కడుపుమంటతో 'వాగుడే వాగుడు'

### 'కళ్యాణమస్తు'కై సిఎం చిత్రపట పాలాభిషేకంలో ఎంపిపి రమేష్

కొయ్యూరు, సెప్టెంబర్12, ప్రభాతవార్త



వైసిపిఅమలుచేస్తున్న సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేని టిడిపినేతలు కడుపుమంటతో 'బాదుడేబాదుడు' పేరుతో గ్రామాల్లో 'వాగుడేవాగుడు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎంపిపి బడుగురమేష్ ఎద్దేవాచేసారు. రాష్ట్రప్రభుత్వం వైఎస్ఆర్ కళ్యాణమస్తు పథకానికి శ్రీకారంచుట్టిన నేపథ్యంలో సోమవారం మండలకేంద్రంలోని మండలపరిషత్‌కార్యాలయంలో సిఎంజగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ–టిడిపిప్రభుత్వం గతంలో 600హామీలుతో గద్దెనెక్కి 6హామీలను కూడా నెరవేర్చలేకపోయారన్నారు. కాని వైసిపిప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక సిఎంజగన్ 99శాతం హామీలను నెరవేరుస్తున్నారన్నారు. ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ, బడుగు,బలహీన ఇలా అన్నివర్గాలకు సంక్షేమాన్ని అందిస్తున్న ఘనత సిఎం జగన్‌దేనన్నారు. అన్నివర్గాల్లో ఆర్థికంగా వెనకబడినవారికి వైఎస్ఆర్‌కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీతోఫా పథకాల అమలుద్వారా వారికి ఆర్థికసాయాన్ని అందజేసి వారికుటుంబాల్లో వెలుగులు నింపడమే ఈ సిఎంజగన్ లక్ష్యమన్నారు. వైసిపిఅధికారంలోనికి వచ్చిన మూడేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమం కనిపిస్తున్నాయని, మరి గతంలో అన్నిఏళ్ల అధికారంలోఉన్న మిగతాపార్టీలు ఏ అభివృద్ధి చేసాయో? చూపించాలన్నారు. అన్నక్యాంటీన్‌లు ఒక్కరోజు నడిపేస్తే పేదవాడి కడుపునిండిపోతుందా?అని ఆయన ప్రశ్నించారు. సిఎంజగన్ కరోనాకష్టకాలంలో రెండుసంవత్సరాలపాటు పేదలకడుపు నింపారని గుర్తుచేసారు. గతమూడేళ్లలో వైసిపిచేసిన అభివృద్ధిని,సంక్షేమాన్ని తాము చూపిస్తామని, గతంలో రాష్ట్రాన్నిపాలించిన పార్టీలు చేసిన అభివృద్ధి ఎక్కడుందో? చూపించాలని సవాల్ విసిరారు. గ్రామాల్లో వైసిపికి వ్యతిరేకతలేదని, అది కేవలం టిడిపినేతలు చేస్తున్న ఆరోపణలు మాత్రమేనన్నారు. మండలంలోనూ,నియోజకవర్గంలోనూ, రాష్ట్రంలోనూ ఇక టిడిపి పనైపోయిందని, దీనితో ఉనికిని చాటుకోవడానికి టిడిపినేతలు ఆరాటపడుతున్నారన్నారు. మండలంలో ఛరిష్మాగల టిడిపినేత ఒక్కరైనా ఉన్నారా?అని ప్రశ్నించారు. కొత్తబిచ్చగాడు పొద్దెరగడు'అన్నచందంగా ఇటీవల కొంతమంది కొత్తటిడిపినేతలు ఉనికికోసం నానాహైరానా పడుతున్నారన్నారు. వారికి పూర్తిగా మండలసమాచారం కూడా తెలియదని ఎద్దేవా చేసారు. అనవసర ఆరోపణలుచేస్తూ తమ జోలికొస్తే ఖబర్దార్'అంటూ టిడిపినేతలను హెచ్చరించారు. జన్మభూమి కమిటీలలాగ తమ వాలంటీర్లు ఎక్కడా దోచుకోలేదన్నారు. వైసిపి మండలాధ్యక్షుడు జల్లిబాబులు మాట్లాడుతూ–టిడిపి కార్యకర్తలకోసం పుట్టిన పార్టీఅయితే, వైసిపిప్రజలకోసం ఆవిర్భవించిన పార్టీఅని గుర్తుచేసారు. మరలా జగన్‌ను సిఎంగా అందలమెక్కించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో వైసిపిఎంపిపి అంబటినూకాలమ్మ, మహిళానేత కొప్పురాజులమ్మ, ముసిలినాయుడు, ఎంపిటిసి పీలాభవాని, సర్పంచ్ సోమన్నదొర, పాటిశేఖర్, తాతారావు, తాతారావు, సడ్డాసావిత్రి, ఎంపిటిసి మల్లిఖార్జున్, రాజేంద్రపాలెం వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎం ఉదారత, విద్యార్ధులకు టివి, వాలీబాల్ కిట్లు

కొయ్యూరు, సెప్టెంబర్12, ప్రభాతవార్త



మండలంలోని మంప గిరిజనసంక్షేమ బాలుర ఆశ్రమపాఠశాలలో నూతనంగా హెచ్‌ఎంగా బాధ్యతలు స్వీకరించిన జర్తా సత్తిబాబు తన సొంత నిధులతో విద్యార్థులకు రూ.20వేల విలువచేసే టెలివిజన్,వాలీబాల్‌కిట్లు అందించారు. హెచ్‌ఎం జర్తా సత్తిబాబు ఉధారతాభావాన్ని పాఠశాల ఉపాధ్యాయులు జలుమూరి గణబాబు, ఇంగువరవి, మాకాడ నర్సింహమూర్తి, తూబెశ్రీనివాసరావులతోపాటు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాలకమిటీపెద్దలు కొనియాడుతున్నారు.

## నాసేనకోసం నావంతు కార్యక్రమాన్ని బలోపేతం చేద్దాం-గెడ్డం బుజ్జి పిలుపు



పాయకరావుపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

నాసేనకోసం నావంతు కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేద్దాం అంటూ జనసేన పార్టీ సీనియర్‌నాయకులు గెడ్డంబుజ్జి నియోజకవర్గ జనసైనికులకు పిలుపు ఇచ్చారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేటనియోజకవర్గం 4మండలాలలో గతనాలుగురోజులుగా జనసేనపార్టీ కార్యకర్తలు నాసేనకోసం నావంతు కార్యక్రమంగడ్డంబుజ్జి సూచనలు ఆదేశాలతో నిర్వహిస్తున్నారు. సోమవారం మండలంలోని గుంటపల్లిగ్రామంలో గడ్డంబుజ్జి జనసైనికులకు నాసేనకోసం నావంతు కార్యక్రమాన్ని ప్రజల్లోనికి విస్తృతంగాతీసుకువెళ్ళాలని ఇందుకు జనసైనికులు పూర్తిగా శ్రమించాలని అలాగే పార్టీపటిష్టవంతంగాచేసేందుకు తమవంతు కృషిచేయాలని గెడ్డంబుజ్జి ఈసందర్భంగా కోరారు. అనంతరం పార్టీనాయకులు కార్యకర్తలు తమవంతుగా వారివారి ఎకౌంట్లునుంచి విరాళాలుగా అందచేసినాసేనకోసం నావంతు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో గెడ్డంచైతన్య,జగ్గన్నదొర, పల్లిదుర్గారావు, శివలంకనాగమల్లి, ఆచంటిదొర, అరట్లకోటగ్రామసర్పంచ్ అప్పలనర్స,రాజు, రత్నాజీ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి యోగ పోటీల్లో చోడవరం విద్యార్థులు పతకాల పంట

చోడవరం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త



జిల్లాస్థాయి యోగ పోటీల్లో చోడవరం పతంజలి యోగ విద్యార్థులు పతకాల పంట పండించారు. సెప్టెంబరు పదో తేదీన యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పరవాడలో జరిగిన అనకాపల్లి జిల్లాస్థాయి యోగ పోటీల్లో చోడవరం పతంజలి యోగ శిక్షణకేంద్రం యోగ గురువు పుల్లేటి సతీష్ వదద్ద యోగ విద్యనభ్యసిస్తున్న ఏడుగురు విద్యార్థులు పతకాలు సాధించారు. 9 నుంచి 14సంవత్సరాల బాలుర విభాగంలో వీ.హరిదుర్గ బంగారు పతకం, వీ.పూర్ణచంద్ర సిల్వర్ పతకం, బీ.చాణిక్య బ్రౌంజ్ మెడల్ మరియు 14-18 సంవత్సరాల బాలుర విభాగంలో జి.లయవర్ధన్ బంగారు పతకం, పీ.పవన్‌కుమార్ సిల్వర్ పతకం, ఏ.హేమంత్ కుమార్ బ్రౌంజ్ మెడల్ మరియు18సంవత్సరాల వయసు పైబడి విభాగంలో కొట్టాపు హరికిరణ్ బంగారు పతకం, సాధించి వచ్చే నెల అక్టోబరు గుంటూరులో జరగబోయే రాష్ట్రస్థాయి యోగ పోటీలు ఎంపికైనట్టు యోగ గురువు పుల్లేటి సతీష్ తెలిపారు. వీరిని పసుమర్తి అశోక్ డాక్టర్ బంగారు కృష్ణ యోగ టీచర్ బోగవిల్లి గణేష్ అడ్వకేట్ శ్రీనివాస్ రెడ్డి అప్పారావు పడమట రాజు అభినందించారు.

## గిరిజన సంక్షేమ శాఖలో డీఎస్సీ, ఆరోగ్య సిబ్బందిని నియమించండి

### రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ రవిబాబును కోరిన ఎస్టీ ఎంప్లాయిస్, టీచర్స్ యూనియన్

అరకులోయ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు ఐటిడిఏ పరిదిలో గల గిరిజన సంక్షేమ శాఖ లో స్పెషల్ డీఎస్సీ, ఆరోగ్య సిబ్బందిని నియమించాలని ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ మరియు టీచర్స్ యూనియన్ నాయకులు సోమవారం అరకులోయ కు విచ్చేసిన రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబును వినతి పత్రం ద్వారా కోరారు. ఏఎస్ఆర్ జిల్లా పాడేరు ఐటిడిఏ పరిదిలో గిరిజన సంక్షేమ శాఖ లో ఖాళీగా ఉన్న ఆశ్రమ పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (టిడబ్ల్యూ) లో ఉపాధ్యాయ పోస్టులు, ఆరోగ్య సిబ్బంది, భాషా విద్యా వాలంటీర్లను నియామకం కొరకు చర్యలు తీసుకోవాలని, జిఓ నెంబర్ 3 ని పునరుద్దరణ కొరకు కృషి చేయాలని ఎస్టీ కమీషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబును కోరినట్లు ఈ సందర్భంగా ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పి నందో, టీచర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పి పి నారాయణ, బుజ్జిబాబు, రామచందర్ లు ఈ సందర్భంగా విలేకరులకు తెలిపారు. అదేవిదంగా అరకులోయ, యండపల్లివలస, అరుకు ప్రాంతాల్లో 1 బై 70 భూభదలాయింపు నిషేద చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా నిర్మాణాలు చేస్తున్న 15 మంది గిరిజనేతరులపై ఎల్‌టిఆర్ కేసులు నమోదు చేసి, ఆ అక్రమ నిర్మాణాలను ప్రభుత్వం స్వాధీన పర్చుకునేలా చేయాలని కోరామన్నారు. ఎస్టీ కమీషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబును కలిసిన వారిలో ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్, టీచర్స్ యూనియన్ నాయకులు ఉన్నారు.

## అవంతి ఆధ్వర్యంలో వైఎస్సార్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రారంభోత్సవం



భీమునిపట్నం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

భీమిలి నియోజక వర్గం జివిఎంసి పరిధిలో సోమవారం మధురవాడ 5, 6, 7 వార్డుల్లో అవంతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 4 కోట్ల రూపాయల నిధులతో వైఎస్సార్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు–ఆయుస్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు.



ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి రజని మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొట్టమొదటిగా ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పట్టు వదలని విక్రమా ర్కుడులా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా చేసిన అవంతి శ్రీనివాసరావుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతర అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రధానంగా మధురవాడలో గల స్లమ్ ఉండే పేద ప్రజలకు అనుగుణంగా ఉండే ప్రాంతాల్లో పెట్టడం జరిగిందని అంతేకాక ఆధునిక వసతులతో వీటిని సుందరీకరణ చేసి మెరుగైన వైద్యసేవలు అందేలా చేస్తానని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఎజెండా ఏదైతే ఉందో ప్రతీ పేదవాడికి మెరుగైన వైద్యం అది భీమిలి నియోజక వర్గంలో అందరికీ అందేలా సీఎం సహకారంతో అందేలా మరింత కృషి చేస్తానని మాట్లాడారు. అనంతరం రేవల్లపాలెం రోడ్డుసమస్యను, స్థానిక సమస్యలను విశాఖ జిల్లా కలెక్టర్‌కు అవంతి శ్రీనివాసరావు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, 6వ వార్డు కార్పొరేటర్ జివిఎంసి చీఫ్ విప్ ప్రియాంక, విశాఖ జిల్లా కలెక్టర్ మల్లిఖార్జునరావు, జివిఎంసి కమిషనర్ లక్ష్మీశ, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, వార్డు కార్పొరేటర్‌లు వార్డు ఇన్‌చార్జిలు, వార్డు ప్రెసిడెంట్‌లు ఆయా పదవుల్లో ఉన్నవారు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీసంపత్ వినాయగర్ దేవాలయం హుండీ లెక్కింపు



విశాఖపట్నం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

నగరంలోని శ్రీసంపత్ వినాయగర్ దేవాలయం హుండీ లెక్కింపును సోమవారం నిర్వహించారు. 14 రోజులకు గాను రూ. 16,73,278, బంగారం 04-165 ఎంజి, వెండి 215 గ్రాములు, యుఎస్‌ఎ డాలర్స్ 133, యుఎఇ దిర్హ్ 5 వచ్చినట్టు ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ అయినా టిఆర్ చోళన్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపునకు శివ జ్యోతి, శ్రీ వెంకటేశ్వర సేవా సంఘం సభ్యులు దేవదాయ ధర్మదాయ శాఖ తనిఖీదారులుగా వి.వసంత్‌కుమర్ పాల్గొన్నారు. దేవాలయ సిబ్బంది జి.గోవిందరెడ్డి, డిఎస్ ప్రసాద్, ఇ.అప్పలరాజు, భక్తులు, బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు పాల్గొన్నారు.

## రేసపువానిపాలెంలో మహా అన్నదానం కార్యక్రమం



విశాఖపట్నం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

రేసపువానిపాలెం 24వ వార్డు శ్రీ వరసిద్ధి వినాయక పూజా మహోత్సవం సందర్భంగా విక్టరీ బాయ్స్ రేసపు అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమానికి మూడు వేల మందికి పైగా భారీ జనసంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రేసపు అశోక్‌రెడ్డి, పిలక అప్పలరెడ్డి, దుంప చిన్న, ఆలపన కార్తి, కిరిటి, కౌశిక్, వాసు పొట్నూరు, జగదీష్ పొట్నూరు పాల్గొన్నారు.

## గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన



విశాఖపట్నం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలోని 35, 39 వారు పరిధిలోని సీహార్స్ జంక్షన్ పరిసర ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం నిర్వహించిన గడప గడపకూ–మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రతి గడపకూ వెళ్లి సీఎం జగనన్న చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ వివరించారు. గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా.. పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు ప్రవేశపెట్టడమే కాదు... అవి అర్హులైన లబ్ధిదారులైన లబ్ధిదారులకు అందిస్తున్న ఘనత సీఎంకే దక్కుతుందని వాసుపల్లి స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం చైర్మన్, 39వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కొల్లి సింహాచలం, 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, 35వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు కనకరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బుజ్జి,మంగరాజు, నౌషద్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు

### ఆడారి ఆనంద్‌కుమార్



గాజువాక, సెప్టెంబర్12, ప్రభాతవార్త

జగనన్న ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ఉంటాయని పశ్చిమ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. సోమవారం 59వ వార్డు శ్రీహరిపురం సచివాలయం నందు 29వ రోజు గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అక్కడున్న అంగాన్వాడీ స్కూల్స్‌ను సందర్శించి అక్కడ స్థితిగతులను పరిశీలించారు. అనంతరం ప్రతీ గడపకు



వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించే కరపత్రాలను పంపిణీ చేస్తూ లబ్ధిదారుల నుండి వారి ఆనందాలను, అభిప్రాయాలను పంచుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంతోనే ప్రతీ పేదవాడికి న్యాయం జరుగుతుందని నిజమైన లబ్ధిదారులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. నిస్వార్ధమైన నాయకత్వం జగనన్న నాయకత్వమన్నారు. ఆయనను మళ్లీ సీఎంగా నిల్చోబెట్టి రుణం తీర్చుకోవాలన్నారు. వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్, 59వ వార్డు అధ్యక్షులు పుర్రె సురేష్‌యాదవ్, 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ, నాయకులు రేవళ్ల సత్యనారాయణ, ఎం.పెంటారావు, పైడితల్లి, బంగార్‌రాజు, నర్సింగ్‌యాదవ్, పెద్దఎత్తున వార్డు నాయకులు, మహిళ కార్యకర్తలు, ప్రజలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన కెకెరాజు



విశాఖపట్నం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజక వర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజక వర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకెరాజు సోమవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజక వర్గం నుంచి పలువురు కార్యాలయానికి విచ్చేసి తమ సమస్యలను కెకెరాజుకు స్వయంగా విన్నవించారు. వారి వద్ద నుంచి సంబంధిత వినతిపత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్



బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు కంపా హనుక్, అల్లు శంకరరావు, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్ రాజు, ఆళ్ల లీలావతి, శ్రీనివాస్, వార్డు అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని సందర్శించిన బాలల హక్కుల పరిరక్షణ కమిషన్



ఆరిలోవ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావుతో పాటు కమిషన్ సభ్యులు గొండు సీతారాం విశాఖ నగరంలోని ప్రభుత్వ బాలికలు వసతి గృహాన్ని సోమవారం సందిర్శంచారు. వసతి గృహ సిబ్బంది మరియు అక్కడి బాలికలుతో మాట్లాడారు. పలు సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఒక లక్ష్యాన్ని సాధించడానికి ప్రణాళికలు తయారు చేసుకొని వాటిని సాధించడానికి అహర్నిశలు శ్రమించి చక్కని ఫలితాలను సాధించాలని సూచించారు. గొండు సీతారాం మాట్లాడుతూ బాలల కోసం రూపొందిన బద్ద చట్టాలు పై అవగాహన కలిగి ఉండాలని, తమకు అనుకూలంగా ఉన్న ఇష్టమైన రంగాన్ని నిర్ణయించుకొని వాటిలో స్థిరపడడానికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా బాలికలు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, నైతిక విలువలు కలిగిన విద్యను అభ్యసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ ఎం.ఆర్.ఎల్ రాధ, సభ్యులు లక్ష్మి, రజనీ, విజయలక్ష్మి, సూర్య నారాయణ, పర్యవేక్షణాధికారి సునీత , చైల్డ్ లైన్ ప్రతినిధులు సన్యాసిరాజు, డేవిడ్ రాజు, జిల్లా బాలల సంరక్షణ విభాగం పిఓఐసి మమత, లీగల్ కమ్ ప్రొబేషనరీ ఆఫీసర్ అనిజ తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులాధిపతిని కలిసి తెలుగు అకాడమీ అభివృద్ధి కోసం మాట్లాడుతున్న దృశ్యాలు (ప్రభాతవార్త,



## పోలీస్ డాగ్ రానా మృతి

### పోలీసు జాగిలంకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)





మనం ఇష్టపడే వ్యక్తులు చనిపోతే కన్నీటి ధార ఆగదు బాధలోనూ వారికి ఘనంగా తుది వీడ్కోలు పలుకుతాం అంత్యక్రియులు నిర్వహిస్తాం. ఇప్పటివరకు మనతో చాలా రోజులు గడిపిన కుటుంబ సభ్యులు మన నుంచి దూరమవుతున్నారన్న బాధ మనల్ని ఎంతోగానో కలిచివేస్తుంది. ఇలాంటి ఘటనే విశాఖ నగరంలో జరిగింది. అయితే ఇక్కడ చనిపోయింది మనిషి కాదు. పోలీసు శాఖ బాంబ్ స్క్వాడ్ బృందంలో సేవలందించిన శునకం రానా విశాఖ పోలీస్ శాఖలో పనిచేసి రిటైర్డ్ అయిన పదమూడేళ్ల పోలీస్ డాగ్ రానా మృతి చెందింది. లే బ్రోడర్ రిట్రైవర్ జాతికి చెందిన రానా 2009 నుంచి ఈ ఏడాది మార్చి 7వ తేదీ వరకు ట్రాకర్ సేవలు పోలీసు శాఖకు అందించింది. సుమారు 12 సంవత్సరాల సేవలను అందించి సోమవారం మృతి చెందిన రానాకు నగర డాగ్ కెనాల్ నందు ఉంచి డాగ్స్ ఆర్.ఐ(అడ్మిన్) బి సీతారామ్ ఆర్ఐ(సి.ఎస్, డబ్ల్యూ) టి. రమేష్ స్క్వాడ్ సిబ్బంది ఇతర అధికారులు సంతాపం తెలియజేశారు.

## విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 51 ఫిర్యాదులు



(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాల మేరకు ప్రతి వారం జరిగే స్పందన కార్యక్రమాన్ని అడ్మిన్ ఏడిసిపీ ఏ మార్కోరాజు సోమవారం విశాఖ సిటీ పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. అన్నీ పోలీస్ స్టేషన్లలో జరిగిన స్పందన కార్యక్రమాలు సీపీ పర్యవేక్షణలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షించారు. అందులో భాగంగా సిటీ పోలీస్ సమావేశ మందిరంలో జరిగిన స్పందనలో ఏడిసిపి ఏ మార్కోరాజుకు స్వయంగా స్పందన పిటిషనర్లతో మాట్లాడి ఫిర్యాదులను పరిశీలించారు. తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబందిత అధికారులతో మాట్లాడి ఫిర్యాదులను పరిశీలించారు. తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబందిత అధికారులతో మాట్లాడి సమస్యలకు సంబందించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలిని ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో ప్రజలు కుటుంబ కలహాలు, భూ వివాదాలు భార్యభర్తల గొడవలు మోసానికి సంబందించినవి, సివిల్ కేసులు విషయంకు సంబంధించిన 51 ఫిర్యాదులను అందజేశారు.

## ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఓ కుటుంబాన్ని కాపాడిన పోలీసులు

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)



అంతర్జాతీయ ఆత్మహత్య నివారణ దినోత్సవం రోజు ఆత్మహత్యకు ప్రమత్నించిన ఒకే కుటుంబానికి చెందిన నలుగురిని పోలీసులు రక్షించారు వివరాల్లోకి వెళ్లే ఋషికొండ బీచ్‌లో సోమవారం మధ్యాహ్నం ఒక మహిళ తమ కుటుంబంతో (భర్త ఇద్దరు పిల్లలతో) కలిసి బాధపడుతూ బాగా ఏడుస్తూ ఆత్మహత్య చేసుకోవాలనే ప్రయత్నం చేస్తున్నట్టు సిబ్బంది ద్వారా సమాచారం అందుకున్న దిశా యాప్ డౌన్లోడ్ స్పెషల్ డ్రైవ్‌లో ఉన్న ఇద్దరు మహిళా సబ్ –ఇన్స్పెక్టర్లు కె నీలిమ, యు.రూపవతి తక్షణమే స్పందించిన ఆ మహిళ వద్దకు చేరుకొన్నారు, అనంతరం సదరు మహిళను కౌన్సిలింగ్ చేసి ఆరా తీయగా ఆమె ఏడుస్తూ తన భర్త పూర్తిగా అప్పులు చేసి మద్యానికి బానిసై ఇంట్లో వస్తువులు కూడా ఉంచటం లేదని పేర్కొంది. ఫామ్మిత్తి తమను ఎవరూ పట్టించుకోవట్లేదని అందువలనే చనిపోవాలని ఉన్నట్టు పేర్కొంది. దీంతో మహిళా ఎస్ఐలు కంట్రోలు రూమ్ కిఫోన్ చేసి, బీచ్ మొబైల్‌ను రప్పించారు, తదుపరి పి.యపాలెం పోలీసుల రక్షక్‌తో పి.యంపాలెం పోలీస్ స్టేషన్‌కు తరలించి సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని పరిష్కరించుకోవాలని కౌన్సిలింగ్ ఇచ్చారు. తర్వాత చైల్డ్ వెల్ఫేర్ అధికారుల సమక్షంలో పెందుర్తి సదరన్ హోమ్ నందు భార్య ఇద్దరు పిల్లలను ఉంచి భర్తను వారి అన్నయ్యకు అప్పగించారు. ఆత్మహత్మకు ప్రయత్నించబోయిన కుటుంబం మధువారం వాంబేకాలనీ చెందిన మొల్లూరి దేవి ప్రసాద్(32) స్వాతి(30) హరి(7) భానుశ్రీ(3)గా పోలీసులు గుర్తించారు.

## కళ్యాణం కారాదు భారం అని ఒక అన్నగా ఆ బాధ్యతను తన భుజాన్ని ఎత్తుకున్న జగనన్న



గాజువాక, సెప్టెంబర్12, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద్ ఆధ్వర్యంలో సోమవారం ఆయన క్యాంపు కార్యాలయం వద్ద సీఎం జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ఇంటి అక్కాచెల్లెల పెళ్లి బాధ్యత ఒక అన్నగా, తన భుజానికి ఎత్తుకొని



అర్హులైన వారందరికీ వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాది తోఫా పథకాలను ప్రకటించారని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 98.34 శాతం నెరవేర్చిన సందర్భంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతా పూర్వకంగా తమ అభిమానాన్ని చాటుతూ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్, జీవీఎంసీ కో–ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కర్‌రావు, కార్పొరేటర్లు పీవీ సురేష్, గుండపు నాగేశ్వరరావు, లక్ష్మణ్‌రావు, కొణతాల సుధ, లావణ్య, పుర్రె పూర్ణశ్రీ, నాయకులు బద్రీనాథ్, పుర్రె సురేష్, ఆల్ఫా కృష్ణ, దొడ్డి కిరణ్, చుక్కా ప్రసాద్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, ఆడారి శ్రీనివాసరావు, సోమాదుల సురేష్, పిల్ల కన్నబాబు, కోరుబిల్లి సురేష్, కెవి నరసింహరావు, సీహెచ్ వరలక్ష్మీ, వెంకటరమణి, ధనలత, లత, మాదవి పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం



విశాఖపట్నం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా యలమంచిలి నియోజక వర్గంలో సోమవారం ఉదయం 7 గంటల నుంచి అచ్యుతాపురం మండలం పుప్పవరం సచివాలయం ఎర్రవరం గ్రామంలో ఎమ్మెల్యే యు.వి.రమణమూరి రాజు



(కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి తిరుగుతూ జగనన్న మూడేళ్ల పాలనలో వారి కుటుంబాలకు అందిన లబ్ధి గురించి వివరించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాల ద్వారా సంతృప్తిగా ఉన్నామని తెలియజేశారు. గ్రామంలో కొంతమంది ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వాలంటీర్లకు సచివాలయం సిబ్బందికి ఏర్పాటుచేసిన సమావేశంలో వాలంటీర్ల పనితీరును అభినందిస్తూ ఎమ్మెల్యే సొంత నిధులతో కొనుగోలు చేసిన వాటర్ ప్రూఫ్ బ్యాగ్స్‌ను యువ నాయకుడు తేజ చేతుల మీదుగా వాలంటీర్లకు చిరు కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు యలమంచిలి నియోజక వర్గ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాతయ్యపాలెంలో అన్నసమారాధనకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నాగిరెడ్డి



గాజువాక, సెప్టెంబర్12, ప్రభాతవార్త

జీవీఎంసీ 69వ వార్డు వైసీపీ అధ్యక్షులు, ఏపీ ఔట్‌సోర్సింగ్ డైరక్టర్ బోగాది సన్యాసిరావు ఆధ్వర్యంలో సోమవారం వినాయక మండపం వద్ద ఏర్పాటు చేసిన భారీ అన్నసమారాధనకు ముఖ్య అతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా అన్నప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి అన్నసమారాధనల ద్వారా పేద వారి ఆకలి తీర్చేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఇటువంటి మహత్తర కార్యక్రమంలో పాల్గొడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, కార్పొరేటర్లు రాజాన రామారావు, చందు, మహ్మద్ ఇమ్రాన్, నాయకులు సిరట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలపెన్నిది, గిరిజన పక్షపాతి, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీల సిఎం వైఎస్ జగన్

### ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు

పాడేరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



పేదల పెన్నిది, గిరిజనుల పక్షపాతి, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ, బిసిల పక్షపాతిగా ఉంటున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు పేర్కొన్నారు.సోమవారం పాడేరు అంబేద్కర్ జంక్షన్ వద్ద ఉన్న దివంగత నేత డా.వైఎస్ఆర్ విగ్రహానికి డా.తమర్భ నరసింగరావు,పార్టీ శ్రేణులు పూలదండవేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం సిఎం వైఎస్ జగన్ చిత్రపటానికి డా.నరసింగరావు, పార్టీ శ్రేణులు,ప్రజా ప్రతినిధులు నాలాభిషేకం చేసారు.ఈ సందర్బంగా జరిగిన సభలో ఎపి మెడిక్ల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో అనేక వర్గాలను,అనేకమంది ప్రజలను,అన్ని వర్గాలను స్వయంగా కలిసి వారి సమస్యలు తెలుసుకొని ఆ సమస్యల పరిష్కారానికి ఒక ప్రణాళికగా ఒక మెనిఫెస్టోను వైఎస్ జగన్ తయారు చేసి ఆ మెనిఫెస్టోను ఒక ఖురానుగా ఒక బైబిల్,భగవగ్గీతగా తలంచి వైఎస్ఆర్ కళ్యాణమస్తు,వైఎస్ఆర్ షాధీ తోఫా అని రెండు పథకాలు



అక్టోబర్1వ తేదీన ప్రారంభిం ఈ పథకాలు ద్వారా ఎస్టీ,ఎస్సీ,బిసిలు, మైనార్టీలకు ,వికాలంగుల ఈ కేటగిరికి సంబందించిన వారికి వివాహ సమయంలో లక్షా 20 వేల నుంచి లక్షా 50 వేల రూపాయలు వరకూ ఈ పథకాన్ని సిఎం ప్రవేశపెట్టడం అద్భుతం అన్నారు. వివాహానికి ఆర్ధికంగా ఆదుకోవడం ఎంతో ఉపసమనం అంటూ ఇది ఎంతో భరోసాగా ఉంటుదన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మెనిఫెస్టోలో ఏఏ అంశాలు పెట్టారో ఆ అంశాల్లో హామీల్లో నూటికి 98శాతం అముల చేసి దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అమలు చేసిచరిత్రలో ఏ సిఎం చేయని విధంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేసారన్నారు. దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా వైఎస్ జనగ్ నిలుస్తున్నారన్నారు.ఆంధ్రరాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమ దిగ్విజయంగా నడిపిస్తూ విజయవంతంగా ఉన్న ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే నని డాక్టర్ నరింగరావు కొనియాడారు.అన్ని వర్గాల సమాజిక వర్గాలకు ఆర్ధిక భరోసా ఇస్తూ రాష్ట్రాన్ని అబివృద్ధి పధంలో నడిపిస్తున్న సిఎం వైఎస్ జగన్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఎస్‌వివి రమణమూర్తి,ఎంపిటిసి గిడ్డి విజయలక్ష్మి,సర్పంచులు సీదరి రాంబాబు,వంతాల రాంబాబు,లకే పార్వతమ్మ,వంతాల సీతమ్మ, మినుములు కన్నాపాత్రుడు,ఎంపిటిసి లకే రామకృష్ణపాత్రుడు, నరసింహమూర్తి,పసుపుల సత్యనారయణ,వైసిపి బిసిసెల్ అధ్యక్షులు శివరాత్రి నాగేశ్వరరావు,బూరెడ్డి కృష్ణారావు,సూర్యనారాయణ,తూటంగి సూరిబాబు,బోనంగి రమణ,కొట్టగుల్లి నాగేంద్ర,కొట్టగుల్లి కొండాజీ,అల్లాడ నాగేష్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు కూడా సింహాచలం,సుశీల,మనార్టీలు,ఎంపిటిసిలు,వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.అంతకు ముందు సిఎం వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు.



## ఏ డిక్షనరీలో నేర్చుకున్నావు ఇటువంటి భాష ....!

**-కొడాలి నాని వ్యాఖ్యలపై స్పందించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు**

భీమునిపట్నం, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త

నీతి నిజాయతీ గల రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అని అలాంటి మహానేతపై ఇంత నీచమైన భాష మాట్లాడుటకు నీకు నోరెలా వచ్చిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, టెక్కలి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. మాజీమంత్రి కొడాలి నానీ మాట్లాడిన దుర్భాషపై గంటా నూకరాజు వ్యాఖ్యానించారు. రాష్ట్ర రాజకీయాలకే చెరగని మచ్చ తెచ్చావని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు, నందమూరి హరికృష్ణ, జూనియర్ ఎన్టిఆర్ దయతో రాజకీయాల్లోకి వచ్చావని, నీకు పెట్టిన రాజకీయ భిక్ష వారి పుణ్యమని, 14 సం.లు ముఖ్యమంత్రిగా పనిచేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు దేశ రాజకీయాల్లో ఉన్నతమైన గౌర వం తెచ్చారని, అమరావతి రాజధానితో అంతర్జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు తెచ్చిన నాయ కుడు నారా చంద్రబాబు నాయుడని అలాంటి వ్యక్తిని ఇంత నీచంగా మాట్లాడటానికి సిగ్గు లేదా..? అని ప్రశ్నించారు. తెలుగుదేశం కుటుంబం చూస్తూ ఊరుకోదని సరైన బుద్ధి చెప్ప డానికి సిద్ధంగా ఉంటారని గంటా నూకరాజు హెచ్చరించారు.

## సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

భీమునిపట్నం, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త



ఆంధ్ర రాష్ట్ర పేద ప్రజల ఆరాధ్య దైవం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాది తోఫా తదితర పథకాలను ప్రవేశ పెట్టినందుకు అందరూ కూడా ఆనందంతో హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. భీమిలి అవంతి క్యాంప్ కార్యాలయం నందు వైఎస్సార్సీపి భీమిలి 3వ వార్డు ఇన్చార్జి మైలపల్లి షణ్ముఖరావు, అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు సమక్షంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కె.బషీర్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ముస్లిం సోదరులు అస్లాం ఖాన్, జమలుద్దీన్, నసీమక్బర్, బాబా, ఎస్.కే.బాబ్జి, ఎస్. కే.అలీ, భాష, ఎం.డి. ఖలీల్, హయుబ్, వాసుపల్లి కొండబాబు, మాజీ కౌన్సిలర్లు కదిరి ఎల్లాజీ, మైలపల్లి లక్ష్మణరావు, బాకీ రమణారెడ్డి, అనపర్తి సూర్య ప్రకాష్, బోని సంజీవరావు, బోరా నాగరాజు, బత్తుల ప్రతాప్, వాడు మొదల జగ్గారావు, మైలపల్లి ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

## 17 నుంచి శ్రీ మరిడిమాంబ అమ్మవారి జాతర



భీమునిపట్నం, సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త

భీమిలి నాగవంశీయుల కుల దేవత అయన శ్రీ మరిడిమాంబ అమ్మవారిని అక్టోబర్ 3న తీసుకోని వస్తునట్లు ఆలయ ధర్మ కర్త గాడు అప్పలనాయుడు తెలిపారు. అక్టోబర్ 17న తోలేళ్లు, 18న పండుగ, 19న అనుపు మహోత్సవం జగనన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నేల వేషాలు, బల్లవేషాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాళ్ళ వీధి, నల్లి వీధి, అప్పికొండ వీధి, కొంకి వీధి, గాడు వీధి, కృష్ణా కాలనీ వీధి కుల పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## జీవిఎంసిలో సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టిన ముత్తంశెట్టి

భీమునిపట్నం, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త



జాతీయ రహదారిపై నిర్మించిన కాలువ లోతట్టు ప్రాంతంలో నిర్మించడం వలన వర్షం వచ్చినప్పుడల్లా డ్రైనేజ్లో మురికి నీరు బయటికి పొంగి పొర్లి పారడమే కాక రాకపోకలకు వాహనదారులకు చుట్టుపక్కల నివశించే వారికి చాలా ఇబ్బందికరంగా ఉండేది. ఆ సమస్యను పరిష్కరించమని గతంలో అవంతి శ్రీనివాసరావు సంబంధిత అధికారులకు, జీవియంసి అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని కాని వారు సరైన పరిష్కారం చేయకపోవడంతో అదే సమస్య పునరావృత్తం అయ్యిందని తెలుసుకున్న భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు స్వయంగా దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారానికి శ్రీకారం చుట్టి మొదటిగా 1వ వార్డు 2వ వార్డుకి సంబంధించిన సబ్బివాని కల్లాలు రామన్న పేటలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థ సమస్యను పర్యవేక్షించి సంబంధిత అధికారులకు శాశ్వత పరిష్కారం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జీవిఎంసి 2వ వార్డు సత్యనారాయణ స్వామి కొండ ప్రాంతంలో కూలిపోయిన రక్షణ గోడను దర్శించి పరిస్థితిని సమీక్షించి సంబంధిత అధికారులకు రక్షణ గోడ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం చిల్లపేట చెరువు వలన వెలువడే దుర్గంధం వలన స్థానికులు ఇబ్బందులు పడుతున్నారన్న సమస్యను తెలుసుకుని చెరువులోనికి మురికి నీరు వెళ్ళకుండా డ్రెయినేజీ వ్యవస్థ నిర్మించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఇన్చార్జ్ మహేష్, జెడ్పిటీసి గాడు వెంకటప్పుడు, నాయకులు కొప్పుల రమేష్, అక్కరమాని రామునాయుడు, శిల్లా కరుణాకర్ రెడ్డి, కొప్పుల ప్రభావతి, గాడు వెంకట నారాయణ 1వ వార్డు, 2వ వార్డు కార్పోరేటర్, ఇన్చార్జ్ వార్డు ప్రెసిడెంట్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇళ్ళు పట్టాల పంపిణీ కార్యక్రమం



ఆనందపురం, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త

ఆనందపురం మండలం గిడిజాల పంచాయితీ ముచ్చెర్లలో అవంతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన నవరత్నాలలో భాగంగా పేదలందరికీ ఇళ్ళు పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజినికి పుష్పగుచ్ఛాన్ని విశాఖ జిల్లా పశుగణాభివృద్ధి చైర్మన్ భీమిలి జెడ్పిటీసి గాడు వెంకటప్పడు, భీమిలి నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు వైస్ ఎంపిపి బోని బంగారు నాయుడు అందించి స్వాగతం పలికారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు జెడ్పీటీసీ సన్మానం





అనంతగిరి, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త

ఇటీవల స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పాడేరు ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ చేతుల మీదుగా అనంతగిరి బాలికల ఆశ్రమ పాఠశాల-2 ప్రధానోపాధ్యాయురాలు జి.మల్లేశ్వరి కొత్తవలస బాలుర ఆశ్రమ పాఠశాల పిడి ఎస్.రఘు బొర్ర ఆశ్రమ బాలుర పాఠశాల ఉపాధ్యాయులు వంతల భాస్కరరావు అందుకున్నారు. అనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను సోమవారం సన్మానించారు. టోకురు సర్పంచ్ కిల్లో మోస్య, అనంతగిరి సర్పంచ్ సోమెల రూతు సోమెల నాగులు, జిన్ని సుబ్బారావు కొత్తవలస బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంగు భాస్కరరావు, బొర్ర బాలుర ప్రధానోపాధ్యాయులు అడపా కొండబాబు, కె.రామారావు, కె.రామచందర్ కొర్రా అప్పలరాజు త్రినాథ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేంద్ర మాజీ మంత్రి కృష్ణంరాజుకు ఘన నివాళులు అర్పించిన గంగయ్య

మాడుగుల సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త



అనారోగ్యంతో మృతి చెందిన సినీ నటుడు కేంద్ర మాజీ మంత్రి సీనియర్ బిజెపి నాయకుడు కృష్ణంరాజు పార్థివ దేహానికి మాడుగుల చెందిన సీనియర్ బిజెపి నాయకులు పుట్ట గంగయ్య ఘన నివాళులు అర్పించారు. సోమవారం హైదరాబాదు జూబ్లీహిల్స్లో గల కృష్ణంరాజు పార్థివ దేహం వద్దకు చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ గల నాయకునిగా నిజాయితీగల వ్యక్తిగా పార్టీకి ఆయన అందించిన సేవలు మరువలేనివని చెప్పారు. ఈ సందర్భంగా కృష్ణంరాజుతో తనకున్న అనుబంధాన్ని పంచుకుంటూ పార్థివ దేహానికి నివాళులర్పించారు.

## చంద్రంపాలెంలో భారీ అన్న సంతర్పణ



పి.ఎం.పాలెం, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త

జీవిఎంసి 7వ వార్డు మధురవాడ చంద్రంపాలెం గ్రామంలో గ్రామ పెద్దలు గ్రామ యూత్ సభ్యులు గ్రామస్తులు యూనన్మాది ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవాలలో భాగంగా సోమవారం చంద్రంపాలెం అమ్మవారి చదును పట్టు వద్ద భారీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అన్న సంతర్పణ కార్యక్రమంలో సుమారు మూడువేల మంది పాల్గొన్నారు. అదే విధంగా గత నెల 31వ తేదీ నుండి నేటి వరకు ప్రతి రోజు స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ రాత్రి వేళలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా నేడు స్వామి వారి నిమజ్జన కార్యక్రమంలో మేళ తాళాలు తప్పెట గుళ్ళు, కోలాటం, తీన్మార్ డప్పులతో స్వామి వారి సంబరం గ్రామంలో అన్ని వీధులు ఊరేగింపు తిరిగి సాగర్ నగర్ బీచ్లో నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రంపాలెం గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు, గ్రామస్తులు యూనన్మాంది పాల్గొన్నారు.

## జోరువానలో కూడా ఆగని గడపగడపకు మన ప్రభుత్వం

**సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా దూసుకుపోతున్న ఉపముఖ్యమంత్రి**
**బూడి -గడపగడపన నీరాజనాలు అందుకుంటున్న ముత్యాల నాయుడు**

మాడుగుల సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త





గత మూడు రోజులు కురుస్తున్న జోరు వానలు కూడా లెక్కచేయకుండా ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు తన కుమార్తె, కే.కోటపాడు జెడ్పిటిసి ఈర్ల అనురాధతో కలసి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో దూసుకు పోతున్నారు. ఒకపక్క ప్రజలు నీరాజనాలు అందిస్తుండగా మరోపక్క ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. ఏ ఉద్దేశ్యంతో అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారో ఆ ఆశయం నెరవేర్చడమే లక్ష్యంగా ప్రతిరోజు కూడా ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని ఆ గ్రామంలో గడపగడపకు వెళ్లి వారి సమస్యలను సామరస్యంగా వింటూ పరిష్కారానికి మార్గం చూపిస్తున్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నాయకత్వాన్ని ప్రతి ఒక్కరు సమర్థించాలని కోరుతున్నారు. ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం జగన్ పాలిస్తున్నారని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ముత్యాలనాయుడు అన్నారు. తాజాగా సోమవారం కే.కోటపాడు మండలంలోని సింగన్నదొరపాలెం గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పాల్గొన్న ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. తొలుత కొదండ రాముని ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ముందుకు సాగి స్థానిక నాయకులతో కలసి అంబేత్కార్ విగ్రహాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహిస్తున్న పౌష్టికాహార వారోత్సవాలలో భాగంగా అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహార పదార్థాలను పరిశీలించారు. గ్రామస్థులతో మమేకమవుతూ వారి సమస్యలను వింటూ గ్రామం తాలుకు ప్రధాన సమస్యలను ఉపముఖ్యమంత్రి స్వయంగా గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారం చూపారు. పేరుకుపోయిన డ్రైనేజీ చెత్తలను త్వరితగతిన తొలగించమని అదేశించారు. అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను పరిశీలించి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులని ఆదేశించారు. కాగా గ్రామంలో అత్యవసర నిర్మాణ పనుల నిమిత్తం రూ.20 లక్షలను మంజూరు చేశారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను గుర్తించి సంబంధిత అధికారులను ఆదేశించారు. జెడ్పిటీసీ అనురాధ, ఎంపిపి రెడ్డి జగన్మోహన్, ఎమ్మార్వో, ఎంపిడిఒ, మండల, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ రుణయాప్లపై అవగాహన ర్యాలీ

ఎస్.రాయవరం. సెప్టెంబర్ 12. (ప్రభాతవార్త



ప్రైవేట్ లోన్ ఆన్లైన్ యాప్ల వల్ల జరిగే అనర్థాలపై కళాశాల విద్యార్థులతో స్థానిక మండల పోలీసులు ర్యాలీ నిర్వహించారు. మండల ముఖ్య కేంద్రమైన అడ్డురోడ్డులో స్థానిక కళాశాల విద్యార్థులు మానవహారంగా ఏర్పడి లోన్ యాప్ మాయలో పడొద్దు, సైబర్ నేరగాళ్ళకు బలికావద్దు అని నినదించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ ప్రసాదరావు మాట్లాడుతూ ఆన్లైన్ రుణ యాప్లవల్ల ఎంతో మంది బలవుతున్నారని, వాళ్ళు ఋణం ఇచ్చేటప్పుడు వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి వాళ్ళు ఇచ్చిన ఋణం కన్నా ఎక్కువ డిమాండ్ చేస్తారని అలా ఇవ్వని పక్షంలో మన ఫోటోలను మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్ చేసి వేధిస్తారని తెలిపారు. ముఖ్యంగా ఆడవారి ఫోటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెడతామని బెదిరిస్తున్నారని తద్వారా పరువు పోతుందనే భయంతో ప్రజలు కుటుంబంతో సహా ఆత్మహత్యకు పాల్పడుతున్నారని, ఇటువంటివి చాలా జరుగుతున్నందున దయచేసి ఎవరు ఆన్లైన్ రుణాలు తీసుకోవద్దని ఇప్పటికి చాలా వరకు రాష్ట్ర ప్రభుత్వం వీటిపై నిషేధం విధించి తాగు జాగ్రత్తలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రజల్లో అవగాహన కల్పించడం కోసమే ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఎవరికైనా ఇటువంటి వేధింపు కాల్స్ వస్తే భయపడకుండా పోలీసువారిని సంప్రదించాలని ఆయన కోరారు.

## సమగ్ర భూ సర్వేపై గ్రామ సమీక్ష



ఎస్.రాయవరం, సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త

సోమవారం నాడు సమగ్ర భూ సర్వేపై మండలంలోని పెట్టుగోళ్లపల్లి గ్రామంలో రైతులతో స్థానిక డిప్యూటీ తహశిల్దార్ శ్యామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేయర్లు భూ సర్వేకు వచ్చినపుడు రైతులు తమ పాస్ బుక్, ఆధార్ కార్డ్ జెరాక్సు కాపీలను అలానే వినియోగంలో ఉన్న ఫోన్ నెంబర్ను ఇవ్వాలని తెలిపారు. రీ సర్వే అనంతరం అధికారులు భూముల హద్దులు నిర్ణయించి కొలత రాళ్లు ఏర్పాటు చేస్తారని, ఈ సమగ్ర భూ సర్వే వల్ల ఎటువంటి వివాదాలు లేకుండా అందరి రికార్డులు ఉంటా యని ఆయన తెలిపారు. దీనికి రైతులు అందరూ సహకరించాలని కోరారు.

## గిరిజనులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం : ఐటిడిఏ పీఓ

పాడేరు, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త



గిరిజనులకు అన్ని రకాలుగా మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని ఐటిడిఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ అన్నారు. సోమవారం జిల్లా ఆసుపత్రిని సందర్శించి శస్త్ర చికిత్సలు, మౌలిక సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. ఆయన పీఓగా బాధ్యతలు స్వీకరించాక జిల్లా ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలకు అవసరమైన ఆపరేషన్ థియేటర్, ఇతర మౌలిక సదుపాయాలు సమకూర్చారు. నేటికి వంద మేజర్ సర్జరీలు, 300 మైనర్ సర్జరీలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఆసుపత్రి యంత్రాంగం ప్రాజెక్టు అధికారి చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు. పీఓ వైద్యులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.రవికిరణ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మరో లక్ష ఎకరాల్లో కాఫీ సాగుకు ప్రతిపాదనలు : ఐటిడిఏ పీఓ



పాడేరు, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త

ఏజెన్సీలో రానున్న ఐదేళ్లలో మరో లక్ష ఎకరాల్లో కాఫీ సాగు విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఐటిడిఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ ఆదేశించారు. ఉద్యాన వన అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులతో సోమవారం ఆయన కార్యాలయంలో కాఫీ తోటల అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2 లక్షల 23 ఎకరాల్లో కాఫీ సాగు జరుగుతోందన్నారు. 71వేల మెట్రిక్ టన్నుల కాఫీ పళ్లు దిగుబడి వస్తోందని, ఈ ఏడాది 16వేల మెట్రిక్ టన్నుల కాఫీ పల్పింగ్ లక్ష్యంగా నిర్ధేశించామన్నారు. కాఫీ రైతులను మాక్స్ సొసైటీలో సభ్యులుగా చేర్చాలన్నారు. జి.మాడుగుల, జి.కె.వీధిలో ఎకొ పల్పింగ్ యూనిట్లను నెలకొల్పుతున్నామని, ఈ ఏడాది కాఫీ రైతులకు గిట్టుబాటు ధర లభించిందన్నారు. కాఫీ రైతులకు బ్యాంకు రుణాలు అందిస్తామని, మెరుగైన సేవలు అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి (పిటిజి) ఎం.వెంకటేశ్వరరావు, 11 మండలాల హార్టీ కల్చర్ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు పాల్గొన్నారు.

## శిక్షణలతో ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకోండి: కలెక్టర్

పాడేరు, సెప్టెంబర్12, (ప్రభాతవార్త



ఉపాధి లభించే శిక్షణా కార్యక్రమాల్లో శిక్షణలు పొంది ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకోవాలని యువతకు జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. సోమవారం హుకుంపేట మండలంలోని సమావేశ మందిరంలో నాబార్డ్, సృజన వెల్ఫేర్ అసోషియేషన్ సంయుక్తంగా నిర్వహించిన హౌస్ వైరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మైదాన ప్రాంతంలో లాగ ఇక్కడ ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉండవని, నైపుణ్యమైన వ్యక్తులు కూడా లేరని ఇటువంటి సందర్భాన్ని మంచి అవకాశంగా మలచుకుని శిక్షణ కాలాన్ని సద్వినియోగ పరుచుకుని నైపుణ్యం సాధించాలని, మెళకువలు తెలుసుకుని స్వంతంగా వ్యాపారం, ఉపాధి రంగాలలో రాణించాలని సూచించారు. శిక్షణ పొందిన వారిని ఐదుగురు చొప్పున గ్రూపులుగా ఏర్పాటు చేస్తే ఒక్కొక్కరికి రూ.50 వేల నుండి లక్ష వరకు గ్రూపుకు రూ.2.50 నుండి ఐదు లక్షల వరకు నాబార్డ్, ఇతర బ్యాంకుల ద్వారా, రుణాలు మంజూరుకు చర్యలు తీసుకుంటామని సృజన వెల్ఫేర్ అసోసియేషన్ సి.ఇ.ఒ హరనాథ్ మెహర్కు సూచించారు. అదేవిధంగా ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రాథమిక వ్యవసాయం, కార్పెంటర్, ప్లంబింగ్ లాంటి ఇతర రంగాలలో కుడా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా 13 రకాల పరికరాలు ఉన్న హౌస్ వైరింగ్ కిట్లను లబ్ధిదారులకు కలెక్టర్ చేతుల మీదుగా అందచేసారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ ఎజిఎమ్ శ్రీనివాసరావు, లీడ్ మేనేజర్ రెవి తేజ, తహశీల్దార్ బి.రాజ్యలక్ష్మి, ఎంపిడిఒ వెంకటేశ్వరరావు, సృజన వెల్ఫేర్ అసోసియేషన్ సి.ఇ.ఒ హరనాథ్ మెహర్, జెడ్పిటిసి బాలరాజు, ఎంపిటిసి రాజు తదితరులు పాల్గొన్నారు.

## 16న మెగా జాబ్ మేళా

పాడేరు, సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త



ఈ నెల 16న స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నామని, ఈ జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో జాబ్ మేళా కరపత్రాలను ఆవిష్కరించిన కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మెగా జాబ్ మేళాలో వివిధ సంస్థల ద్వారా 770 ఖాళీలు భర్తీ చేయటం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ జాబ్ మేళాలో అపోలో ఫార్మసీ, మదర్ అండ్ ఫాదర్ నర్సింగ్ సర్వీసెస్, ఎస్బీఐ కార్డ్స్, వరుణ్ మోటార్స్, పేటిఎం సర్వీసెస్, దక్కన్ కెమికల్స్, అరబిందో ఫార్మాస్యూటికల్స్, హెటేరో డ్రగ్స్, నవత రోడ్ ట్రాన్స్పోర్ట్స్, ఎంఎస్ఎన్ ల్యాబరేటరీస్, మోహన్ స్పింటెక్స్ మొదలగు 11 సంస్థలు పాల్గొంటాయని తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఆసక్తి గల 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, ఇంజనీరింగ్ డిగ్రీతో పాటు ఏదైనా డిగ్రీ పాసైన, 18 నుండి 30 సం.ల వయసు గల యువతీ యువకులు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఏపిఎస్ఎస్డిసి.ఇన్ అనే వెబ్ సైట్ నందు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఎంపికైన అభ్యర్థులు విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, అనకాపల్లి, పాడేరు, అరకు, నర్సీపట్నం, గాజువాక, తుని, విజయవాడ, హైదరాబాద్ ప్రాంతాలలో పని చేయాల్సి ఉంటుందని, వారి అర్హతలు, ఎంపికైన సంస్థ ఆధారంగా రూ.10,000 నుండి రూ. 20,000ల వరకు జీతం లభిస్తుందని కలెక్టర్ వివరించారు. జాబ్ మేళాకు హాజరయ్యేవారు వారి దరఖాస్తు, విద్యార్హతల జిరాక్స్ ప్రతులు, ఆధార్, పాన్ కార్డు, పాస్పోర్ట్ సైజు ఫోటో తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు. ఈ కరపత్రాల ఆవిష్కరణలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి డా.పి.రోహిణి, ఆ సంస్థ సిబ్బంది గంగాజీ, పవన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ నిర్మాణం పనులకు శంకుస్థాపన



గొలుగొండ, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త

వృద్ధాప్యంలో కన్నకొడుకు వదిలేస్తే అక్కున చేర్చుకుని ఉండడానికి షెడ్డు నిర్మాణం చేస్తానని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ హామీ ఇచ్చారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రూ.40 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. యర్రవరం గ్రామంలో పలువురుకు నర్సీపట్నం ఎమ్మెల్యే ఆదర్శంగా నిలిచారు. సీఎం జగన్ పాలన దేశానికే ఆదర్శనీయమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. మండలం పరిధిలో గల యర్రవరం గ్రామపంచాయితీ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు ఏ విధంగా అందుతున్నాయని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా గ్రామంలో వృద్ధమహిళ ఎమ్మెల్యే గణేష్ను అయ్యా ఉండడానికి నివాసం ఏర్పాటు చేపట్టాలని కొరగా వెంటనే స్పందించిన ఆయన ఎమ్మెల్యే గణేష్ తమ సొంత డబ్బులతో కొద్ది రోజులు ఉండడానికి షెడ్ నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం చీడిగుమ్మల గ్రామంలో వాటర్ ప్లాంట్ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గజ్జెల మణి కుమారి, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, వైసిపి మండలాధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ వరలక్ష్మి, పలువురు సర్పంచ్లు, ఎంపిటిసిలు, వైస్ ఎంపిపిలు సుర్ల బాబ్జి, నాగమణి, వైసిపి నాయకులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీఎం కృషి అభినందనీయం : పిఎసిఎస్ చైర్మన్

జి.మాడుగుల, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త



వైఎస్సార్ కళ్యాణమస్తు, షాది తోఫా కార్యక్రమంతో 98.55 శాతం మ్యానిఫెస్టోలో హామీలు అమలు చేయడం జరిగిందని జి.మాడుగుల పిఎసిఎస్ చైర్మన్ మత్స్యకొండం నాయుడు అన్నారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పిలుపు మేరకు జి.మాడుగుల మండల కేంద్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం జి.మాడుగుల పిఎసిఎస్ చైర్మన్ మత్స్యకొండం నాయుడు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాలతో పాటు వికలాంగులు, భవన నిర్మాణ కార్మిక కుటుంబాలకు చెందిన ఆడపిల్లలు వివాహం సం దర్భంగా వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాల ద్వారా ఆర్థిక సహాయం అంద జేసే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. అనంతరం జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ నాగూర్బాబు మాట్లాడుతూ సీఎం ఇప్పటివరకూ ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి విశేష కృషి చేశారని వారికి మేము రుణపడి ఉంటామని అన్నారు. వైస్ ఎంపీపీ పికె సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మత్స్యరాస గాయత్రి, విజయ్కుమార్, సర్పంచ్ కిముడు రాంబాబు, యువజన అధ్యక్షులు లంకెల కళ్యాణం, పాంగి చిట్టిబాబు, వార్డు నెంబర్ మణి, ముస్లిం సోదరులు కార్యకర్తలు నాయకులు ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## కెకె.రాజుని కలిసిన ముస్లిం పెద్దలు

మాధవధార, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త



ఇటీవల నిర్వహించిన మస్జీద్ -ఈ - అల్ ఖాదిర్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యులు విశాఖ ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె.రాజును ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ మేరకు మస్జీద్ అభివృద్ధికి సహకరించాలని కెకె. రాజును కోరారు. కార్యక్రమంలో భాగంగా కెకె.రాజును శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛాలు అందజేశారు. కెకె.రాజును కలిసిన వారిలో మస్జిద్ కమిటీ అధ్యక్షులు గౌస్, కార్యదర్శులు సుభాన్, బాబా, మహమ్మద్ గౌస్తో పాటుగా అహ్మద్ భాషా తదితరులు ఉన్నారు.

## విలువలతో కూడినది వైఎస్సార్ కళ్యాణమస్తు పథకం

చింతపల్లి(నర్సీపట్నం) సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త



వైఎస్ఆర్ కళ్యాణమస్తు వచ్చే నెల 1న, అమల్లోకి వచ్చే వైఎస్సార్ కళ్యాణమస్తు ఈ పథకం విలువలతో కూడుకున్నదని స్థానిక వైఎస్ఆర్ పార్టీ నాయకులు అభిప్రాయపడ్డారు. సోమవారం పాత బస్ స్టాండ్ కూడలిలో వైఎస్ రాజశేఖర్ విగ్రహానికి, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జల్లి హలియారాణి, ఎంపీపీ వంతల బాబురావు, జెడ్పిటిసి పోతురాజు బాలయ్య, కోప్షన్ సభ్యులు ఎస్కె నాజరవల్లి (బిబిసి బాబు), ఎంపిటిసి చిందడ జయ లక్ష్మి, అరకు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, ఆపార్టీ మండల అధ్యక్షులు మోరి రవి, జిల్లా కార్యదర్శి గుణబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతాడ అప్పారావు, మైనార్టీ మండల అధ్యక్షులు పెద నాగూర్, స్వచ్ఛభారత్ డైరెక్టర్ మీరా మైనార్టీ పెద్దలు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

చింతపల్లి (నర్సీపట్నం) సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త



పిన్న వయసులో గుండె పోటుతో మరణించి, కుటుంబానికి పెద్ద దిక్కు లేకపోవడం చాలా బాధాకరమని అల్లూరి యువ గిరిజన సేవ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.మల్లేష్, పి.సన్యాసి రావులు అన్నారు. స్థానిక గిరిజన సహకార సంస్థ హెచ్పిసిఎల్ గ్యాస్ గోడౌన్లో డెలివరీ బాయ్గా పనిచేయుచున్న కిలో రాంబాబు ఇటీవల గుండె పోటుతో మరణించాడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతపల్లి పంచాయితీలోని కొత్తవీధికి చెందిన రాంబాబు మరణించిన విషయం తోటి గ్యాస్ డెలివరీ బాయ్ జాన్ ద్వారా తెలుసుకున్నామన్నారు. మృతుని భార్య, ముగ్గురు పిల్లలు అనాధలయ్యారన్నారు. దీంతో తమ సంఘం తరపున మృతుని కుటుంబానికి గిరిజన వసతి గృహ వార్డెన్లు, ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు సహకారంతో రూ.30 వేలు నగదు, రూ.4 వేలు విలువ చేసే దుస్తులు, నిత్యావసర సరుకులు అందించామన్నారు. ఇంత మంచి కార్యక్రమం చేయడానికి ప్రధాన కారణం మంచి మనసున్న దాతల వల్ల సాధ్యం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిగ్రీ కళాశాల వార్డెన్ జి తిరుపతి బాబు, ఉపాధ్యాయులు కృష్ణ, నారాయణరావు, పి లక్ష్మణరావు, సేవా సంఘం సభ్యులు బి రాంబాబు, ఎం రాజు,గిరిజన సహకార సంస్థ సిబ్బంది జాన్, శీను, భాస్కర్, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## అంకం రెడ్డి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నర్సీపట్నం, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త

వైఎస్ఆర్ సీపీ నేత అంకంరెడ్డి జమీల్ కుటుంబాన్ని రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మాత్యులు ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, నర్సీపట్నం శాసనసభ్యులు ఉమా శంకర్ గణేష్ జమీల్ కుటుంబన్ని పరామర్శించారు. జమీల్ మృతి పార్టీకి, ప్రాంతానికి తీరని లోటని అన్నారు. కుటుంబాన్ని పార్టీ తరపున అన్ని విధాల ఆదుకుంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మండల సభ్యులు డివి సూర్యనారాయణరాజు జెడ్పిటిసి సభ్యులు కాపారపు అప్పలనరస స్థానిక సర్పంచ్ గొలగాన్ని రాని వైస్ ఎంపీపీలు మైనింగ్ గోపి, పైల సునీల్, వివిధ గ్రామాల ఎంపిటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

## పాడేరు శ్రీమోదకొండమ్మ అమ్మవారి హుండీ లెక్కింపు



పాడేరు,సెప్టెంబర్ 12,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారికి భక్తులు హుండీలో వేసిక కానులను ఆలయ కమిటీ చైర్‌పర్సన్, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి సూచలను మేరకు సోమవారం హుండీ లెక్కింపు కార్యక్రమం ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు,ఆలయ కమిటీ ప్రతినిధి,ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు ఆధ్వర్యంలో ఆలయంలో హుండీలు లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు,వేంగడ బలరాంమజ్జి,బాబూరావు,ధర్మారావు తదితరులు హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లోచలిపుట్టులో భారీ అన్నసమారాధన

### వేలాది మందిగా తరలివచ్చిన ప్రజలు



పాడేరు,సెప్టెంబర్ 12,ప్రభాతవార్త

పాడేరు పట్టణం లోచలిపుట్టులో నిర్వహిస్తున్న వినాయక మహోత్సవాల్లో భాగంగా సోమవారం లోచలిపుట్టు వీధిలో భారీ అన్నసమ రాధన కార్యక్రమం ఉత్సవ కమిటీ నిర్వహించారు.ఈ భారీ అన్నసమరాధన కార్యక్రమానికి ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు,పాడేరు సర ్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి,గ్రామ పెద్ద కొట్టగుల్లి సుబ్బారావు హాజరై అన్నసమరాధన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేసారు.స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించడానికి పాడేరు పట్టణంలో ఉన్న వేలాది మంది హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ అన్నసమరాధలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు కొట్టగుల్లి సుబ్బారావు, కొట్టగుల్లి చిట్టినాయుడు, అడపా చిట్టినాయుడు,కొట్టగుల్లి అప్పారావు నాయుడు,,కొట్టగుల్లి కొండాజీ,జనపరెడ్డి రమేష్,కె.కోటి,కె.ఈశ్వర్,కె.సాయి,కె.రమణ,రవి,పాంగి చిన్నబ్బాయి,పి.హరి,పెటేలి సుబ్బు,భాగ్యారావు,శెట్టి చైతన్య,శివ,నాగేష్,నవీప్ గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు మేజర్ పంచాయితీ అభివృద్ధికి అందరూ కృషి చేయాలి

### సర్వసభ్య సమావేశంలో పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి



పాడేరు,సెప్టెంబర్ 12,ప్రభాతవార్త

పాడేరు మేజర్ పంచాయితీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శపంచాయితీగా తీర్చిదిద్దటానికి అందరూ కృషిచేయాలని పాడేరుమేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి పిలుపు నిచ్చారు. సోమవారం పాడేరు పంచాయితీ కార్యాలయంలో పంచాయితీ సర్వసభ్య సమావేశం సర్పంచ్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ ఉషారాణి మాట్లాడుతూ పంచాయితీ అభివృద్ధికి అందరూ కృషి చేయాలన్నారు.వీధుల్లో పారిశుధ్యంలోపించకుండా వీధులను సభ్యులు పపర్యవేక్షిస్తుండాలని సర్పంచ్ సూచించారు.పంచాయితీ అభివృద్ధికి చేపట్టవలసిన పనులపై పలు సూచనలు చేయాలన్నారు. పంచాయితీ అబివృద్దే ద్యేంగా అందరూ కృషిచేయాలని సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో పంచాయితీ కార్యదర్శి కృష్ణారావు,ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు, పంచాయితీ పెద్ద కొట్టగుల్లి సుబ్బారావు,పాడేరు వైస్ ఎంపిపి గంగపూజారి శివకుమార్,వార్డు మెంబర్లు బుద్ద జ్యోతి కిరణ్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మోసపూరిత రుణయాప్‌ల ద్వారా రుణాలు తీసుకోవద్దు : డిఎస్పీ శ్రీనువాసరావు



పరవాడ, సెప్టెంబర్12, ప్రభాతవార్త

ప్రజలు మోసపూరిత రుణ యప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని పరవాడ డిఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్ధానిక విలేఖర్లుతో డిఎస్పీ మాట్లాడుతు తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తామనే నిర్వాహకుల మాటలు నమ్మవద్దని ప్రజలను కోరుతున్నానని అన్నారు. ఇటీవల తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తామంటు పలు మోసపూరిత రుణ యాప్‌లు సెల్‌ఫోన్‌లో వస్తున్నాయని వీటిని నమ్మి ప్రజలు వాటిని సెల్‌లో డవున్‌లోడ్ చేసుకుంటే వాటి వలన వారి యొక్క వ్యక్తిగత సమాచారం వారికి చేరుతుందని అన్నారు.తరువాత వారు మీ ఫోటోస్, వీడియోలును హ్యాక్ చేసి మిమ్మల్ని వేధిస్తారని అన్నారు.లోన్ యాప్పు అన్ని నాన్ బ్యాంకింగ్ ఫైనాని ్షయల్ సంస్థల క్రింతకు వస్తాయని వీటికి ఆర్‌బిఐ ఎటు వంటి భాద్యత వహించదని అన్నారు.లోన్ యాప్, సైబర్ మోసాలపై పోలీస్ స్టేషన్‌ల వారిగా అధికారులకు , సిబ్బందికి సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించెందుకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు.ఇటీవల కాలంలో ఆన్‌లైన్ మోసాలు పెరిగిపోయిన నేపథ్యంలో ఈ మోస పూరిత రుణ యాప్‌ల పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలని కోరుతున్నామని అన్నారు.లోన్ యాప్పు కారణంగా అనేక దారుణాలకు కూడా కారణమవుతు న్నాయని అన్నారు.రుణాలు ఇచ్చె యాప్‌ల ప్రతినిధులు ఎవరైనా అసభ్యకరంగా మాట్లాడి , వేధింపులకు భెదిరింపులకు పాల్పడితే ఎటువంటి అపోహాలకు పొల్పడకుండా ధైర్యంగా , వ్యవహారించి తక్షణమే సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరుతున్నామని అన్నారు. ప్రజలు ముఖ్యంగా చదువుకున్న యువత మహిళలు ఈ ఆన్‌లైన్ ఫేస్ లోన్ యాప్‌ల పట్ల ఆకర్షితులు కాకుండా అప్రమత్తంగా ఉండాలని ఒక వేళ అనుకోకుండా యాప్ డైన్ లోడ్ చేసిన మీ యొక్క కాంటాక్ట్స్, మీడియా గ్యాలరీ కెమెరాలు సంభందించి ఎటువంటి అనుమతులు ఆ యాప్‌కు ఇవ్వ వద్దని అన్నారు. రుణాలు తీసుకునే విషయంలో బ్యాంకులను,ప్రముఖ ఫైనాన్సింగ్ సంస్థల్ని ఆశ్రయించాలని కోరుతున్నామని అన్నారు.ఈ సమావేశంలో డిఎస్పీతో పాటు స్థానిక సిఐ ఈశ్వరరావు, ఎస్ఐ తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికులచే భారీ అన్నసమారాధన



చోడవరం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త

చోడవరం నియోజకవర్గం చోడవరం టౌన్‌లో గల బోళ్లపేట పోలీస్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన గణపతి మండపం దగ్గర ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధాన కార్యక్రమంలో జనసైనికుల ఆహ్వానం మేరకు జనసేన పార్టీ నియోజకవర్గం నాయకులు సిరిపురపు రమేష్ హాజరయ్యి రూ.10వేల విరాళం అందించారు.

## విచారణ జరిపించండి : తహశీల్దార్‌కు టీడీపీ వినతి



నక్కపల్లి,సెప్టెంబర్12,ప్రభాతవార్త

ఏపీ ఐఐసి భూ సేకరణలో భాగంగా భూమి ఒకరిదైతే మరొకరికి పరిహారం దక్కిందని, తక్షణమే విచారణ జరిపించి పరిహారం అందజేయాలని కోరుతూ, నిర్వాసితులతో కలసి టీడీపీ నాయకులు తహశీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రికి వినతిపత్రం అందజేశారు. మండలంలోని తమ్మయ్యపేట గ్రామానికి చెందిన రోళ్ళ గోవిందు, నారాయుడు, మంత్రి గోవిందులకు చెందిన వేంపాడు గ్రామ రెవెన్యూ సర్వేలో 389లో ఉన్న 4.45 ఎకరాల భూమికి నష్టపరిహారం ఇప్పించాలని, మొత్తం 8.90 ఎకరాల భూమి కలదని, చందనాద గ్రామానికి చెందిన కొంతమంది వారికి సగం భూమి పంచుకోవడం జరిగిందని, ఈ భూమిని ఏపీ ఐఐసి తీసుకున్నారని, ఈభూమికి సంబంధించిన అన్ని ఆధారాలు ఉన్నాయని, భూమిమీద కూడావేమే ఉన్నామని, కానీ రెవెన్యూ అధికారులు నష్ట పరిహారం మాత్రం భూమితో సంబంధం లేని వారికి చెల్లించారని, తక్షణమే పూర్తి స్థాయిలో విచారణ చేసి న్యాయం చేయాలని టీడీపీ నాయకులు తహశీల్దార్‌ను కోరారు. న్యాయం జరగకపోతే ఉద్యమించడం తప్పదని మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ జెడ్పిటీసి కొప్పిశెట్టి కొండబాబు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన రమణ, తహశీల్దార్‌కు విన్నవించుకున్నారు. వీరితో పాటు టీడీపీ నాయకులు కొప్పిశెట్టి జగదీష్, దొరబాబు, వాసు, చందనాడకు చెందిన పలువురు నాయకులు ఉన్నారు.

## అమృతమహోత్సవంలో అరకు ఎంపి గొడ్డేటిమాధవి

కొయ్యూరు, సెప్టెంబర్12, ప్రభాతవార్త

75వ ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా సోమవారం గుజరాత్‌రాష్ట్రం అహ్మదాబాద్ నగరంలో బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో జరిగిన భారతదేశం ప్రపంచశాంతికి నాంది గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమంలో అరకుఎంపి గొడ్డేటిమాధవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అయితే కార్యక్రమానికి హాజరైన అరకుఎంపి మాధవికి నిర్వాహకులు వారిసాంప్రదాయ ప్రకారం ధరింపచేయడం జరిగింది.

## సచివాలయం తనిఖీ - సంతృప్తి



నక్కపల్లి, సెప్టెంబర్12,ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు సచివాలయాన్ని ఎండిఓ దెందుకూరి సీతారామరాజు సోమవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ప్రధానంగా స్పందన ఫిర్యాదులు, చేయూత నమోదు, సచివాలయ సేవలపై క్షుణ్ణంగా పరిశీలించారు. సచివాలయ సేవలు అందించే విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉండకూడదని, ప్రతీ ఒక్కరూ బాధ్యతగా ఉండాలని సూచించారు. స్పందనలో వచ్చిన ఫిర్యాదులుపై తక్షణమే స్పందించాలని, పూర్తిస్థాయిలో విచారణ చేయాలని కార్యదర్శి ఎం. శ్రీనివాసరావుకు సూచించారు. రికార్డులు, సచివాలయ పనితీరును పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈఓపిఆర్ఆర్‌డి వెంకట నారాయణ ఉన్నారు.

## పనులు పరిశీలన - ర్యాలీ



నక్కపల్లి, సెప్టెంబర్12,ప్రభాతవార్త:

మండలంలోని నెల్లిపూడి పలు అభివృద్ధి పనులను ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఈఓపిఆర్ఆర్‌డి వెంకట నారాయణ పరిశీలించారు. ముందుగా రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించిన ఆయన అక్కడ జరుగుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు పూర్తిస్థాయిలో సేవలందించాలని సూచించారు. అనంతరం తడి, పొడి చెత్తను నిల్వచేసే సంపద తయారీ కేంద్రాలను పరిశీలించారు. కార్యదర్శి బాబూరావును గ్రామాల్లో జరుగుతున్న పలు అభివృద్ధి విషయాలపై, అమలు చేసే విధానాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం సర్పంచ్ కొలుకులూరి సురేష్ వర్మ ఆధ్వర్యంలో జగనన్న స్వచ్ఛ సంకల్ప అవగాహణ ర్యాలీని గ్రామంలో నిర్వహించారు. ఎక్కడా కూడా చెత్తనిల్వ ఉండటానికి వీల్లేదని, ఆరోగ్యవంతమైన గ్రామంగా ఉండాలని సూచించారు. వారితో పాటు విఆర్వో వసంతరావు, కార్యదర్శి ఎం.శ్రీను, గొల్లపల్లి వెంకటేశ్వర్రావు తదితరులు ఉన్నారు.

## న్యాయం చేయండి - తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన



నక్కపల్లి, సెప్టెంబర్12,ప్రభాతవార్త

మండలంలోని బుచ్చిరాజుపేట శివారు నల్లమట్టిపాలెం గ్రామానికి చెందిన దళితుల భూములను కొంతమంది అన్యాక్రాంతం చేశారని, రికార్డుల్లో మార్పులు చేశారని, తక్షణమే వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరుతూ, కుల వివక్షత పోరాటి ఆధ్వర్యంలో తహశీల్దార్‌కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళనచేపట్టారు. సంఘ అధ్యక్షులు ఎం.సుబ్బన్న, సి.ఐ.టి.యు జిల్లా నాయకులు ఎం. అప్పలరాజు, మండల కార్యదర్శి రాజేష్, రైతు సంఘం నాయకులు ఎం.సత్యనారాయణ, కె.వి.పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కూరపాటి అప్పారావులు వీరిపై చర్య తీసుకోవాలని, ఆక్రమణ దారులను తొలగించాలని, దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దళితులు చేస్తున్న ఆందోళన పట్ల టీడీపీ మండల శాఖా అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా మాజీ జెడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు, వైబోయిన వెంకటరమణ, ప్రగఢవీర్రాజులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. న్యాయం జరిగేంత వరకు మీపక్షాన ఉంటామని హామీ ఇచ్చారు.



మండలంలోని జూనియర్ కళాశాల అధ్యాపక బృందం, పాయకరావుపేట శాసన సభ్యులు గొల్లబాబూరావును సోమవారం అడ్డురోడ్డులోని తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కళాశాల అభివృద్ధికి సహకరించాలని ప్రిన్సిపాల్ శైలజా కోరిన దృశ్యం.
(నక్కపల్లి - ప్రభాతవార్త )

## కళాశాల అభివృద్ధికి సహకరిస్తాం



నక్కపల్లి, సెప్టెంబర్12,ప్రభాతవార్త:

జూనియర్ కళాశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సకరిస్తామని రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ హామీ ఇచ్చారు. సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ కె.శైలజా ఆధ్వర్యంలో కళాశాల అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాడు-నేడు ద్వారా మంజూరైన 90లక్షల రూపాయల పనులకు సంబంధించి ఏవిధంగా నిర్మాణాలు చేపట్టాలి అనేదానిపై వీసం రామకృష్ణ, పలు సూచనలు చేశారు. ప్రధానంగా కళాశాల భవనాలకు సంబంధించిన మరమ్మత్తులు, మరుగుదొడ్లు పునః నిర్మాణం, ఫర్నీచర్ వీటిపై చర్చిస్తూ, సైకిల్ స్టాండ్, వాటర్‌ప్లాంట్, తరగతి గదుల్లో ఫ్యాన్లు, లైటింగ్ ఏర్పాటు చేసే విషయంపై చర్చించి ఆ పనులు చేపట్టేందుకు నిర్ణయంచారు. అనంతరం కళాశాల ప్రాంగణమంతా అధ్యాపక బృందంతో వీసం పరిశీలించి నిర్మాణాల విషయమై చర్చించారు. కళాశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని చెప్పారు. ఆయనతోపాటు కళాశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ అల్లాడ కొండబాబు, చందనాడ సర్పంచ్ భార్గవ్, అధ్యాపకులు పి.చంద్రశేఖర్, డాక్టర్ వై. భీమసేన, వి.అప్పారావులు ఉన్నారు.

## న్యాయంపూడిలో భూములు రీసర్వే ప్రారంభం



నక్కపల్లి, సెప్టెంబర్12,ప్రభాతవార్త:

మండలంలోని న్యాయంపూడి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే ప్రక్రియకు సంబంధించిన సర్వే పనులు న్యాయంపూడిలో ప్రారంభించారు. తహశీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రి ఆధ్వర్యంలో సర్పంచ్ రెడ్డి వరహాలు, ఎంపిటిసి ఆకేటి గోవిందరావులు లాంచనంగా పూజా కార్యక్రమాలు అనంతరం ప్రారం భించారు. సచివాలయంలో సోమవార నిర్వహించిన రైతు అవగాహణ సదసు స్లో మీ భూమికి మా హామీ అంటూ సమగ్ర భూ సర్వేకు సంబంధించి అవగాహణ కల్పించారు. ఆర్.ఐ శ్రీపాదప్రసాద్, విఆర్వోలు, సర్వేయర్‌ల బృందం ఉన్నారు.

## వి.ఎస్.ఎస్, మత్స్యకార సొసైటీకి ఎన్నికలు జరపండి

నక్కపల్లి, సెప్టెంబర్12,ప్రభాతవార్త:

మండలంలోని చినతీనార్ల వన సంరక్షణకు సంబంధించి, మత్స్యకార సొసైటీకి సంబంధించి తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని ఆగ్రామానికి చెందిన చొక్కా నూకరాజు, గ్రామ సర్పంచ్ ఎరిపల్లి ముసలయ్య, మాజీ సర్పంచ్ ఎరిపల్లి శ్రీనివాసరావు, దేవుడు, పొట్టి నూకయ్య, బంగారయ్య తదితరులు జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. స్పందనలో భాగంగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవిసుభాష్‌కు విడివిడిగా వినతిపత్రం అందజేశారు. చినతీనార్ల వన సంరక్షణ సమితికి ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల ప్రస్తుతం ఉన్న కె.కొర్లయ్య ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ఫారెస్ట్ భూములను అన్యాక్రాంతం చేస్తున్నారని, వి.ఎస్.ఎస్‌కు సంబంధించిన ఆస్తులు దుర్వినియోగం అవుతున్నాయని,తక్షణమే ఎన్నికలు జరిపించాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. అదే విధంగా మత్స్యకార సొసైటీ ఎన్నికలు ఐదు సంవత్సరాలు అవుతున్నా నేటికీ నిర్వహించలేదని, తక్షణమే ఎన్నికలు జరిపించాలని కలెక్టర్‌ను కోరారు. సొసైటీకి సంబంధించిన ఆస్తులు దుర్వినియోగం చేస్తున్నారని, సొసైటీ అధ్యక్షులుగా ఉన్న జి.దేముడు నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని రికార్డులు కూడా నేటికీ అప్పజెప్పలేదని, తక్షణమే ఎన్నికలు జరిపించి, మత్స్యకార ఆస్తులను జరిపించాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు.

## అరకు ఎంపి మాధవి ప్రత్యేక చొరవతో అదనపు తరగతి భవనాలకు శంకుస్థాపన

కొయ్యూరు, సెప్టెంబర్12, ప్రభాతవార్త

మండలంలోని వెలగలపాలెంపంచాయితీ, కిత్తాబుగ్రామంలో అరకుఎంపి గొడ్డేటిమాధవి చొరవతో నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా సోమవారం అదనపుతరగతి భవనాల నిర్మాణాలకుగాను స్థానికనేతలు శంఖుస్థాపన చేసారు. ఈ సంధర్భంగా అరకుఎంపి మాధవి భర్త, నేనుసైతం ఫౌండేషన్ వ్యవస్థాపకులు కె.శివప్రసాద్ మాట్లాడుతూ-గ్రామంలో గతంలో పర్యటించిన ఎంపిమాధవి గ్రామంలో అదనపుతరగతి భవనాల నిర్మాణాలకుగాను హామీ ఇవ్వడం జరిగిందని, నేటితో ఆ హామీ నెరవేరిందన్నారు. కాగా ఎడతెరిపిలేని వర్షంలో సాగిన ఈ శంఖుస్థాపన కార్యక్రమంలో శివప్రసాద్‌తోపాటు శరభన్నపాలెం ఎంపిటిసి లోకులసోమగాంధీ, వెలగలపాలెం సర్పంచ: ఇరవాడ రత్నకుమారి తదితరులు పాల్గొని, ప్రజాసమస్యలను ఆరాతీసి వాటిని ఎంపిమాధవి దృష్టికాఇ తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తామని హామీఇచ్చారు.

## కాలువ నిర్మాణంకు శంకుస్థాపన



అగనంపూడి, సెప్టెంబర్12, ప్రభాతవార్త

జీవియంసి85వ వార్డులో పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు కల్పన దిశగా పలు అభివృద్ది పనులు చేపడుతున్నామని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు.సోమవారం 85 వార్డులో 19.91 లక్షల రూపాయలనిధులతో నిరిస్తున్న కాలువకు వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మితో కలసి ఎమ్మెల్యే నాగిరెడ్డి శంఖుస్థాపన చేసారు.ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు ఇల్లపు ప్రసాద్,యలమంచిలి అప్పారావు,దాము రోతు అప్పలరాజు,బొబ్బరి అర్జునరావు,నక్క రమణబాబు,ఇల్లపు వాసు,నీలం సన్యాసిరావు,గొల్లవిల్లి పైడిరాజు,దానబాల చిన అప్పలనాయుడు,దాసరి సత్యవేణి,గెద్దాడ అప్పలరాజు,పెద్ది రెడ్డి హరీష్,కరణం శ్రీను, జీవియంసి ఏఇ ప్రసాద్‌బాబు,వర్కుఇన్‌స్పెక్టర్ సురేష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణమస్తు పథకం పేదోళ్లకు గొప్ప సహాయం

గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో వైఎస్సార్ ప్రభుత్వం కళ్యాణమస్తు వైఎస్సార్ షాదీ తోఫా పథకాలు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటోకు పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం వైసీపీ మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ మాట్లాడుతూ కళ్యాణమస్తు షాది తోఫా అనే పథకాలు పేదవారికి ఎంతో ఉపయోగ పడుతుందని ఇటువంటి అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న జగన్మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలుగ మేమంతా రుణపడి ఉంటామని అన్నారు. గూడెంకొత్తవీధి ఎంపీపీ బోయిన కుమారి, సర్పంచులు, ఎంపీటీసీలు, వైస్ ఎంపీపీలు, కో ఆప్షన్ మెంబర్, వైసిపి మండల నాయకులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిలో పొంచి ఉన్న భారీ ప్రమాదం

### తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్న వాహన చోదకులు

గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలంలో ఆర్వి నగర్ ప్రధాన రహదారిలో బ్రిడ్జి ఇరువైపులా పెద్ద పెద్ద రంధ్రాలు ఏర్పడి ఘోర ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. వాతావరణంలో మార్పుల కారణంగా ప్రస్తుత సీజన్లో అధిక వర్షాలు కురుస్తుండడంతో బ్రిడ్జి మార్గం క్రింద వస్తున్న కాలువ వల్ల ఒకవైపు మట్టి కొట్టుకుపోయి శిధిల వ్యవస్థకు చేరుకుంది. ప్రస్తుతం పగుళ్లతో దర్శనమిస్తుంది. ఎప్పుడు రంధ్రం ఏర్పడి రోడ్డు కూలిపోతుందేమోనని వాహన చోదకులు భయభ్రాంతులకు గురవుతున్నారు. కాబట్టి సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు తక్షణమే స్పందించి మరమ్మతులు చేయాలని లేకుంటే ప్రమాదం జరిగే అవకాశం ఉందని వాహన చోదకులు స్థానికులు కోరుతున్నారు.

## రాయితీపై రాజ్మా విత్తనాల పంపిణీ

గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలం రింతాడ పంచాయితీ రైతు భరోసా కేంద్రం వద్ద జీకే వీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ రైతులకు రాజ్మా విత్తనాలను పంపిణీ చేశారు. అనంతరం సిఐ అశోక్ కుమార్ మాట్లాడుతూ గంజాయి పంటకు ప్రత్యామ్నాయ పంటగా రాజ్మా విత్తనాలు ప్రభుత్వం పంపిణీ చేయడం జరుగుతుందని దీనిని రైతులందరూ సద్వినియోగం చేసుకొని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా వ్యవసాయం వైపు మొగ్గుచూపి లాభాలు అర్జించే ప్రయత్నాలు చేయాలని అన్నారు. ప్రభుత్వం సకాలంలో లబ్ధిదారులైన అందరికీ విత్తనాలు పంపిణీ చేయడంలో ముందుందని దీనిని రైతులందరూ గమనించాలని కోరారు. స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, జీకేవీధి సబ్ ఇన్‌స్పెక్టర్ అప్పలసూరి, ఎంపిటీసీలు అగ్రికల్చర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## పేదవాడికి న్యాయం- కాంగ్రెస్‌తోనే సాధ్యం

### జిల్లా అధ్యక్షులు వంతల సుబ్బారావు

గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో సోమవారం నాడు పార్టీ శ్రేణులతో భారీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రతీ పేదవాడికి మేలు జరుగుతుందని అల్లూరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంతల సుబ్బారావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీ చేపట్టిన జోడో పాదయాత్రకు సంఘీభావంగా సోమవారం రింతాడ నుంచి జీకేవీధి వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం పెరిగిన నిత్యావసర, పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా జికెవిధిలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గిరిజన ప్రాంతం అభివృద్ధి జరిగిందని తరువాత వచ్చిన తెదేపా, వైకాపా గిరిజనులకు ప్రత్యేకంగా చేసిందేమీ లేదన్నారు. ప్రణాళికమైన శాశ్వత అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు. కాంగెస్ ప్రభుత్వ హయాంలో కంటే ప్రస్తుతం పదిరెట్లు నిత్యావసర ధరలు పెరిగిపోయాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బలోపేతానికి కార్యకర్తలు అందరూ కృషి చేయాలని రాబోయే ఎన్నికలలో విజయకేతనం ఎగుర వేయాలని కోరారు. అనంతరం నూతనంగా కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షుడిగా సుబ్బారావు, కార్యదర్శి సాగిన విరన్నపడాల్, జీకేవీధి మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు కోన ఎల్లారావు ని మండల పార్టీ సన్మానించారు. అరకు పార్లమెంట్ అధ్యక్షులు వంతల గోపీనాథ్, జీకేవీధి మండల అధ్యక్షులు, కిల్లో చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ కంకిపాటి వీరన్నపడాల్, చింతపల్లి మండల అధ్యక్షులు లకే వెంకటరమణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రీమల రాజేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు కొర్ర సూరిబాబు, అన్ని మండలాల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఫేక్ లోన్ యాప్ల జోలికి వెళ్లి చిక్కుల్లో పడవద్దు

నర్సీపట్నం,సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



ఫేక్ లోన్ యాప్ల జోలికి వెళ్లి చిక్కుల్లో పడవద్దని డి.ఎస్.పి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్లో ఫేక్ లోన్ యాప్‌లు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ రూపొందించిన వాళ్ళ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 139 వరకు ఫేక్ లోన్ యాపులను పోలీస్ శాఖ గుర్తించిందన్నారు. రుణ మంజూరు ఆశగా చూపించి ఫేక్ లోన్ యాప్ నిర్వాహకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. మీ మొబైల్ కొచ్చే లోన్ యాప్ డౌన్లోడ్ చేసుకోవద్దని సూచించారు. ఒక్కసారి మీరు లోన్ యాప్‌లో కాంటాక్ట్ అయితే తీసుకున్న లోనుకు పది రెట్లు అధికంగా వసూలు చేస్తున్నారన్నారు. ఇకపై లోన్ యాప్‌దారుల బెదిరింపులకు పాల్పడితే సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదులు చేసేందుకు పోలీస్ శాఖ అందుబాటులోకి తీసుకువచ్చిన 1930 మొబైల్ నెంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ప్రైవేట్ లోన్ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు ట్రాఫిక్ రూల్స్ విధిగా పాటించాలన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేయ డంతో పాటు వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మందు గుండు తయారీకి ఎలాంటి అనుమతులు లేవని మందు గుండు సామగ్రిని ఎవరు నిలవ ఉంచిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగలో ఉత్సవాల సందర్భాల్లో బాణాసంచా కాల్చాలంటే తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సిఐ గణేష్ ఎస్సైలు గోవిందరావు ధనుంజయ నాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

వార్త ప్రభావం





నిబంధనలు ప్రకారమే రెస్టారెంట్‌లు నిర్వహించాలని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి వేణుగోపాల్ అన్నారు. మండల కేంద్రంలో ఇటీవల విలేజ్ స్పైసీ రెస్టారెంట్‌లో వచ్చిన నిల్వ, కల్తీ ఆహారం ఫిర్యాదులపై సోమవారం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి తనిఖీలు నిర్వహించారు. రెస్టారెంటఎలో విని యోగిస్తున్న పదార్థాలు, పాటిస్తున్న నియమ నిబంధనలపై క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం స్థానిక సర్పం చ్ సుభాష్ చంద్ర, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో రెస్టారెంట్ యజమాని వసంత కిషోర్‌ని ఫుడ్ సేఫ్టీ అధికారులు విచారణ నిర్వహించారు. లైసెన్స్‌ను పరిశీలించారు. యజమానికి రెస్టారెంట్ నిర్వహణపై పలు సూచనలు, నిబంధనలను తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ రెస్టారెంట్‌పై వచ్చిన ఆరోపణలపై ఇప్పటికే ఫుడ్‌ను పరీక్షల నిమిత్తం పంపించడం జరిగిందన్నారు. రిపోర్ట్స్ వచ్చేంతవరకు రెస్టారెంట్ నిర్వహణ జరిగేందుకు వీలు లేదని, ఫుడ్ విషయంలో ప్రతీ రెస్టారెంట్ నిర్వాహకులు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని, రెస్టారెంట్లు, హెూటల్స్‌లో ఫుడ్ విషయంలో ఎటువంటి నాణ్యత ప్రమాణాలు లోపించిన తక్షణమే తమకు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఎంపీడీవో ప్రభాకరం, ఎంపీపీ సీతమ్మ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, రెవెన్యూ అధికారులు, వర్తక సంఘం ప్రతినిధులు, అఖిల పక్ష నేతలు పాల్గొన్నారు.

## విశాఖ జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



భీమునిపట్నం, సెప్టెంబర్12 ప్రభాతవార్త

యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రాధిక, గోతి ఆదేశాల మేరకు విశాఖ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక జరిగినది. ఈ కమిటీలో జిల్లా అధ్యక్షులుగా తురగా సాయి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా టి.ఎస్.వి. ప్రసాదరావు, ట్రెజరర్‌గా వైకే ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా ఎం.సత్యనారాయణ, జాయింట్ సెక్రెటరీ (ఆర్గనైజేషన్) అడపాల శంకర్రావు, జాయింట్ సెక్రెటరీ (టెక్నికల్) బి.మోహన్ కుమార్ మెంబర్స్‌గా డి.స్వాతి డి.పుష్పలత, కే.సతీష్, ఎన్.వినయ్ కుమార్, ఎన్నికైనట్లు ప్రధాన కార్యదర్శి తెలియజేశారు. అధ్యక్షులు సాయి నాగేశ్వరావు మాట్లాడుతూ ఇది రాష్ట్ర యోగసన క్రీడ సమాఖ్య యువజన, క్రీడ మంత్రిత్వశాఖ ద్వారా గుర్తింపు పొందినదని తెలిపారు. ఈ కమిటీలో వివిధ యోగా అసోసియేషన్లకు సంబంధించిన సంస్థల విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ త్వరలో జిల్లా వేదికగా యోగాసనా స్పోర్ట్స్‌కు సంబంధించి వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామని వేదిక, తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలియజేశారు.

## రోడ్లపై ప్రవహిస్తున్న మురుగునీరు... ఇబ్బందులు పడుతున్న ప్రజలు

భీమునిపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గ పరిధిలో తగరపువలస సచివాలయం పరిధిలో గత రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకారణంగా ఎన్‌హెచ్-16కి ఆనుకొని ఉన్న ఇరువైపులా సర్వీసు రోడ్డు మొత్తం ప్రజలకు నరకప్రాయంగా మారిందని వంతెనకు ఇరువైపులా ఉన్న సర్వీసు రోడ్డులో కాలువలు ఉన్నప్పటికి పూడికలు తీయించకపోవడం వల్ల మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తుందని తెలిపారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మోకా ళ్లవరకు మురుగు నీరు చేరి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఈ నీటిని సంగివలస చెరువులోకి మళ్లించటానికి అవకాశం ఉన్నా సరే అధికారులు పట్టించుకోవడం లేదని సర్వీస్ రోడ్డుకు ఆను కుని నివసిస్తున్న పూరి గుడిసెలలోకి చేరడం వలన వారు రోగాల బారిన పడుతున్నారని ఇప్పట కైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నామని బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్పందనలో వినతిపత్రాన్ని సమర్పించడం జరిగిందని తెలి పారు. కురుమెళ్ల వెంకటేశ్వరరావు, పెదగాడ విజయమంగవేణి పి.చిన్నారావు సూర్యకిరణ్ పాల్గొన్నారు.

## అన్న సంతర్పణ



ఆనందపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గ పరిధి ఆనందపురం మండలం పెద్దిపాలెం గ్రామంలో వినాయక చవితిని పురస్కరించుకొని భారీగా అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు పాల్గొని అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు గుండు చిన్నబాబు ఐటిడిపి కోఆర్డినేటర్ మరుపల్లి సురేష్ బాబు ముదిలి చిన్నయ్య పాత్రుడు తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రెటరీ మరుపల్లి సాయి జ్ఞానేశ్వర్ లోకేష్ యోజన ఫౌండేషన్ కార్యదర్శి పి.సంతోష్ గుండు రోహిత్ బాలు తరుణ్ చందు రాము పాల్గొన్నారు.

## జీ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో శశి విజయభేరి

భీమునిపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



జీ అడ్వాన్స్‌డ్ -2022 పరీక్షా ఫలితాల్లో శశి విశాఖపట్నం క్యాంపస్‌కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారని శశి విద్యా సంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ తెలిపారు. వివిధ కేటగిరీల్లో వి.సాత్వికకు ఆలిండియాకా 674వ ర్యాంక్, కె.జ్ఞానేశ్వర్ ఆలిండియా 725వ ర్యాంకు, పి.కార్తికేయ వర్మ ఆలిండియా 893వ ర్యాంకు, కె.వెంకట జ్ఞానేశ్వర్ ఆలిండియా 1046వ ర్యాంకు, కె.మధుసూధనరావు, ఆలిండియా 1091వ ర్యాంకు, జి.సాయికృష్ణ ఆలిండియా 1318వ ర్యాంకు, ఎస్.విష్ణువర్ధన్ ఆలిండియా 2740వ ర్యాంకు ఎం ఎల్ఎస్ చంద్రగణేష్ ఆలిండియా 3568వ ర్యాంకు సాధించారని అన్నారు. జాతీయ స్థాయిలో తక్కువ మంది విద్యార్థులతో తమ విశాఖపట్నం క్యాంపస్ ఈ ఫలితాలను సాధించారని ప్రణాళికాబద్ధమైన కోచింగ్ వలనే ఇది సాధ్యపడిందని శశి విద్యాసంస్థల వైస్ చైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ అన్నారు. ఈ ర్యాంకర్లను కరస్పాండెంట్ మేకా క్రాంతి అభినందించారు.

## చిట్టివలస ఎస్పీఎంఎఫ్‌సీ జట్టుపై వైజాగ్ ఎస్ఆర్‌కెఎఫ్‌సి విజయం

### ప్రతి మండల కేంద్రంలో ఫుట్‌బాల్ మైదానం -తగరపువలసలో గేలరీతో మరో ఫుట్‌బాల్ గ్రౌండు -ఏలూరు ఎంపీ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కోటగిరి

భీమునిపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



ఫుట్‌బాల్ క్రీడను రాష్ట్ర స్థాయిలో అభివృద్ధి చేసే లక్ష్యంతో ప్రతీ మండల కేంద్రంలో ఒక ఫుట్‌బాల్ మైదానం కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఏలూరు పార్లమెంట్ సభ్యులు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కోటగిరి శ్రీధర్ చెప్పారు. గతవారం రోజులుగా చిట్టివలస ఫుట్‌బాల్ మైదానంలో జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి చిట్టివలస పోలమాంబ ఫుట్‌బాల్ క్లబ్ అధ్యక్షులు అక్కరమాని చినబాబు ఆధ్వర్యంలో జరుగుతున్న అక్కరమాని అప్పలనాయుడు స్మారక ఉత్తరాంధ్ర ఫుట్‌బాల్ ఆహ్వాన పోటీల ముగింపులో విజేతలకు ఆయన కప్పులు అందించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించేందుకు రెండు శాతం ఉద్యోగులు ఖచ్చితంగా అమలు చేయిస్తామన్నారు. జిల్లాలో ఫుట్‌బాల్‌కు మళ్ల పునర్ వైభవం సాధించేందుకు జిల్లాలో ముఖ్యంగా చిట్టివలసలో ఫుట్‌బాల్ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ అక్కరమాని చినబాబు ఫుట్‌బాల్ క్రీడపై ఎంతో అభిమానంతో ఫుట్‌బాల్ అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. చిట్టివలస ఫుట్‌బాల్ క్రీడాకారులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని ఆయన కోరారు. కడగిరి శ్రీధర్ కృషితో తప్పకుండా జిల్లాలో ఫుట్‌బాల్ అభివృద్ధి సాధిస్తుందన్నారు. జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు రాష్ట్ర ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మునిశ్రీనివాసరావు సివి రామ పందిరి శ్రీనివాసరావు అక్కరమాని రామునాయుడు, అక్కరమాని వెంకటరావు పాల్గొన్నారు. రసవత్తరంగా సాగిన ఫైనల్స్‌లో చిట్టివలస ఎస్పీఎంఎఫ్‌సీ జట్టుపై విశాఖపట్నం రెల్లి వీధి ఎస్ఆర్‌కెఎఫ్‌సీ జట్టు ఫినాల్టీ కిక్‌లలో రెండు గోల్స్‌తో విజయం సాధించింది. రెల్లి వీధి జట్టు గోల్ కీపర్ కె.అరవింద్ అద్భుత ఆటతో విజయం సాధించింది. రెల్లి వీధి జట్టు సారపల్లి చిన్నారావు, కుమార్ ఖచ్చింగా షూట్ చేశారు. విజేతలకు కప్పులను అక్కరమాని వెంకటరా, కుడగిరి శ్రీధర్ అందజేశారు. జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి అక్కరమాని చినబాబు టోర్నీ విజయవంతంకై అందరి సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. రిఫరీలు పంగిన శ్రీనివాసరావు, సుధాకర్ బృందానికి కృతజ్ఞతలు చెప్పారు. భీమిలి నియోజకవర్గం వెల్ఫేర్ ఇన్‌చార్జి ముత్తంశెట్టి మహేష్, కె.చంద్రశేఖర్ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## శ్రీ సంపత్ వినాయగర్ దేవాలయం హుండీ లెక్కింపు

విశాఖపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



శ్రీ సంపత్ వినాయగర్ దేవాలయంలో హుండీ లెక్కింపును సోమవారం నిర్వహించారు. 14 రోజులకు గాను రూ.16,73,278/- బంగారం 04-165 మిల్లీ గ్రాములు, వెండి-215 గ్రాములు, యుఎస్ఏ డాలర్స్-133, యూఏఈ ధిరవమ్స్-5 వచ్చినట్లు ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ అయినా టి.ఆర్. చోళన్ తెలిపారు. ఈ యొక్క హుండీ లెక్కింపునకు శివజ్యోతి, శ్రీ వెంకటేశ్వర సేవా సంఘం సభ్యులు దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ దారులుగా వి.వసంతకుమార్ వచ్చారు. జి.గోవింద రెడ్డి, డిఎస్.ప్రసాద్ ఈ.అప్పలరాజు, భక్తులు, బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పారిశుధ్య వ్యవస్థ అస్తవ్యస్తం : ఎమ్మెల్యే వెలగపూడి

విశాఖపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



విశాఖ తూర్పు నియోజకవర్గ పరిధిలో 19వ వార్డు పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పెద జాలరిపేటలో పర్యటించారు. ఈ ప్రాంతంలో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి వుండటంతో అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు చెప్పడంతో ఆయన అధికారుల తీరుని తీవ్రంగా ఖండిస్తూ, వెంటనే పారిశుధ్య సమస్యని పరిష్కరించాలని జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ నొల్లి నూకరత్న, జోన్-1 మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన్న రెడ్డి, తెడ్డు రాజు, బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం



విశాఖపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

రేసపువానిపాలెం 24వ వార్డు, శ్రీ వరసిద్ధి వినాయక పూజా మహోత్సవం సందర్భంగా విక్టరీ బాయ్స్ రేసపు అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం జరిగినది. ఈ అన్నదాన కార్యక్రమం 3000 మందికి పైగా భారీ జనసం ద్రంలో జరిగినది. ఈ కార్యక్రమంలో రేసపు అశోక్ రెడ్డి, పిలక అప్పల రెడ్డి, దుంప చిన్న, ఆల పన కార్తి, కిరిటి, కౌశిక్, వాసు పొట్నూరు, జగదీష్ పొట్నూరు పాల్గొనడం జరిగినది.

## 14న నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు

యలమంచిలి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

యలమంచిలి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 14న వరుణ్ మోటార్స్ కంపెనీలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి జిల్లా అధికారి చాముండేశ్వరరావు తెలిపారు. 10వ తరగతి నుండి డిగ్రీ వరకు చదువుకున్న యువతీ యువకుల పాల్గొనవచ్చునని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ట్యాంకర్‌ను ఢీ కొట్టిన ప్రమాదంలో వ్యక్తి మృతి

యలమంచిలి, సెప్టెంబర్12 ప్రభాతవార్త



యలమంచిలి జాతీయ రహదారిపై సోమవారం పులపర్తి జంక్షన్ వద్ద రోడ్డు ప్రక్కన ఆగి ఉన్న ట్యాంకర్‌ను రాజమండ్రి నుండి విశాఖపట్నం వైపు వెళ్తున్న ఇసుక లారీ ఢీకొట్టడంతో ఇసుక లారీలో ఉన్న డ్రైవర్ సంపుకు గాయాలు కాగా అందులో ఉన్న క్లీనర్ విక్రమ్(19) బహల్పూర్ గ్రామం చెందిన వ్యక్తికి గాయాలు కావడంతో అత్యవసర చికిత్స నిమిత్తం కేజీహెచ్ తరలించామని చికిత్స పొందుతూ విక్రమ్ మరణించాడని రూరల్ ఎస్సై సన్నీ బాబు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పెద్దేరు ద్వారా పలుమార్లు నీరు విడుదల

మాడుగుల సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

మాడుగుల మండలం పెద్దేరు జలాశయం ద్వారా సోమవారం పలుమార్లు నీరు విడుదల చేశారు. ఉదయం 5గం.ల నుంచి సాయంత్రం 6 గం.ల వరకు మూడు విడతలగా 2000కి పైగా క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. జలాశయం నీటిమట్టం 137 మీటర్ల కాగా సోమవారం ఉదయానికి 136 మీటర్లకు చేరుకోవడంతోపాటు జలాశయం వద్ద ఐదు మిల్లీమీటర్ల వర్షపాతం నమోదై 805 క్యూసెక్కుల నీరు జనసేన చేరింది. మరలా అంతే మొత్తాన్ని విడుదల చేశారు. తదుపరి ఉదయం 8 గం.లకు మరో 640 క్యూసెక్కుల నీరు విడుదల కాగా సాయంత్రం 6 గం.లకు మరల 640 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్టు ఏఈ సుధాకర్ రెడ్డి తెలిపారు.

## సృజన వాణి ద్వారా స్కాలర్ షిప్‌కు దరఖాస్తులు ఆహ్వానం



మాడుగుల సెప్టెంబరు 12 ప్రభాతవార్త

సృజన వాణి స్వచ్ఛంద సంస్థ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు స్కాలర్ షిప్పులను అందించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తుంది. ఈ సందర్భంగా సృజన స్కాలర్‌షిప్ ప్రతినిధి శ్రీకాంత్ మాట్లాడుతూ వ్యక్తి ఉన్నత శిఖరాలను చేరుకోవాలి అంటే విద్య అనేది చాలావసరమని, అయితే చాలా మంది విద్యార్థులు ప్రతిభ వున్నప్పటకి ఆర్థికంగా వెనుకబాటుచేత తక్కువ చదువులకే పరిమితమైపోతున్నారన్నారు. సృజనవాణి స్వచ్ఛంద సంస్థ చదువుపై ఆసక్తి ఉండి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారినీ సృజనవాణి స్కాలర్‌షిప్ కార్యక్రమం ద్వారా ప్రోత్సహించాలని నిర్ణయించమన్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్, డిప్లొమో, నర్సింగ్, సోషల్ వెల్ఫేర్ కోర్సులలో ప్రధమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు హెచ్‌టిటిపిఎస్://స్కాలర్‌షిప్. సృజనవాణి.ఓఆర్‌జి అనే వెబ్‌సైట్లో ఈ నెల 25 లోగా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులను మౌఖిక, వ్రాత పరీక్ష, విద్యార్థి ఆర్థిక ఇబ్బందుల ప్రతిభ ఆధారంగా ఎంపిక చేయడం జరిగిందని సృజనవాణి స్కాలర్‌షిప్ ప్రతినిధి శ్రీకాంత్ తెలిపారు. చెగ్ ఇండియా కంపెనీ సిఎస్ఆర్ ద్వారా గత నాలుగు సంవత్సరాల నుండి ఆర్థిక సహాయం అందజేస్తున్నామని చెప్పారు.

## గురుకుల కళాశాల ఇంటర్ ప్రవేశాలకు 245 సీట్లు పెంపు : ఐటిడిఏ పీఓ

పాడేరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

పాడేరు ఐటిడిఏ పరిధిలోని గురుకులం కళాశాలలో ఇంటర్మీడియట్ (ఇంగ్లీషు మీడియం) ప్రథమ సం.లో 245 సీట్లు పెంచడం జరిగిందని ఐటిడిఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ సోమవారం తెలిపారు. మెరిట్ జాబితాను ఐటిడిఎ కార్యాలయం, గురుకులం సెల్, సంబంధిత కళాశాలల వద్ద ప్రదర్శించడం జరిగిందన్నారు. మెరిట్ ఆధారంగా బాలికలను కళాశాల ప్రథమ సం. ప్రవేశాలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. బాలికల కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు సంబంధిత కళాశాల నోటీసు బోర్డులో ఉన్న ఎంపిక చేసిన జాబితాను పరిశీలించి కళాశాలల్లో చేరాలన్నారు. పెంచిన సీట్లు గిరిజన బాలికలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రతి బుధవారం భూ పరిష్కార వేదిక



గోలుగొండ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

గొలుగొండ మండలంలోగల భూ సమస్యలు ఎక్కువుగా ఉండడం వల్ల ప్రజల సౌకర్యార్థం ప్రతి బుధవారం గోల్కొండ తహశీల్దార్ కార్యాలయంలో పరిష్కార వేదిక ఏర్పాటు చేస్తున్నామని గొలుగొండ తహశీల్దార్ జి.ఆనందరావు తెలిపారు. మండల పరిధిలో గల సమస్యలను గుర్తించి పరిష్కారం చేస్తామని ఆయన తెలిపారు. కావున మండలంలో గల రైతులందరూ భూసమస్య పరిష్కార నిమిత్తము ప్రతి బుధవారము తహశీల్దార్, గొలుగొండ వారి కార్యాలయంలో ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 2గం.లు వరకు భూ సమస్యలకు సంబంధించిన సమస్యల కొరకు సంబంధిత రికార్డులతో దరఖాస్తు చేసుకున్నట్లయితే మా పరిధిలో అయ్యే ప్రతి భూ సమస్య పరిష్కరిస్తామని తెలియజేయడమైనది.

## రేపు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి కృతజ్ఞతాభివందన కార్యక్రమం

జి.మాడుగుల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలతో పాటు వికలాంగులు, భవన నిర్మాణ కార్మిక కుటుంబాలకు చెందిన ఆడపిల్లలు వివాహం సందర్భంగా వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందజేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇప్పటివరకూ 98.55 శాతం హామీలను అమలు చేశారని దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం, సీఎం జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఎంపీపీలు, జెడ్పీటీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వార్డుమెంబర్లు, చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు, వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని తెలిపారు.

## రైతులకు రాజ్మా చిక్కుళ్లు పంపిణీ



జి.మాడుగుల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

గడుతూరు పంచాయితీ రైతులకు రాజ్మా చిక్కు ళ్లు పంపిణీ కార్యక్రమం స్థానిక సర్పంచ్ శ్రీమతి అప్పలమ్మ గుడుతూరు వ్యవసాయాధికారి లకే నందగోపాల్ పాత్రుడు స్థానిక వైసీపీ నాయకులు కె.చంద్రపతి బి.మత్స్యరాజు ఎన్.లక్ష్మినాయుడు, స్థానిక వాలంటీర్లు పాల్గొన్నారు.

## సుధాకర్‌కు ఆర్థిక చేయూత అందించిన సహచర పూర్వ విద్యార్థులు

### రూ.10,500 నగదు, కిరాణా సరుకుల అందజేత

విశాఖపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



కవిటి మండలంలోని బెజ్జిపుట్టుగ గ్రామానికి చెందిన యర్ర సుధాకర్ మృతి పట్ల సహచర పూర్వ విద్యార్థులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొద్ది రోజులుగా మూత్ర వ్యాధితో బాధపడుతున్న ఆయన ఆదివారం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న బొరి వంక హైస్కూల్ 1989 సంవత్సర పదవ తరగతి బ్యాచ్ సుధాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్నేహితుడు మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. సుధాకర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. మిత్రులంతా సమకూర్చిన రూ.10,500 సుమారు ఐదు వేల రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులు పూర్వ విద్యార్థి వైస్ ఎంపిపి పూడి నేతాజీ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. పూర్వ విద్యార్థులు హరి, షణ్ముఖ గోపాలకృష్ణలు సుధాకర్ కుమారుడుకు అందజేశారు. సహచర పూర్వ విద్యార్థి శివప్రసాద్ పిలుపుతో మిత్రులంతా స్పందించడం అభినందనీయం అని పేర్కొన్నారు. లక్ష్మణ్ జెన్నా చిరంజీవులు సమన్వయ కర్తలుగా వ్యవహరించారు. ఇతర రాష్ట్రాలలో దేశాలలో ఉన్న విద్యార్థులు ఫోన్ పే ద్వారా అందించిన మొత్తాన్ని వారి కుటుంబానికి మా విద్యార్థుల తరపున అందించడం అభినందించ దగ్గ విషయమన్నారు. మా అప్పటి 1989 విద్యార్థులందరికీ నేతాజీ కృతజ్ఞతలు తెలిపారు.

## గొడుగు మామిడిలో శ్రీ సీతారామాలయానికి భూమి పూజ

జి.మాడుగుల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



మండలంలోని గొడుగు మామిడి గ్రామంలో సోమవారం నాడు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ద్వారా రూ.10 లక్షల నిధులతో శ్రీ సీతారామ ఆలయం నిర్మాణం కొరకు శ్రీ సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వ హించామని సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ గొర్లె గణేశ్వర రాజు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వాణి ట్రస్ట్ ద్వారా ఐదు దేవాలయాలు నిధులు వెచ్చించడం జరిగిందని దేవాలయాలన్నీ నాలుగు నెలలు శ్రీ సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మాణ బాధ్యతలు పూర్తి చేస్తారని తెలిపారు. అలాగే పూర్తయిన దేవాలయాలకు విగ్రహాలను కూడా ఉచితంగా అందజేస్తారని తెలిపారు. ఆలయ నిర్మాణ బాధ్యతలు సమరసత సేవ ఫౌండేషన్ మండల కన్వీనర్ ఎం.మత్స్యరాజు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ నీలకంఠం, గంగా చారి నేతృత్వంలో నాలుగు నెలల లోపు ఆలయ నిర్మాణం పనులు పూర్తి అవుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిన్ని కుమారి, సమరసత సేవా ఫౌండేషన్ సహాయ కన్వీనర్ జానకాని వెంకటగిరి, మహిళా కన్వీనర్ లక్ష్మి, వివిధ మండలాల ఆధ్యాత్మిక సంస్థలు, గురువులు, భక్తులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి



నర్సీపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

స్పందన ఫిర్యాదులను వెనువెంటనే పరిష్కరించాలని మండల స్థాయి అధికారులను ఆర్డీఓ భవాని శంకర్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో ఆర్డీవో ప్రజల నుండి వినతులను స్వీకరించారు. పింఛన్లు సదరం సర్టిఫికెట్లు కోసం 27 ఫిర్యాదులు వచ్చాయి. ఆయా శాఖల అధికారులు స్పందన ఫిర్యాదులను పరిష్కరించాలని పరిష్కారానికి వీలు పడని సమస్యలు ఏమైనా ఉంటే లిఖితపూర్వకంగా అర్జీదారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కనకారావు తహశీల్దారు రమణ ఆర్ అండ్ బి డి.వేణుగోపాల్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాలం చెల్లిన మందులు తిని గొర్రె మృతి

భీమునిపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

భీమిలి మండలము దాకమర్రిలో కాలం చెల్లిన మందులు తిన్న ఓ గొర్రె సోమవారం మృతి చెందింది. కొంకి అప్పలనాయుడు అనే రైతు మూడురోజుల కిందట తన గొర్రెకు నీరసంగా వుందని స్థానిక పశు వైద్యశాలకు తీసుకుని వెళ్లగా కాలం చెల్లిన మినరల్ మిక్చర్‌ను ఇచ్చారు. దీన్ని ఆ గొర్రెకు తినిపించగా అది తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందినది. దీంతో రైతు ఆ ప్యాకెట్‌ను పరిశీలించగా ఈ ఏడాది రెండో నెలకే కాలం చెల్లినట్లు తేలింది. దీంతో బాధిత రైతు డాక్టర్ వద్దకు వెళ్లి ఈ విషయమై ప్రశ్నించారు. దాదాపు కాలం చెల్లి 7 నెలలు నిల్వ ఉన్న మందులను ఇవ్వడం వల్లే తన గొర్రె చనిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యురాలు నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులకు పిర్యాదు చేసినట్లు చెప్పారు. కాగా ఈ కాలం చెల్లిన ఈ మందులను ఇప్పటికే పలువురికి పంపిణీ చేయగా వీటిని తిన్న పశువులు విరేచనాలు చేసుకుంటూ నీరసం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొందరు కాలం చెల్లిన మందులు మాకు ఎందుకు ఇచ్చారని నిలదీస్తున్నారు. మృతి చెందిన గొర్రెకు పోస్ట్ మార్టాన్ని నిర్వహించారు.

## అప్పికొండ వీధిలో అన్నసంతర్పణ

భీమునిపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



భీమిలి అప్పికొండ వీధిలో అన్నసంతర్పణ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు పాల్గొన్నారు. భీమిలి నియోజకవర్గం పరిధి భీమిలి అప్పికొండ వీధిలో వినాయక చవితి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అన్న సంతర్పణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు మూడో వార్డు యువత అధ్యక్షులు కనకల అప్పలనాయుడు వార్డు ఉపాధ్యక్షులు మారోజు సంజీవ్ కుమార్ వార్డు ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొక్కిరి అప్పన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

## మద్దిలో భారీ అన్న దానం



పద్మనాభం సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

శ్రీ వర సిద్ధి వినాయక మహోత్సవాలను పుష్కరించుకొని మద్ది గ్రామంలో వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు కాళ్ళ నగేష్ కుమార్ ఆధ్వర్యంలో భారీ అన్నదానం నిర్వహించారు. సుమారు 3000 మంది భక్తులు స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.పి. కాళ్ళ పద్మ, సర్పంచ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

భీమునిపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

హైవే నిర్మాణం చేసిన నాటి నుంచి ఎప్పుడు వర్షం కురిసిన హైవే పై భారీగా నీరు నిల్వఉండపోయి ప్రయాణీకుల రాకపోకలతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా నిన్న మాజీ మంత్రి, విశాఖ జిల్లా అధ్యక్షులు భీమిలీ శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు, హైవే పై డ్రైనేజీ సమస్యను పరిశీలించి 5 రోజుల్లో సమస్యలను పరిష్కరించాలని ఎన్‌హెచ్-5 అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో సోమవారం ఉదయం నుంచి అధికారులంతా యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేస్తున్నారు. 2వ వార్డు ఇన్‌చార్జి శిల్లా కరుణాకర్ రెడ్డి, వార్డు సెక్రటరీ చిప్పాడ వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్లా వంశీ రెడ్డి, కంచుబోయిన వెంకట్రావు, చెట్ల నర్సీ పాల్గొన్నారు.

## అంకంరెడ్డి మృతి తీరనిలోటు



నర్సీపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డిసిసిబి డైరెక్టర్ అంకంరెడ్డి జమీల్ మృతి ఈ ప్రాంతానికి తీరని లోటు అని ఎంపిపి సాగిన లక్ష్యం మూర్తి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల ప్రజా పరిషత్ సమావేశంలో జమీల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ లక్ష్మి మూర్తి మాట్లాడుతూ జమీల్ మరణం మండలానికే కాక నియోజక వర్గానికే తీరని లోటు అన్నారు. వైస్ ఎంపీపీలు పైల సునీల్, మైనం గోపి, మండల స్థాయి అధికారులు, ఎంపిటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

## మోదీ జన్మదిన వేడుకను విజయవంతం చేయాలి: భాజపా

గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలంలోని బీజేపీ ముఖ్య నాయకులతో సోమవారం జీకేవీధి భాజపా మండల అధ్యక్షుడు వనపల జోగిరాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. 17న భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టిన రోజు వేడుకలు గూడెం కొత్తవీధి మండలంలో నిర్వహించాలని భాజపా కార్యకర్తలందరూ తరలి రావాలని అన్నారు. బిజెపి ఎంపిటిసి రిమల రాజేశ్వరి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాకూరు శేఖర్, జిల్లా కార్యదర్శి ఎం లక్ష్మణరావు, అచ్యుత్, త్రినాధ్, రాము, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్పందనకు వందనం....

## రంగురాళ్ల తవ్వకాలపై కన్నెర్ర చేసిన యంత్రాంగం

గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

వార్త ప్రభావం

గూడెంకొత్తవీధి మండలం దామనపల్లి పంచాయితీ పరిధిలో సిగినాపల్లి కొండలలో ఉన్నటువంటి ఖనిజ సంపదను బడా వ్యాపారుల ప్రోత్బలంతో జరుగుతున్న రంగురాళ్ల తవ్వకాలకు ఫారెస్ట్ అండ్ పోలీస్ అధికారులు అడ్డుకట్ట వెయ్యనున్నారు. వార్తాపత్రికలో నిన్నటి రోజున ప్రచూరితమైన సిగినాపల్లి క్వారీలో భారీగా రంగురాళ్ల తవ్వకాలు శీర్షికను స్పందిస్తూ అటవీ శాఖ పోలీస్ శాఖ బృందాలతో ఆ ప్రాంతాన్ని పర్యటించడం జరిగింది. ఈ మేరకు ఆ ప్రాంత ప్రజలతో అధికారులు మాట్లాడుతూ వ్యాపారులు పెట్టే ప్రలోభాలకు గురై డబ్బులకు ఆశపడి ప్రాణాలు కోల్పోయే పరిస్థితికి దిగజార వద్దని అత్యాశతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి జీవితాలు జైలు పాలు చేసుకోవద్దని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఎవరైనా వ్యక్తులు మిమ్మల్ని ప్రలోభాలకు గురి చేసి భయభ్రాంతులకు గురి చేస్తే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయవచ్చని జీకేవిధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ తెలి పారు. అనంతరం అధికారులు బృందాలతో రంగురాలు తవ్వకాల జరిపిన ప్రదేశాలను పూర్తిగా పరిశీలించి సొరంగాలు మూసివేయుటకు పూర్తి చర్యలు చేపడతామని చెప్పడం జరిగింది. స్థానిక గ్రామ ప్రజలందరూ ఇటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా వ్యవసాయ పనులపై ఆధారపడి లాభాలు అర్జించే ప్రయత్నం చేయాలని, చట్టాన్ని దిక్కరించి ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఏఎస్పీ ప్రశాంత్ శివ కిషోర్, డీఎఫ్ఓ సూర్యనారాయణ రాజు, సబ్ డిఎఫ్ఓ త్రిమూర్తులరెడ్డి, జీకేవిధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ అప్పలసూరి, ఫారెస్ట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## మండలంలో రహదారుల తీరు మారేదెప్పుడో?

కొత్తూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



మండలంలో రహదారుల పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారైందనడంలో అతిశయోక్తి లేదనే చెప్పవచ్చు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు రహదారుల పరిస్థితి మరింత దయనీయంగా మారాయి. సోమవారం మండల కేంద్రానికి ఆనుకుని ఉన్న పారాపురం గ్రామ శివారులోని సందెమ్మతల్లి గుడి వద్ద గల ఒంపులో ఉన్న గోతుల్లో లోడుతో ఉన్న ఇసుక లారీ దిగిపోవడంతో ప్రయాణీకుల రాకపోకలకు కొన్ని గంటల పాటు అంతరాయం కలిగింది. అదే మాదిరిగా వంశధార నదీతీర గ్రామమైన నివగాం గ్రామ ప్రారంభంలో గల పెద్ద పెద్ద గోతుల్లో నీరు చేరి అటు ఒడిశా హద్దుబంగి నుంచి కొత్తూరు వైపు వస్తున్న వాహనాలకు, ఇటు కొత్తూరు నుంచి హద్దుబంగి వైపు వెళ్లే ప్రయాణీకులకు తీవ్ర అంతరాయం కలిగింది. ప్రధానంగా కొత్తూరు నాలుగు రోడ్ల కూడలి వద్ద గల ఆర్టీసీ సముదాయానికి ఆనుకుని ఉన్నపాలకొండ రోడ్డు మార్గం బత్తిలి రోడ్డు మార్గం మరియు కాంప్లెక్స్ దరిలో ఉన్న పండ్ల దుఖాణాల వద్ద పరిస్థితులైతే చెప్పనెలవి కాకుండా ఉన్నాయి. మండలంలో ఇన్ని రకాల రహదారి కష్టాలు ఉండి ప్రయాణీకులు, విద్యార్థులు తరచూ ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వ అధికారులు గాని, ప్రజాప్రతినిధులు గాని చోద్యం చూస్తున్నట్లు ఉంటున్నారు తప్పా ప్రజల సమస్యలపై గాని, రహదారి కష్టాలపై కనికరం లేకపోవడంతో పాటు కనీసం వీరికి చీమ కుట్టినట్లు కూడా లేకపోవడం పట్ల పలువురు ప్రయాణీకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీటితో పాటు మండలంలోని గొట్టిపల్లి గిరిజన ప్రాంతంలోని పెదరాజపురం, చినరాజపురం తదితర గ్రామాల పరిధిలోని రహదారుల పరిస్థితులు కూడా అధ్వాన్నంగానే ఉన్నాయంటూ గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ప్రస్తుత రహదారులతో ప్రజలు పడుతున్న ఇక్కట్లపై దృష్టి సారించి తక్షణమే పరిష్కార మార్గాలు చేపట్టాలని ప్రజలు,పాఠశాల విద్యార్థులు, ప్రయాణీకులు కోరుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల చొరవతో మండలంలోని రహదారుల తీరు మారుతుందన్న ఆశాభావాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

## జగనన్న గోరుముద్ద నిర్వాహకులకు శిక్షణ

రేగిడి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



మండలం ఉంగరాడమెట్ట సమీపంలో గల బాలయోగి గురుకుల పాఠశాల నందు మండల విద్యాశాఖాధికారి ఎం.వి.ప్రసాదరావు అధ్యక్షతన మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న జగనన్న గోరుముద్ద వంట నిర్వాహకులు, హెల్పర్స్‌తో వంట నిర్వహణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి వరప్రసాదరావు మాట్లాడుతూ ఎండిఎం మెనూపై అవగాహన, ఆరోగ్యకరంగా ఏ విధంగా వండాలి, విద్యార్థులతో ఏ విధంగా మెలగాలి, వంటగది పరిశుభ్రత మరియు వంట పాత్రల పరిశుభ్రత ఏ విధంగా చేయాలి మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. సంకిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్.లక్ష్మీనారాయణ వంట నిర్వాహకులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలో గల అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పిలు, కుక్‌లు, హెల్పర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ కెంబూరు శ్రీనివాసరావు, ఎల్.డిఎ అప్పలనాయుడు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సంతకవిటిలో అన్నా క్యాంటీన్

సంతకవిటి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



మండల కేంద్రంలో సోమవారం అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడు ఆదేశాల మేరకు మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్ల అప్పలనాయుడు చేతుల మీదుగా అన్న క్యాంటీన్ ప్రారంభించడం జరిగింది. వైసిపి ప్రభుత్వం రక్తపాతం చేస్తే మేము చేసేది మాత్రం అన్నదానం అని కోండ్రు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్, పార్టీ సీనియర్ నాయకులు కొల్ల అప్పలనాయుడు, వాణిజ్య విభాగం అధ్యక్షులు వల్లూరి గణేష్, సర్పంచ్ బోసుబాబు, నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన అన్నాజీ మాస్టారు

### అవార్డు గ్రహీతకు సన్మానించిన వైశ్య సంఘం

వీరఘట్టం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



ఎందరో విద్యార్థుల జీవితాలకు వెలుగు నింపి ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన వారణాశి అన్నాజీరావు మాస్టారు అందరికీ ఆదర్శంగా నిలిచారనీ వీరఘట్టం వైశ్య సంఘం నాయకులు కొనియాడారు. ఇటీవల జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్నిఅందుకున్న సందర్భంగా ఇక్కడ వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘనంగా సన్మానించిన సందర్భంగా మాట్లాడారు. ఉపాధ్యాయ రంగంలో విశేషమైన సేవలు అందించారనీ, వీటిని గుర్తించే జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డును అందించారన్నారు.ఈయనను ఆదర్శంగా చేసుకుని మిగిలిన విద్యావంతులు ముందుకు సాగాలనీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దుశ్శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేశారు. తనకు జరిగిన సన్మానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘ నాయకులు డాక్టర్ భోగి సంపత్‌కుమార్, భోగి మణి, కెంగువ ఆంజనేయులు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల అపూర్వ కలయిక

### 53 ఏళ్ల తర్వాత ఒకే వేదికపైకి

వీరఘట్టం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



వారంతా ఒకప్పుడు కలిసి చదువుకున్న విద్యార్థులు. నేడు అమ్మమ్మలు, నాన్నమ్మలు, తాతయ్యలు అయిన వారు 53 ఏళ్ల తర్వాత ఒకే వేదికపైకి వచ్చి కేరింతలతో చిన్న పిల్లల్లా మారిపోయి ఆ ప్రాంగణమంతా తమ ఆట పాటలతో దద్దరిల్లిపోయింది. 1968-69 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులంతా ఆదివారం స్థానిక కళ్యాణ మండపంలో కలుసుకుని ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆనాడు చేసిన చిలిపి చేష్టలను మరోసారి గుర్తు చేసుకుని సరదాగా గడిపేసారు. అయితే 53 ఏళ్ల తర్వాత చిరునామాలు సేకరించి ఒకే వేదికపైకి రావడం విశేషమే మరి!

## ఘనంగా మహారుద్రాభిషేక సహిత మహారుద్రహోమం

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



మండలం నిమ్మాడ జంక్షన్ సమీపంలోని భవానీశంకర్ సన్నిదానంలో శ్రీవిద్యోపాసకులు రామాయణం, సూర్యబాగుశర్మ ఆధ్వర్యంలో మహారుద్రభిషేకం సహిత మహారుద్ర హోమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూరిబాబుశర్మ మాట్లాడుతూ విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పరిషత్తు, మండప పూజలు, వేదస్వస్తి, పలు పూజలతో ప్రారంభించి లోక కళ్యాణార్థం నమక, చమక పారాయణ నిర్వహించి సూర్య నమస్కారములు, మహారుద్రాభిషేకం కూడా నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం మహారుద్ర హోమం నిర్వహించారు. మహారుద్రాభిషేక సూర్య నమస్కారాలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోశ్యుల నానిబాబు శర్మ, బంకుపల్లి జనార్ధనశర్మ, జోశ్యుల ప్రసాద్‌బాబు శర్మ, రామపంతులు సూర్యప్రసాద్‌శర్మ, యాజీ శర్మ, అనంత శర్మ, రుత్వికులు, భక్తులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## 104 ద్వారా రోగులకు సేవలు

కంచిలి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం 104 వాహనం ద్వారా నాణ్యమైన వైద్యం అందిస్తుందని 104 జిల్లా మేనేజర్ కె.ప్రదీప్ పేర్కొన్నారు. సోమవారం కంచిలి పంచాయతీ పిహెచ్‌సి వద్ద గల 104 వాహనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 104 వాహనాలు ప్రజలకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులు పరిశీలించి వాహనాన్ని కూడా పరిశీలించారు. సుమారు 40 మంది రోగులకు ఓపిని పరిశీలించారు. 104 వాహనం ఆయా గ్రామాల్లోకి వెళ్లి రోగులకు అక్కడే చికిత్సలు అందజేసి వారికి మందులు అందజేస్తారని చెప్పారు. రోగులకు ఆరోగ్యం పట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలు గూర్చి తెలియజేశారు. 104 వాహనం ప్రజలకు అందుబాటులో ఉంటుందని చెప్పారు.

## రైతుల సాగునీటి సమస్యలు నెరవేర్చిన జెడ్పీటిసి

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం, బోరుభద్ర తీర ప్రాంతం గ్రామంలోని వంశధార కాలువలో పేరుకుపోయిన పూడికలను, జంగిల్ క్లియరెన్స్ తొలగింపు కార్యక్రమానికి జెడ్పీటిసి పాల వసంతరెడ్డి సోమవారం టెంకాయ కొట్టి పూజాది కార్యక్రమాలతో ప్రారంభించారు. 25 ఆర్ మేఘవరం వంశధార కాలువలో పేరుకుపోయిన పూడికలు, ముళ్లపొదలు కారణంగా 11వేల ఎకరాల పంట పొలాలకు నీరు అందక రైతులు పడుతున్న ఇబ్బందులను జెడ్పీటిసి వసంతరెడ్డి ఇటీవల పరిశీలించి కళ్లారా చూశారు. దీనిపై స్పందించి ఆయన వంశధార కాలువలో పూడికలు తొలగించి నీరు అందించేలా వారం రోజుల్లోగా చర్యలు చేపడతామని రైతులకు హామీ ఇచ్చారు. ఆ హామీలో భాగంగా సోమవారం పూడికలు తొలగించే పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుసకల లక్ష్మీకాంతం, ఎంపిటిసి ప్రతినిధి చింతాడ చిన్నారావు, ముద్దాపు కృష్ణారావు, ముద్దాపు రమణమూర్తి, వైస్ సర్పంచ్ కూస భాస్కరరావు, ధర్మవరపు అప్పారావు, కొత్తూరు సోమేశ్వరరావు, పొందూరు చలపతి, గుడ్ల చిన్నారావు, వజ్జ జగన్నాథం, గున్న కృష్ణారావు, లోళ్ల అప్పారావు, కూస లక్ష్మీనారాయణ, బర్ల రమణ, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## భావితరాల బంగారు భవిష్యత్‌కు సిఎం భరోసా

ఆమదాలవలస, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను చిత్త శుద్ధితో అమలు చేస్తున్న ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిలిచి ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం యొక్క మనసులు గెలిచారని ఎపి శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో 18వ వార్డు మేదరవీధి, కొత్తవీధి పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వైసిపి క్యాడర్‌తో కలిసి పాల్గొన్నారు. ప్రజలతో మమేకమై జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను తెలియజేస్తూ ఒక్కొక్క లబ్ధిదారునికి ఎంత మేరకు ఆర్థిక సహాయం జరిగిందో వివరించారు. స్థానికంగా మీరు ఎదుర్కొంటున్న సమస్యలేమైనా ఉంటే తనకు నేరుగా చెప్పాలని పలువురిని అడిగారు. కులం, మతం, ప్రాంతం, పార్టీలు చూడకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న జగనన్న ప్రభుత్వం దేశానికే ఒక ఆదర్శమని కొనియాడారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా బడి రూపు రేఖలు మారాయన్నారు. ఏదైనా సాంకేతిక కారణం వలన పథకాలు దరి చేరని అర్హత కలిగిన వారు గ్రామంలో గల సచివాలయ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, బొడ్డేపల్లి రమేష్‌కుమార్, అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, దుంపల శ్యామలరావు, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ కుసుమంచి శ్యాంప్రసాద్, మామిడి ప్రభాకరరావు, మామిడి రమేష్‌కుమార్, దుంపల చిరంజీవి, సాదు కామేశ్వరరావు, పొదిలాపు తిరుపతి,పట్టణ పార్టీ అధ్యక్షులు పొడుగు శ్రీను, సాదు చిరంజీవి, వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం

రణస్థలం, సెప్టెంబరు 12 ప్రభాతవార్త



మండలంలోని నారువ గ్రామానికి చెందిన జెవిఎన్ రాజు ఎచ్చెర్లలో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా విధుల నిర్వహిస్తున్న ఆయన ఇటీవల ఆనారోగ్యం కారణంగా మృతి చెందడంతో ఆకుటుంబ సభ్యులను జిల్లా ఎస్పి రాధిక ఆదేశాల మేరకు సోమవారం రాష్ట్ర పోలీస్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి కె రాధాకృష్ణ, కార్యవర్గ సభ్యులు పి నర్సింహులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు అసోసియేషన్ సహాయ నిధి నుంచి తక్షణ ఆర్థిక సహాయంగా రూ.లక్ష చెక్కును మృతుని కుటుంబ సభ్యులు అందజేశారు. పరామర్శించిన వారిలో జెఆర్‌పురం హెడ్ కానిస్టేబుల్ కృష్ణ, రైటర్ బి ప్రకాష్ ఉన్నారు.

## ప్రభుత్వమే నేరుగా ధాన్యం కొనుగోలు చేపట్టాలి

పాలకొండ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల కారణంగా రోజురోజుకు రైతు వ్యవసాయం చేయడం భారమవుతోందని, రైతు పండించిన ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం స్థానిక విలేకర్లతో ప్రతినిధి బృందం మాట్లాడింది. వ్యవసాయ పెట్టుబడులు పెరుగుతండగా, మరోవైపు విత్తనాలు, ఎరువులు, పురుగుల మందుల ధరలు విపరీతంగా పెరిగి రైతు పండించిన ధాన్యం అమ్మకం సమయంలో నిరాశతో కారుచవుకగా మిల్లర్లకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ కోవలో రైతు నుంచి నేరుగా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు ఈనెల 17వ తేదీన శనివారం పాలకొండలో జరిగే రైతు సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశాన్ని రైతులంతా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గత అనుభవాలు దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌బికె కేంద్రాలు, ఇతర మార్గాల ద్వారా కొనుగోలు చేస్తామని చెప్పినప్పటికీ లోప భూయిష్ట విధానాలు వల్ల మిల్లర్ల దోపిడికి అడ్డే లేకుండా పోయిందన్నారు. సమావేశానంతరం తదుపరి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నం చేస్తామని అప్పలనాయుడు తెలిపారు. ఈ సమావేశంలో రైతుసంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కిమడి రామ్మూర్తినాయుడు, ద్వారపూడి అప్పలనాయుడు, సీనియర్ నాయకులు గురుబిల్లి అప్పలనాయుడు, నాయకులు వండాన కూర్మారావు, బలగ లక్ష్మీనాయుడు తదితరులున్నారు.

## యుద్ధ ప్రాతిపదికన డెంగ్యూ నివారణా చర్యలు

పాలకొండ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



పాలకొండ పట్టణంలో డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు సోకకుండా ముందస్తు నివారణా చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నట్లు పాలకొండ నగరపంచాయతీ కమిషనర్ నడిపేన రామారావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక నగరపంచాయతీ కార్యాలయంలో వైద్యాధికారులు, సచివాలయాల శానిటరీ సెక్రటరీలు, హెల్త్ సెక్రటరీలు, అడ్మిన్‌లతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది సచివాలయాల పరిధిలో ప్రత్యేక శానిటేషన్ నిర్వహించేందుకు 18 ప్రైవేటు వర్కర్లను నియమించడం జరిగిందని, వీరు డెంగ్యూ దోమ నిలయప్రాంతాల్లో ఖాలీబాటిళ్లు, వాడేసిన కొంబరి బొండాలు, రిఫ్రిజిరేటర్ వెనుక బాక్సులు, రుబ్బురోళ్లలో ఉన్న నీరు, వాటర్‌ట్యాంకులు శుభ్రపరిచేందుకు ఏర్పాటు చేశామన్నారు. సచివాలయానికి ఇద్దరు చొప్పున ప్రతి రోజు కనీసం 100 ఇళ్లకు తగ్గకుండా పనిచేస్తారన్నారు. అలాగే డెంగ్యూ నిర్ధారణకు ఎన్ఎస్ఎల్ కిట్లను, డిఎస్ఎల్ స్లైడ్లను అందుబాటులో వుంచడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఫీవర్ సర్వే చేపట్టి జ్వర లక్షణాలు వున్న వ్యక్తులకు డెంగ్యూ, మలేరియా పరీక్షలు నిర్వహించేలా చూడాలని ఆదేశించారు. పట్టణంలో ప్రతి రెండు సచివాలయాలకు ఒక మెడికల్ ఆఫీసర్, ఇద్దరు సూపర్‌వైజర్లు, ఒక మలేరియా సబ్‌యూనిట్ అధికారి, హెల్త్ సె క్రటరీలు, ఆశా కార్యకర్తలతో టీంలు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో అన్నవరం, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ అనిల్‌తో పాటు ఇతర వైద్యాధికారులు, సచివాలయాల సెక్రటరీలు పాల్గొన్నారు. అనంతరం కమిషనర్ రామారావు పట్టణంలోని పలు అపారిశుధ్య ప్రదేశాలను సందర్శించి పంచాయతీ సిబ్బంది చేపడుతున్న దోమల నివారణా చర్యలపై సూచనలందించారు.

## ఉపాధి, పనుల నిర్వహణపై సామాజిక తనిఖీ

పాలకొండ, సెప్టెంబర 12 ప్రభాతవార్త

మండలంలోని మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద నిర్వహించిన పనులపై సామాజిక తనిఖీ బృందాలు తనిఖీ నిర్వహించి తుది నివేదిక ప్రజావేదిక ద్వారా తెలపనున్నారని పాలకొండ మండల అభివృద్ధి అధికారి డొంక త్రినాధులు తెలిపారు. సోమవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈనెల 13వ తేదీ బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరగనున్న ఈ విచారణ కమిటీ గ్రామీణ ఉపాధి హామీ పథకం 11.07.2022 నుండి 23.07.2002, 02.09.2002 నుండి 12.09.2022వరకు జరిగిన ఉపాధి పనులపై తనిఖీ బృందాలు తుది నివేదిక అందిస్తాయన్నారు.

## విద్యార్థుల ఆత్మవిశ్వాసం స్థాయిపై లీడ్ టాటా ఇనిస్టిట్యూట్ నివేదిక

బలగ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ భాగస్వామ్యంతో స్కూల్ ఎడ్‌టెక్ కంపెనీ లీడ్ నేడు మొదటి స్టూడెంట్ కాన్ఫిడెన్స్ ఇండెక్స్ విడుదల చేసినట్టు వెల్లడించింది. ఇండెక్స్ గురించి లీడ్ కోఫౌండర్ సిఇఒ సుమీత్ మెహతా సోమవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఈ అధ్యయనం ద్వారా పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థుల ఆత్మవిశ్వాస స్థాయిన ప్రాంతాలు, నగరాలు, జనాభా ఇతర అంశాల ఆధారంగా పరిశీలించామన్నారు. టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైనె న్స్‌తో భాగస్వామ్యం చేసుకుని విడుదల చేసిన లీడ్ యొక్క ఇండెక్స్ పలు ఆసిక్తకరమైన అంశాలను విద్యార్థుల ఆత్మవిశ్వాసం పరంగా వెలడించిందన్నారు. ఇండియా ఆత్మవిశ్వాస స్థాయి 100గా ఉన్న స్కేల్‌పై 75గా వుంటే, 36 శాతం మంది విద్యార్థులు అత్యున్నత ఆత్మవిశ్వాసస్థాయి (81-100) చూపారు. హైదరాబాద్ ఇండెక్స్ స్కోర్ 87గా వుండగా, అంబాలా ఇండెక్స్ స్కోర్ 62గా వుందనా న్నరు. తద్వారా స్కోర్ పరంగా 25 అంతరం చూపడమే కాదు భారతదేశపు మెట్రో నగరాల విద్యార్థులు మెట్రోయేతర నగరాల్లోని తమ సహచర విద్యార్థులతో పోలిస్తే ఆత్మవిశ్వాసం ప్రదర్శిస్తున్నారని, మెరుగైన ప్రతిభకనబరుస్తున్నట్టు తేటతెల్లమైందని మెహతా స్పష్టం చేశారు.

## 15లోగా వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణాలు చేపట్టాలి

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండల పరిధిలోని ఇప్పటి వరకు కనీసం నిర్మాణ పనులు కూడా ప్రారంభించని ఆరు వెల్‌నెస్ సెంటర్లు నిర్మాణం పనులు ఈ నెల 15లోగా ప్రారంభం కావాలని ఎంపిడిఓ ఉమాసుందరి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో భవన నిర్మాణాలపై అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సాపురం, పాలతలగాం, ఉమ్మిలాడ, నౌపడ2, హెచ్ఎన్‌పేట, మేఘవరం సచివాలయాల్లో వెల్‌నెస్ సెంటర్లు, ఇతర భవన నిర్మాణాలు సెప్టెంబర్ 15లోగా ప్రారంభించాలని, నవంబర్ 30నాటికి భవనాలన్నీ ప్రారంభోత్సవం జరగాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు ఆమె పేర్కొన్నారు. భవన నిర్మాణాల విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే మాతో పాటు మీరు కూడా సస్పెండ్ అవుతారని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు. హెచ్ఎన్‌పేట వెల్‌నెస్ సెంటర్ భవన నిర్మాణానికి సిమెంట్ తీసుకుని కనీసం నిర్మాణ పనులు చేపట్టని కాంట్రాక్టర్‌పై తహశీల్దార్, ఎంపిడిఓలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే జగనన్న కాలనీ నిర్మాణంలో మండలం చాలా వెనుకబడి ఉంది. దీనిపై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ చలమయ్య, పంచాయతీరాజ్ డిఇ శ్రీరాములు, హౌసింగ్ ఎఇ నరసింహరావు, పంచాయతీ రాజ్ జెఎ విష్ణుప్రియ, ఇఒపిఆర్‌డి శశిభూషణరావు పాల్గొన్నారు.

## పూర్తిగా గోతులు, గుమ్ములతో దర్శనమిస్తున్న రాజాం రోడ్లు

రాజాం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



పారి శ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన రాజాం పట్టణంలో ప్రధాన రహదారుల రోడ్ల దుస్థితి చాలా అధ్వాన్నంగా తయారైంది. రాజాం నుంచి పాలకొండ వెళ్లే రోడ్లు అయితే పూర్తిగా అస్తవ్యస్తంగా మారి రోడ్లు పూర్తిగా శిథిలమై అడుగు లోతు గోతులు గుమ్ములుగా ఏర్పడి వర్షం పడితే చిన్నపాటి నేల బావులను తలపిస్తున్నాయి. ఆటోలు, ద్విచక్ర వాహనాలు ఎప్పటికప్పుడు మరమ్మతులకు గురి కావడం చాలా మంది ప్రయాణీకులకు తీవ్ర గాయాలవ్వడం నిత్యకృత్యంగా మారిపోయింది. సమీప గ్రామంలో ఎలాంటి రోడ్డు ప్రమాదం జరిగినా ఆసుపత్రులకు 108 వాహనం కూడా సమయానికి చేరుకోలేని పరిస్థితి నెలకొని బాధిత వ్యక్తులు నది సంద్రంలోనే ప్రాణాలు కోల్పోయిన పరిస్థితులు నెలకొన్నాయి. రాజాం పాలకొండ రోడ్డు, డోలపేట, గాయత్రీకాలనీ తదితర ప్రాంతాల్లో రోడ్లు పెచ్చులూడి వర్షపునీరు ఎక్కడికక్కడే నిల్వ ఉండిపోయి రాత్రిసమయంలో ఎక్కడ గుమ్ము ఉందో లేదో కనుగొనే పరిస్థితి లేకుండా చాలా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఆర్టీసీ బస్సులో ప్రయాణీకులు ప్రయాణం చేయాలంటే ఒళ్లు హూనం చేసుకున్నట్లే. రోడ్లు పూర్తిగా దెబ్బతినడంతో ఎక్కడికక్కడే మొరాయించి ప్రయాణీకులు అసౌకర్యానికి గురవుతున్నారు. స్థానిక రాజాం బస్టాండ్ పరిస్థితి చాలా అధ్వాన్నంగా తయారైంది. విపరీతమైన గోతులు, గుమ్ములతో ప్రయాణీకుల పాట్లు వర్ణనాతీతం. బస్టాండ్ ఆవరణలో వర్షపునీరు నిలిచిపోయి దుర్గంధం తలపిస్తూ దోమలు, ఈగలతో ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నారు. కనీసం జిల్లా అధికారులైనా స్పందించి అత్యవసర నిధులు మంజూరు చేసి కనీసం రోడ్లు గుంతలు కప్పించాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

## పాముకాటుకు గురైన మహిళ

వంగర, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



వంగర మండలం సీతారాంపురంలో కాంబోతుల లక్ష్మి (42) అనే మహిళ తన వ్యవసాయ పనుల నిమిత్తం పొలంలోకి వెళ్లారు. తన పనిలో నిమగ్నమై ఉన్న సమయంలో పాము కరిచిందని తెలిపారు. వెంటనే 108 కి సమాచారం ఇవ్వగా 108 సిబ్బంది రాజారావు, సంతోష్‌లు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని బాధితురాలికి సపర్యలు చేసి ప్రథమ చికిత్స అందించారు. వ్యవసాయ పొలంలో ఉన్న గుర్తు తెలియని పాము కరవడం వలన ఆమెను రాజాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ప్రాణాపాయ స్థితి ఏమీ లేదని డాక్టర్ తెలియజేసినట్లు వారు తెలిపారు.

## అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తుల వెల్లువ

వీరఘట్టం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

మండలంలోని ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులకు ధరఖాస్తులు వెల్లువులా వచ్చాయి. హుస్సేన్‌పురం, కంబరవలస, వీరఘట్టం గ్రామాల్లో అంగన్వాడీ కార్యకర్తలు పోస్టులకు సంబంధించి 35 ధరఖాస్తులు, బొడ్లపాడు, ఆడారు గ్రామాల్లో ఆయా పోస్టులకు ధరఖాస్తులు వచ్చినట్లు ఇన్‌చార్జ్ ఐసిడిఎస్ పిఒ యు.పూర్ణిమ సోమవారం విలేకర్లుకు తెలిపారు.

## బాదుడే బాదుడు

సంతకవిటి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం సృష్టిస్తున్న రక్తపాతం, పెంచుకుపోతున్న అధిక ధరలు భరించలేక అన్ని వర్గాలకు చెందిన వారు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా జగన్మోహన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజానీకం బుద్ధి చెప్పే రోజులు దగ్గర ఉన్నాయని మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ రాష్ట్ర తూర్పుకాపు చైర్మన్ కొల్ల అప్పలనాయుడు అన్నారు. మర్తివలస, సురవరం గ్రామాల్లో సోమవారం సాయంత్రం నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమానికి ఆయా గ్రామాల ప్రజలు స్వాగతం పలికారు. ఈ రెండు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులే ప్రజా ప్రతినిధులుగా ఉన్నప్పటికి ఆయా గ్రామాల ప్రజలు కొండ్రు, అప్పలనాయుడుకు నుదుట తిలకం దిద్దారు.

## ముస్లీం మైనార్టీల సంక్షేమానికి కృషి చేయాలి

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



ముస్లీం మైనార్టీల సంక్షేమానికి కృషి చేయాలని స్థానిక ముస్లీం సంక్షేమ సమితి కోరింది. ఈ మేరకు రాష్ట్ర పశుసంవర్ధక మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు వినతిపత్రం అందజేశారు. సుమారు 150 కుటుంబాలు కమిటీగా ఏర్పడ్డాయని లాలాపేటలో సుమారు 22 ఎకరాల వక్ఫ్‌బోర్డు స్థలం సొంత స్థలంగా అమ్మకాలు జరుగుతున్నాయని దీనిపై విచారణ జరపాలని కోరారు. మైనార్టీ సంఘం నాయకులు జోహార్‌ఖాన్ ఆధ్వర్యంలో ముస్లీం ప్రతినిధులు ఎన్.ఎ.అబ్దుల్, అలీంఖాన్, మస్తార్ షరీఫ్, అబ్దుల్ మున్నన్, పర్వేష్‌ఖాన్, సయ్యదా సుల్తానా, ప్రేమ్‌సత్తార్‌ఖాన్, అలీంఖాన్, ఎస్.టి.మున్నా, తదితరులు పాల్గొన్నారు.

## శ్యాం కుటుంబానికి 'నర్తు' పరామర్శ

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



మండలం బాలకృష్ణాపురం పంచాయతీ మునిభద్ర లక్ష్మీపురం గ్రామానికి చెందిన కోట శ్యాం అనే విద్యార్థి ఇటీవల అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మందస మండలం కుంటికోట వద్ద ఓ ప్రైవేటు పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న శ్యాంసుందర్ రైలు పట్టాలపై మృతదేహంగా కనిపించాడు. ఈ విషయం తెలిసి రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ నర్తు రామారావు స్వగ్రామానికి వెళ్లి తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చారు. పరామర్శించిన వారిలో కవిటి మాజీ ఎంపిపి నర్తు చామంతి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, పిట్ట మామయ్యరెడ్డి, మోహన్‌దాస్, భాస్కర్‌రెడ్డి, త్రినాధ్ బిసాయి, చిరంజీవి, కోట రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్‌డే

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో గ్రాండ్‌పేరెంట్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ గేదెల కన్నంనాయుడు ఆధ్వర్యంలో విద్యార్థుల అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలతో మనవరాళ్లు, మనవళ్లుతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. విచిత్ర వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఆట పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్ఆర్సిఐ స్టేట్ కోఆర్డినేటర్‌గా దుర్గాప్రసాద్

కవిటి, సెప్టెంబరు12ప్రభాతవార్త:



హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్రకోఆర్డినేటర్‌గా జిల్లాకు చెందిన గొండ్యాల దుర్గాప్రసాద్ నియామకం అయ్యారు.ఈమేరకు సంస్థ చైర్మన్ రవీంద్రకుమార్ నియామక ఉత్తర్వులు జారీచేసారు.జాతీయ ప్రధానకార్యదర్శి డాక్టరు దేవభూషణరావు ఈ ఉత్తర్వులను దుర్గాప్రసాద్‌కు అందజేయడం జరిగింది.రెండున్నర దశాబ్దాలుగా జర్నలిస్ట్‌గా,తెలుగురాష్ట్రాల్లో న్యూస్ హెడ్‌గా పనిచేసి చేస్తున్నారు.కవిటిమండలం బెజ్జిపుట్టుగ గ్రామానికి చెందిన గొండ్యాల దుర్గాప్రసాద్‌ను హెచ్ఆర్సిఐ రాష్ట్రకోఆర్డినేటర్‌గా నియామకంపట్ల స్పీకరు తమ్మినేని సీతారాం,మంత్రులు బొత్స సత్యంనారాయణ,సీదిరి అప్పల రాజు, టిడిపి రాష్ట్రఅధ్యక్షులు కింజరాపు అచ్చెంనాయుడు,అలానే జెడ్పి చైర్మన్ పిరియా విజయసాయి రాజు,ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టరు బెందాళం ఆశోక్,వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాలరావు,ప్రతినిధులు పరమేశ్వరరావు,జోగినాయుడుతోపాటు పలువురు అభినందనలు తెలిపారు.




# కృష్ణంరాజుకు కన్నీటి వీడ్కోలు



సీనియర్ నటుడు, రెబల్‌స్టార్ కృష్ణంరాజు అంత్యక్రియలు సోమవారం అభిమానులు, కుటుంబ సభ్యులు, ఫిల్మ్‌ఇండస్ట్రీ ప్రముఖుల కన్నీటి వీడ్కోలు మధ్య జరిగాయి.. సోమవారం మధ్యాహ్నం వరకు కృష్ణంరాజుభౌతిక కాయాన్ని అభిమానుల సందర్శనార్థం ఆయన ఇంటి వద్దనే ఉంచారు. సాయంత్రం ప్రభుత్వ లాంఛనాలతో కృష్ణంరాజు అంత్యక్రియలు జరిగాయి.. మెయినా బాద్, కనకమామిడి ఫామ్‌హౌస్‌లో ఆయన పార్థీవదేహానికి ప్రభాస్ సోదరుడు ప్రబోధ్ అంత్యక్రియలు







నిర్వహించారు.. అధికారిక లాంఛనాల్లో భాగంగా పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపి, కృష్ణంరాజుకు గన్ సెల్యూట్ చేశారు. కాగా అభిమాన నటుడి పార్థీవదేహాన్నికడసారి చూసేందుకు ఫామ్‌హౌస్‌కు భారీగా తరలివచ్చారు. సినిమా ప్రముఖులు, అభిమానులు, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు.. భద్రతా కారణాల దృష్ట్యా అభిమానులను, ఇతరులను అంత్యక్రియలు జరుగుతున్న ఫామ్‌హౌస్‌లోకి పోలీసులు అనుమతించలేదు.





కృష్ణంరాజుకు 'మెగా 154' టీం ఘననివాళి

## సూపర్‌స్టార్ మాసీ రగ్డ్ అవతార్‌లో..

సూపర్‌స్టార్ మహేష్‌బాబు, ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఎస్ఎస్ఎంబి 28 చిత్రం కోసం కలిశారు.. తాత్కాలికంగా ఎస్ఎస్ఎంబి 28 అని టైటిల్ పెట్టారు. కాగా ఈచిత్రంలో మహేష్ సరసన హీరోయిన్‌గా పూజాహెగ్డే నటిస్తోంది.. తాజా సమాచారం ప్రకారం.. సోమవారం హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఈసినిమా ప్రిన్సిపల్ ఫొటోగ్రఫీ అధికారికంగా ప్రారం



భించారు.. ఈమేరకు నిర్మాత నాగవంశీ తన సోషల్‌మీడియా ద్వారా ఒక ఫొటోను షేర్‌చేశారు. ఎపిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సోమవారం ప్రారంభమైందని అన్నారు. మాసీ, రగ్డ్ అవతార్‌లో సూపర్‌స్టార్ మహేష్‌బాబు ఉన్నట్టు తెలిపారు. అంతేకాదు ఇంకా ఇలాంటి సర్‌ప్రైజ్‌ల కోసం వేచిఉండండి అంటూ పేర్కొన్నారు.. మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తామని అన్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై ఈచిత్రం రూపొందుతోంది.. థమన్ సంగీతం అందిస్తున్నారు.

## 'గాడ్‌ఫాదర్' నుంచి సత్యదేవ్ లుక్



మెగాస్టార్ చిరంజీవి క్రేజీ ప్రాజెక్టు గాడ్‌ఫాదర్‌కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. బాలీవుడ్ స్టార్‌హీరో సల్మాన్‌ఖాన్ ఈ మూవీలో పవర్‌ఫుల్ రోల్‌లో కన్పించనున్నారు. చిరంజీవి పాత్రను పరిచయం చేస్తూ ఇటీవల విడుదలైన గ్లింప్స్, టీజర్‌నకు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే.. సోమవారం ఈసినిమాలో సత్యదేవ్ పాత్ర లుక్‌ను విడుదల చేశారు.. ఇందులో సత్యదేవ్, జేదేవ్ పాత్రను పోషిస్తున్నారు.. ఫస్ట్‌లుక్‌లో రాజకీయ నేతగా చాలా హుందాగా కన్పించారు. ఈచిత్రంలో నయనతార, పూరిజగన్నాధ్, ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తు న్నారు.. మోహన్‌రాజా దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రాన్ని ఆర్‌బి చౌదరి, ఎన్వీ ప్రసాద్ నిర్మిస్తున్నారు.. కొణిదెల సురేఖ సమర్పిస్తున్నారు.. భారీస్థాయిలో ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ ఏడాది అక్టోబర్ 5న దసరా కానుకగా ఈచిత్రం విడుదల కానుంది.

## ప్రీరిలీజ్ ఈవెంట్‌కు రంగం సిద్ధం

విలక్షణ చిత్రాల తర్వాత హీరో సుధీర్‌బాబు ప్రముఖ దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణతో చేస్తున్న చిత్రం 'అ అమ్మాయిగురించి మీకు చెప్పాలి'... సెప్టెంబర్ 16న ఈచిత్రం విడుదల కానుంది.. ఈచిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటించింది.. రిలీజ్ డేట్ దగ్గర పడటంతో ప్రీరిలీజ్




ఈవెంట్‌కు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం 6గంటలకు హైదరాబాద్‌లోని జెఆర్‌సి కన్వెన్షన్స్‌లో ఈ కార్యక్రమం జరగనుంది.. ముఖ్యఅతిథిగా ఎవరనేదానిపై క్లారిటీ రావాల్సి ఉంది.. రొమాంటిక్ డ్రామాలో రూపొందుతోంది. మైత్రీ మూవీ మేకర్స్‌తో కలిసి బెంచ్‌మార్క్ స్టూడియోస్ బ్యానర్‌పై ఈసినిమాను నిర్మిస్తున్నారు.. వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు.

## చాలా బాగుంది.. సాంగ్ రిలీజ్

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. రాజావారు రాణిగారు. ఎస్ఆర్ కల్యాణ మండపం , సమ్మతే చిత్రాలతో అలరించిన ఆయన హీరోగా ఇపుడు 'నేను మీకు బాగా కావాల్సిన వాడిని' అనే చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. కోడి రామకృష్ణ కుమార్తె కోడి దివ్యదీప్తి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. ఈసినిమాకు శ్రీధర్ గాదే దర్శకత్వం వహిస్తున్నారు. ఈమూవీకి మెలొడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈసినిమా



పాటలకు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈచిత్రం నుంచి చాలా బాగుంది.. అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు.. ఈ పాట వింటుంటే ఇది మెలొడీ సాంగ్ అని అర్థమవుతోంది.. అలాగే ఈ ట్రైలర్‌కు కూడ మంచి స్పందన వచ్చింది.. కిరణ్ ఈసినిమాలో క్యాబ్ డ్రైవర్‌గా కన్పించనున్నారు. ప్రముఖ దర్శకుడు, నటుడు ఎస్వీకృష్ణారెడ్డి ఈసినిమాలో కన్పిస్తున్నారు. కిరణ్ అబ్బవరంతోపాటు కొరియోగ్రాఫర్ బాబా భాస్కర్ కూడ కన్పించనున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈచిత్రంలో కిరణ్‌కు జోడీగా సంజనా ఆనంద్ హీరోయిన్‌గా నటించింది.. కమర్షియల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం ఈనెల 16న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## 'నేను స్టూడెంట్ సార్'



స్వాతిముత్యం సినిమాతో అరంగేట్రం చేస్తున్న యంగ్ హీరో బెల్లంకొండ గణేష్ తన రెండో సినిమాను ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో చేస్తున్నారు.. బ్యానర్ నుంచి ప్రొడక్షన్ నెంబర్2గా వస్తున్న చిత్రమిది.. తొలిచిత్రం నాంది విమర్శకుల ప్రశంసలు అందుకోవటంతోపాటు కమర్షియల్‌గా విజయవం తమైంది.. నాంది సతీష్ వర్మ మరో డిఫరెంట్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. దర్శకుడు సాయితేజ శిష్యుడు రాఖీ ఉప్పలపాటి ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. దర్శకుడు కృష్ణ చైతన్య కథను అందించారు. ఈచిత్రానికి సంబంధించిన టైటిల్, ఫస్ట్‌లుక్‌ను నిర్మాతలు విడుదల చేశారు. ఈచిత్రానికి నేను స్టూడెంట్‌సార్.. అనే టైటిల్‌ను ఫిక్స్‌చేశారు.. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో గాయపడిన గణేష్ తన స్టూడెంట్ ఐడెంటిటీ కార్డును చూపుతుండగా, అతనిచుట్టూ తుపాకులు గురిపెట్టటం ఇంట్రెస్టింగ్‌గా ఉంది.. సముద్రఖని, సునీల్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. మహతిస్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. సినిమా షూటిం గ్ మొత్తం పూర్తయింది.. ప్రస్తుతం ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది..

## 'నెక్ట్స్ లెవల్' టైటిల్‌కు తగ్గట్టుగానే...



తాహిర్, పల్లవి హీరోహీరోయిన్లుగా బత్తిని ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మాత బి.నరేష్‌కుమార్‌రెడ్డి నిర్మించిన చిత్రం నెక్ట్స్‌లెవల్. ఈచిత్రంతో గోపీ చేవెళ్ల దర్శకుడిగా పరిచయం అవుతుండగా, శ్రీనివాస్ వంగపల్లి సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ని ప్రముఖ నిర్మాత విఎన్ ఆదిత్య విడుదల చేశారు.. అనంతరం ఆదిత్య మీడియాతో మాట్లాడారు. ఈసినిమా విజయం సాధించి టైటిల్‌కు తగ్గట్టుగా ఆయన కూడ నెక్ట్స్‌లెవ్ ప్రొడ్యూసర్‌గా ఎదగాలని అందుకు ఈసినిమా పునాది కావాలన్నారు. చిత్ర నిర్మాత నరేష్‌కుమార్‌రెడ్డి, చిత్ర దర్శఖుడు గోపీ దేవెళ్ల, కోప్రొడ్యూసర్ శ్రీనివాస్ వంగపల్లి , హీరో తాహిర్, హీరోయిన్ పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## కొడైకెనాల్‌లో ఉత్కంఠ సన్నివేశాల షూటింగ్



ప్రముఖ తమిళ దర్శకుడు వెట్రిమారన్ దర్శకత్వంలో విలక్షణ నటుడు విజయ్ సేతు పతి, సూరి నటిస్తున్న చిత్రం విడుతలై... ఆర్ఎస్ ఇన్ఫొటైన్మెంట్ , రెడ్ జియంట్ మూవీ స్ పతాకంపై ఎల్రడ్ కుమార్, ఉదయ నిధి స్టాలిన్ ఈచిత్రాన్ని భారీ బడ్జెట్‌తో రెండు భాగాలుగా నిర్మిస్తున్న సంగతి తెలిసిందే.. తాజాగా ఈచిత్రంలో ఉత్కంఠభరిత సన్ని వేశాలను కొడైకెనాల్‌లోని పూంబరైలో చిత్రీ కరిస్తున్నారు. ఇందులో విజయ్‌సేతుపతి , సూరి ఇతర ఫైటర్లు కన్పించనుండగా, పీటర్ హెయిన్ భారీస్థాయిలో యాక్షన్‌కొరియోగ్రఫీ చేస్తున్నారు. బల్గేరియా నుంచి వచ్చిన కెమెరా సిబ్బంది దీన్ని ఉన్నత స్థాయిలో చిత్రీకరించ నున్నారు. తమిళ పరిశ్రమలోనే భారీ బడ్జెట్ చిత్రాల్లో మునుపెన్నడూ లేని విధంగా తెర కెక్కుతున్న విడుతలై.. చిత్రంపై ఆరంభం నుంచి అంచనాలు ఉన్నాయి.. ప్రముఖ నటులు, ప్రఖ్యాత నిర్మాణ సంస్థలు ఇందులో భాగం కావటంతోపాటు ఫస్ట్‌లుక్‌కు అనూహ్య స్పందన వస్తోంది. విజయ్ సేతుపతి, సూరితో ఆపటు భవాని శ్రీ, ప్రకాష్‌రాజ్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, రాజీవ్ మీనన్, చేతన్, ఇతర అగ్రతారలు ముఖ్యపాత్రలు చేస్తున్నారు.. ఈచిత్రానికి సంబంధించిన పాటలు, ట్రైలర్, ప్రపంచ వ్యాప్త విడుదల తేదీలను త్వరలో ప్రకటిస్తామని నిర్మాతలు తెలిపారు.



విజయనగరం వార్త

# అమ్మవారి పండుగ వస్తోంది.. రహదారులు బాగు చేయండి

## స్పందనలో టీడీపీ వినతి



విజయనగరం (ప్రభాతవార్త) :

వచ్చే నెల రెండో వారంలో జరుగనున్న శ్రీ పైడితల్లి అమ్మవారి పండగ దగ్గర పడుతుం డడంతో రానున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా రహదారులను బాగు చేయాలని తెలుగుదేశం పార్టీ కోరింది. ఈమేరకు ఒక వినతిపత్రాన్ని కలెక్టరేట్ స్పందన కార్యక్రమంలో కలెక్టర్ ఎ.సూర్యకుమారికి అందజేశారు. అక్టోబర్ 10, 11 తేదీల్లో ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారి పండగ జరుగుతుందని, ఇందుకు యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కలెక్టర్‌ను కలసి రహదారుల సమస్యలను తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కనకల మురళి, నగర పార్టీ అధ్యక్షులు కర్రోతు నర్సింగరావు మీడియాతో మాట్లాడుతూ గత రెండేళ్లుగా కరోనా వలన ప్రత్యక్షంగా అమ్మవారి సిరిమాను జాతరలో భక్తులు పాల్గొనలేకపోయారన్నారు. అయితే ఈ ఏడాది కరోనా మహమ్మారి తగ్గుముఖం పట్టడం వలన పెద్ద ఎత్తున భక్తులు లక్షల సంఖ్యలో అమ్మవారి దర్శనానికి, సిరిమాను జాతరకు తరలివచ్చే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నామన్నారు. అయితే జిల్లా కేంద్రంలోని శ్రీ పైడితల్లి అమ్మవారి కోవెలకు వచ్చే ప్రధాన రహదారులు చాలా అధ్వాన్నంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారులను పండగకు ముందు బాగుచేయాలని కోరారు. కలెక్టర్ కూడా సానకూలంగా స్పందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి ప్రసాదుల ప్రసాద్, పార్టీ నాయకులు గొల్లకోటి శివ, రొంగలి రామారావు, కోండ్రు శ్రీను, రాజశేఖర్, కంది మురళీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ ఎమ్మెల్యేపై టీడీపీ ఫిర్యాదు



విజయనగరం (ప్రభాతవార్త):

గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని చేసిన వ్యాఖ్యలను టీడీపీ తీవ్రంగా ఖండించింది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కుటుంబంపైన చేసిన వ్యాఖ్యల పట్ల టీడీపీ తీవ్ర అభ్యంతరం వ్యకత ం చేస్తూ సోమవారం సాయంత్రం టౌన్ డిఎస్పీ త్రినాధరావుకు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, మీడియా కోఆర్డినేటర్ బొద్దుల నర్సింగరావు తదితరులు మాటాల్డఉతూ శాసనసభ్యుడై ఉండి హుందాగా వ్యవహరించాల్సిన గుడివాడ శాసనసభ్యులు కొడాలి వెంకటేశ్వరరావు (నాని) పదేపదే మాట్లాడుతున్న తీరు సరైనది కాదన్నారు. చంద్రబాబునాయుడు కుటుంబ సభ్యులను కించపరిచే విధంగా చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నామన్నాఉ. కొడాలి నాని మాట్లాడుతున్న తీరు ప్రజాస్వామ్యానికి మంచిదికాదన్నారు. ప్రజలందరూ ఆయన మాటలను చూసి ఖండిస్తున్నారన్నారు. ఏ కుటుంబం ఎటువంటిదో అందరికీ తెలుసునని, కొడాలి నాని తీరు మార్చుకోకపోతే సభ్యసమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగరపార్టీ అధ్యక్షులు కర్రోతు నర్సింగరావు, ముద్దాడ చంద్రశేఖర్, కోండ్రు శ్రీను, రాజునాయుడు, ఆర్.అప్పలనాయుడు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబించేలా విజయనగరం ఉత్సవాలు



విజయనగరం (ప్రభాత వార్త) :

విజయనగరం సంస్కృతీ సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను, కళారంగ విశిష్టతలను ప్రతిబింబించేలా విజయనగరం ఉత్సవాలను నిర్వహిద్దామని దానికిగాను అన్ని విభాగాల అధికారులు, ప్రజలు సిద్ధంగా ఉండాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. కరోనా కారణంగా గత రెండు సంవత్సరాలు అమ్మవారి జాతరను సంతృప్తికర స్థాయిలో జరిపించుకోలేకపోయామని కావున ఈ ఏడాది అన్ని రకాల ప్రదర్శనలకు, కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ అంగరంగ వైభవంగా పైడితల్లి జాతరను చేసుకందామని పిలుపునిచ్చారు. అమ్మవారి పండగలో భాగంగా అక్టోబర్ 9 నుంచి 11వ తేదీ వరకు విజయనగరం ఉత్సవాలను నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఇప్పటి నుంచే ప్రణాళికాయుతంగా వ్యవహరించాలని, తగిన చర్యలు ప్రారంభించాలని స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం జరిగిన ఉత్సవాల సమన్వయ కమిటీ సమావేశంలో పేర్కొన్నారు. ఉత్సవాల నిర్వహణలో అనుసరించాల్సిన విధివిధానాలపై మార్గనిర్దేశకాలు జారీ చేశారు. ఏయే విభాగం ఏయే కార్యక్రమాలు చేపట్టాలో దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామిలతో కలిసి సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ పలు అంశాలపై సూచనలు చేశారు. అమ్మవారి జాతర, విజయనగరం ఉత్సవాలు విజయవంతం కావడానికి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. పైడితల్లి అమ్మవారి పండగ ప్రారంభం రోజున అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ అమ్మవారి ఆలయం నుంచి ఆనందగజపతి ఆడిటోరియం వరకు భారీ ర్యాలీ నిర్వహించేందుకు కమిటీ నిర్ణయించింది. ర్యాలీలో భాగంగా వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని జెడ్పీ చైర్మన్ సూచించారు. ర్యాలీగా వెళ్లిన వారంతా ఆనందగజపతి ఆడిటోరియం మీదుగా సాగాలని, అనంతరం ఆడిటోరియంలో ఉత్సవాల ప్రారంభ సూచకంగా ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. అతిరధ మహారధుల ప్రంసగాలతో సంప్రదాయ కార్యక్రమాలతో అటు అమ్మవారి పండగ, ఇటు విజయనగరం ఉత్సవాలు ప్రారంభమవుతాయని జెడ్పీ చైర్మన్ పేర్కొన్నారు. అయోధ్య మైదానంలో మ్యూజికల్ నైట్స్ కార్యక్రమం, వివిధ స్టాళ్ల ఏర్పాటు, అలరింపజేసే ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మ్యూజికల్ నైట్స్ కార్యక్రమానికి సినీ తారలను ఆహ్వానించాలని నిర్ణయించారు. పులివేషాలు, ఫైర్ షోలు యధావిధిగా జరిపించాలని పేర్కొన్నారు.

సమన్వయంతో ముందుకెళ్దాం :అన్ని విభాగాల అధికారులు, ప్రజలు సమన్వయంతో ముందుకెళ్లి ఉత్సవాలను విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి పేర్కొన్నారు. సమావేశంలో భాగంగా కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణలో, అమ్మవారి జాతరలో ఏయే విభాగాలు ఏయే బాధ్యతలను నిర్వర్తించాలి అనే అంశాలపై మార్గనిర్దేశం చేశారు. సమన్వయ కృషితో ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిఆర్వో గణపతిరావు, ఆర్డీఓ సూర్యకళ, వివిధ విభాగాల జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐపై దర్యాప్తు చేసి చర్యలు చేపట్టాలి



పాచిపెంట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

బాధ్యతగల పోలీస్ అధికారి స్థానంలో ఉండి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న పాచిపెంట ఎస్.ఐ ఎం.వెంకటరమణపై దర్యాప్తు చేసి చర్యలు చేపట్టాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొరజన్ని సింహచలం, స్థానిక ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన పాచిపెంట మండలపరిషత్ కార్యాలయంలో గల ఎంపిపి చాంబర్‌లో ఆదివారం ఎంపిపి ప్రతినిధి ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడాల్సి ఒక పోలీసు అధికారి అవినీతి అక్రమాలకు పాల్పడటం చాలా బాధాకరమన్నారు. మండలంలో నాటుసారా, గుట్కా వ్యాపారాలు విచ్చలవిడిగా సాగుతున్నప్పటికీ కనీసం పట్టించుకోవడం లేదని, అంతేకాకుండా వారి నుంచి పెద్ద మొత్తంలో బేరసారాల కుదుర్చుకుని నాటుసారా, గుట్కా, వ్యాపారులకు సహకరిస్తున్నారని ఆరోపణలు విరివిగా వినిపిస్తున్నాయి. ఒడిసా నుంచి పాచిపెంట మండలం మీదుగా గంజాయి పెద్ద ఎత్తున తరలి శెలుతున్నప్పటికీ కనీసం పట్టించుకోవడం లేదన్నారు. అంతేకాకుండా మండలంలో పెద్ద మొత్తంలో ఇసుక అక్రమ రవాణా సాగుతుందని, పలు పత్రికల్లో అనేక కథనాలు వచ్చినప్పటికీ కూడా ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోకుండా, ఇసుకాసరులకు కొమ్ముకాస్తు, వారి నుంచి కమిషన్‌లు తీసుకుంటూ వారికి అండగా నిలుస్తున్నారన్నారు. ఇదే విషయంపై వైఎస్సార్ సిపి జిల్లా కార్యదర్శి ఎంపిపి ప్రతినిధి పాచిపెంట వీరంనాయుడు ఎస్.ఐ ని ప్రశ్నించగా నాకు నచ్చినట్లు చేస్తానని మీకు నచ్చిన వారికి ఫిర్యాదు చేసుకోమనడం గమనార్హం. ప్రజాప్రతినిధి అనే గౌరవం లేకుండా మాట్లాడారన్నారు. మండలంలో కొంతమంది బాదితులు, పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేస్తే మొదటి కేసు నమోదు చేసే, అనంతరం ముద్దాయితో బేరం కుదుర్చుకుని బాదితుడిని రాజీకి రావాలని లేదంటే తిరిగి నీపై కేసులు నమోదు చేస్తామని బెదిరించి భయబ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. మొదగ సర్పంచ్, మజ్జి సింహాచలంపై మండల కేంద్రానికి చెందిన ఒక వ్యక్తి దాడి చేస్తే, వెంటనే సింహాచలం పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే కనీసం ఏడు రోజులు పాటు కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. ఈయనతో పాటు శ్రీరాము కానిస్టేబుల్ కూడా అవినీతికి పాల్పడుతున్నారని వీరివురుపై అనేక అనుమానాలు ఉన్నాయని వెంటనే వీరిని బదిలీ చేయాలన్నారు. వీరిపై డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొరకు, ఎస్పీకి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సిపి మండల పార్టీ అధ్యక్షులు గొట్టాపు ముత్యాలనాయుడు, మాజీ వైస్ ఎంపిపి త్తికాయల గౌరీశ్వరరావు, స్థానిక ఎంపిటిసి దండి ఏడుకొండలు, వైఎస్సార్‌సిపి జిల్లా కార్యదర్శి కలువలపల్లి పెద్దబాబు, పాంచాలి మాజీ సర్పంచ్ శనాపతి నారాయణరావు పాల్గొన్నారు.

# గణపతి ఆశీస్సులతో ప్రజలు సుబిక్షంగా ఉండాలి

గరివిడి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

గణపతి ఆశీస్సులతో ప్రజలంతా క్షేమంగా ఉండాలని గరివిడి మండల జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు అన్నారు. గణనాథుని నవరాత్రోత్సవాలు ముగింపు సందర్భంగా గరివిడిలోని బి.పి కాలనీ ఇతర కాలనీల్లో ఆయన నిమజ్జనోత్సవాల్లో పాల్గొన్నారు. గణనాధుని ఆశీస్సులతో ప్రతీ ఇంట ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలన్నారు. ప్రజల సుబిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యువతీ యువకులు, నిర్వాహకులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అక్కడి వారిని అలరించాయి. భక్తులు పెద్దఎత్తున పాల్గొని వినాయకుడుని దర్శించుకున్నారు. కాగా గరివిడిలో ఆదివారం జరిగిన ప్రసాద వితరణ కార్యక్రమంలో ఎస్.ఎం.ఎస్ డైరెక్టర్ వాకాడ గోపి, పి.కుమార్ తదితరులు పాల్గొన్నారు. నిమజ్జనోత్సవంలో అల్లం కనకేశ్వరరావు, ఉప్పు శ్రీను, ఇతర స్థానిక ప్రజాప్రతినిదులు పాల్గొని ఆటపాటలలో భక్తులను అలరింపజేశారు.

# కొడాలి నానిని వెంటనే అరెస్టు చేయాలి



శృంగవరపుకోట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

మీకు దమ్ము, ధైర్యం ఉంటే చంద్రబాబును రాజకీయపరగా ఎదుర్కొండి అంతే తప్పా తెరచాటు నుంచి ఒక చిల్లర వ్యక్తితో తిట్టించడం ఇది ముఖ్యమంత్రి పదవికి తగునా అని ఎస్.కోట నియోజకవర్గ టిడిపి పార్టీ మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ఆరోపించారు. ఇటీవల వైసిపి పార్టీ మాజీ మంత్రి కొడాలినాని, చంద్రబాబు,లోకేష్‌బాబులపై తీవ్ర పదజాలంతో దూషించడం, అనుచిత వ్యాఖ్యానాలకు నిరసనలు వ్యక్తం చేస్తూ సోమవారం ఎస్.కోట పోలీస్‌స్టేషన్ కొడాలి నానిని వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం కోళ్ళ విలేకర్లతో మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజల్లో చంద్రబాబు ఎదుగుదలను జీర్ణించుకోలేక రాజకీయంగా ఎదుర్కొలేక ముఖ్యమంత్రి జగన్ చంద్రబాబుపై వ్యక్తిగతంగా కుటుంబంపైన విమర్శలకు దిగుతున్నారని, సభ్యత సంస్కారంలేని కొడాలి నానితో తీవ్ర పదజాలంతో తిట్టించడం ఎంతవరకు సమంజసమన్నారు. భూతులు తిడితే ఓట్లు రావాని, ముందు ప్రజల మనసులను గెలవాలని అది ఒక్క చంద్రబాబుకే చెల్లిందన్నారు. మీ అవినీతి రాజకీయాలకు కాలం చెల్లె రోజులు దగ్గర పడ్డాయన్నారు. పెద్దలన్నా, మహిళలన్నా కొడాలి నానికి గౌరవం లేదని అలాంటి వ్యక్తి ఎమ్మెల్యేగా మంత్రిగా ఎన్నికవవ్వడం దురదృష్టకరమన్నారు. అందువలన కొడాలి నాని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నామని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిప్యూటీ సిఎంకు మహిళల అభిమానం



సాలూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలలో డిప్యూటీ సిఎం రాజన్న దొరకు మహిళలు హారతులు పట్టి, ఆయ నపై పూలు విసిరారు. ఘనంగా స్వాగతం పలకడంలో పోటీ పడి తగ్గేదేలే అంటున్నారు. అలాగే సోమవారం మండలంలో కరకవలస, గుర్రపువలస, కొమ్మానవలస గ్రామాల్లో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి రాజన్నదొరకు మెడలో మాలలు వేసి నీరాజనాలతో మహిళలు స్వాగతం పలికి తమ అభిమాన్ని చాటుకున్నారు. అనంతరం ఆ గ్రామాల్లో ఉంటున్న గిరిజన మహిళలు దింసా నృత్యం చేస్తూ ఉంటే డిప్యూటీ సిఎం ఎంతో ఆనందంగా తిలకించారు. అనంతరం గ్రామాలలో ఉన్న ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో అని ఆరా తీశారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మహిళలు ఎదుగుదలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు రాజకీయంగా పదువులు అచ్చి ఎంతో ప్రోత్సహిస్తున్నారని అలాగే అవ్వతాతలు అక్క చెల్లెలు, ప్రతిఒక్కరూ జగనన్న అదరించి దీవించాలని ఈ సందర్భంగా కోరారు. మండల వైస్ ఎంపిపి రెడ్డి సురేష్, ఎఎంసి చైర్మన్ దండి అనంతకుమారి, శ్రీనివాసరావు, పాలవలస రామ, వైకాపా లీడర్లు కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, పెద్దఎత్తున గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# అటకెక్కిన గిరిజన విద్య



మెంటాడ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

మెంటాడలో అధికారులు, ప్రజాప్రతినిధులు మారుతున్నారు గానీ గిరిజన గ్రామాల్లో సౌకర్యాలు మాత్రం పూజ్యం. మండలంలోని లోతుగెడ్డ పంచాయతీ పరిధిలో గల కొండపర్తి, బాడవ గిరిజన గ్రామాల గిరిజనులకు విద్యా అందని ద్రాక్షగా మారింది. దీనంతటికీ ప్రదాన కారణం ఆదార్ కార్డు లేకపోవడమే చదువుకోవాలన్న ఆశ ఉన్నప్పటికీ ఆశలు అడియాసలయ్యాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందాలని ప్రభుత్వ పక్కగా ఇస్తున్నప్పటికీ గిరిజన గ్రామాల గిరిజనులకు మాత్రం అందడం లేదు దీంతో గత్యంతరం లేక పశువుల కాపరి లాగా మారుతున్నారు. బాల్యంలోనే విద్యకు దూరమవుతున్న వీరిని అధికారులు గాని ప్రజాప్రతినిధులు గాని కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో గ్రామాల విద్య మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా మారింది. ఎప్పటికైనా ప్రజాప్రతినిదులు అదికారులు స్పందించి విద్యకు దూరమవుతున్న విద్యార్థులకు విద్యనందించే ఏర్పాట్లు చేయాలని గిరిజన గ్రామాల గిరిజనులు కోరుతున్నారు.

# వెనువెంటనే సమస్యలు పరిష్కారం



కురుపాం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

సమస్యలు తమ దృష్టిలోకి వచ్చిన వెంటనే అక్కడ పరిష్కరిస్తున్న మాజీ ఉప ముఖ్యమంత్రి కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి పరిష్కరిస్తున్నారు. సోమవారం కురుపాం పంచాయతీ చెరువు కొమ్మవలస, శివ్వన్నపేటలో కొన్ని వీధులలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. చెరువు కొమ్మవలసలో ఎమ్మెల్యే పుష్పశ్రీవాణికి ఘనంగా సన్మానించారు. ఆ గ్రామంలో రెవెన్యూ సమస్య ఆమె దృష్టిలోకి వచ్చిన వెంటనే అధికారులకు పిలిచి అక్కడే పరిష్కరించడంతో గ్రామస్తులు జేజేలు కొట్టారు. అలాగే శివ్వన్నపేటలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ సక్రమంగా అందుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే అక్కడే అధికారులకు అడిగి పరిష్కారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజాత, సర్పంచ్ గార సుజాత, ఎంపిటిసిలు బంగారునాఉడు, స్వామి, కో ఆప్షన్ సభ్యులు నిషార్, జిలాని, ఉపసర్పంచ్‌లు ఆదిల్, మాజీ జడ్పీటీసీ కోటేశ్వరరావు, ఎ.ఎం.సి చైర్మన్ వెంకటరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధుల సహాయం కోసం హెల్ప్‌లైన్

పార్వతీపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



వృద్దుల సహాయం కోసం హెల్ప్‌లైన్ నెంబర్ 14567 వినియోగించుకోవాలని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వి.విద్యాసాగర్ నాయుడు తెలిపారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో జాతీయ వృద్దుల హెల్ప్‌లైన్ 14567 పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధాశ్రమాలు, సంరక్షణ కేంద్రాలు, కార్యాచరణ కేంద్రాలు, ఆసుపత్రులు తదితర వివరాల కోసం, పెన్షన్ చట్టపరమైన సమస్యలపై సలహాలు సూచనలకు కోసం, బావోద్వేగమైన విషయాలను హెల్ప్‌లైన్‌తో పంచుకోవడం కోసం ఎల్డర్ లైన్ అందుబాటులో ఉందని తెలిపారు. వృద్దులను హింసించిన,ఆ ఇంటి నుంచి బయటకు గెంటి వేయబడిన హెల్ప్‌లైన్లు లైన్ సేవలను ప్రజలకు తెలియపరిచేలా చేయాలని సూచించారు. అలాగే వృద్దులు, తల్లిదండ్రులు ఈ హెల్ప్‌లైన్ 14567 సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి.సిఐ ఎన్.శ్రీనివాసరావు, పాలకొండ సిఐ మురళీధర్, జాతీయ వృద్దుల హెల్ప్‌లైన్ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ టి.తిరుపతిరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 16న జాబ్‌మేళా

పార్వతీపురం రూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

పార్వతీపురం మన్యం జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు జిల్లా యంత్రాంగం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల 16వ తేదీన మెగాజాబ్ మేళాను శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నారు. మెగా జాబ్‌మేళా పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళాను ఏర్పాటు చేశారు. జాబ్‌మేళలో సినర్జిస్ కాస్టింగ్ లిమిటెడ్, ఆపోలో ఫార్మసీ, సినాప్టిక్‌లాబ్స్, హెచ్.డి.ఎస్.సి, ఎస్.బి.ఐ కార్డ్స్, బ్యాంకు ఆఫ్ బరోడా, అవంటెల్ లిమిటెడ్, బాల్ బెవరేజ్ ప్యాకింగ్ ప్రైవేటు లిమిటెండ్ అనే 13 కంపెనీలో ఇందులో పాల్గొయని ఆయన తెలిపారు. 775 ఉద్యోగాల భర్తీ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నారని ఆయన వివరించారు. కంపెనీల ట్రైనీ ఉద్యోగాల నుంచి పార్మసిస్ట్, ఎగ్జిక్యూటివ్, రిలేషన ఎగ్జిక్యూటివ్, బ్రాంచ్ రిలేషన్ షిప్ మేనేజర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్ పొడ్రక్షన్ తదితర ఉద్యోగాలలో నియామకాలు చేపట్టనున్నాయన్నారు. రూ. పది నుంచి 25 వేల వరకు వేతనాలు లబించే ఉద్యగాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. 18 నుంచి 30 సంవత్సరాల వయస్సుగల పురుషులు, మహిళలు మేళాకు అర్హులని చెప్పారు. పదోతరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లమో డిగ్రీ, బిటెక్ వారి విద్యార్థులు కలిగి అభ్యర్థులు ఇందుకు అర్హులని ఆయన పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 6305110947 ఫోన్‌కు సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఒ ఆనంద్, సబ్ కలెక్టర్ భావన, జిల్లా రెవెన్యూ అదికారి జి.వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం షాదీతోఫా, కళ్యాణమస్తు

గరివిడి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :



వైఎస్సార్ కల్యాణమస్తు షాదీతోఫా పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన నేపథ్యంలో సోమవారం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి గరివిడికి చెందిన ముస్లింలు క్షీరాబిషేకం చేశారు. మండల కోఆప్షన్ సభ్యుడు ఇక్బాల్ నేతృత్వంలో ముస్లిం సంఘ ప్రతినిధులు మహిళలు జగన్ చిత్రపటానికి పాలాబిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. షాదీతోఫా పేరుతో లక్ష రూపాయలు ఇవ్వడం మైనారిటీలకు మేలు జరుగుతుందని వారుపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇక్బాల్‌తో పాటు జడ్పీటీసీ వాకాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మా హక్కులు, అధికారాలు మాకు కల్పించండి



మెంటాడ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

ఎంపిటిసిలకు ప్రభుత్వం కల్పించిన హక్కులు, అధికారాలు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు కల్పించడం లేదని టిడిపి ఎంపిటిసిలు ఆవేదన వ్యక _ం చేశారు. సోమవారం మెంటాడలో విలేకర్లకు సమావేశం ఏర్పాటు చేశారు. ప్రజా సమస్యల కోసం సర్వసభ్య సమావేశంలో గొంతు విప్పితే వైసిపి సర్పంచ్‌లు, ఎంపిటిసిల మీద దాడికి దిగుతున్నారన్నారు. ప్రభుత్వం కల్పించిన విధులు, నిధులు తమకు కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు కేటాయించిన ప్రభుత్వం భూములు బి.సిలకు బదలాయింపు చేయడం అన్యాయమని అన్నారు. వైసిపి ప్రజాప్రతినిధులు తమ పేరును పట్టాలు చేసుకున్నా అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని అన్నారు. వాటిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ వెంకటర రమణ, ఎంపిడిఒ త్రివిక్రమరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెదమేడపల్లి, ఎంపిటిసి రెడ్డి ఎర్నాయుడు, ఇప్పలవలస ఎంపిటిసి గుమ్మిడి ప్రవీణ్, ఆంధ్ర ఎంపిటిసి అప్పలనర్సమ్మ, జె.టి.పేట ఎంపిటిసి సిద్దల లక్ష్మి, టిడిపి సీనియర్ నేతలు గెద్ద అన్నవరం, జి.నాగేశ్వరరావు, రెడ్డి రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందనలు

పార్వతీపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :




రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యా యుల కు జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అబినందనలు తెలియజేశారు. సోమ వారం జిల్లా కలెక్టర్ కార్యాల యంలో జిల్లా కలెక్టర్‌ను రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు డోకిశీల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం.వాసుదేవరావు, ఎంపియుపి పాఠశాల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు జి.సూర్యనారాయణ, వి.వి.ఎస్.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ (సంస్కృతం) జె.బి.తురుమలాచార్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్ ఉపాద్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ మరింత మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లా నుంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఉత్తమ ఉపాధ్యాయులు స్ఫూర్తిదాయకంగా నిలవాలని కోరారు. ప్రభుత్వ ఉపాధ్యాయులతో విజ్ఞానానికి, నైపుణ్యానికి కోదవ లేదని పేర్కొంటూ గుణాత్మక, ప్రమాణిక విద్యనందించడమే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. సమాజానికి ముఖ్యంగా భావితరాలకు నైతిక విలువలు నేర్పడం ఆదర్శంగా నిలవాలని సూచించారు. ప్రతి ఏడాది రాష్ట్ర జాతీయ స్థాయిలో జిల్లా నుంచి ఉత్తమ ఉపాధ్యాయులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఒ ఆనంద్, సబ్ కలెక్టర్ భావన, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.



# పాముకాటుతో వ్యక్తి మృతి

వేపాడ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

మండలంలోని వావిలపాడు గ్రామంలో సోమవారం పాము కాటుకు గురై వ్యక్తి మృతి చెందాడు. ఇందుకు సంబందించి గ్రామస్తులు వల్లంపూడి పోలీసులు అందించిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పెనగంటి సన్యాసిరావు (58) తనకు నల్లబిల్లి రెవెన్యూలో ఆనంచారం చెరువు దిగువున ఉన్న పొలంలో వరి చేనును చూసేందుకు ఉదయం 10 గంటల ప్రాంతంలో వెళ్ళారు. పొలం గట్టుపై గడ్డి ఉండటంతో గడ్డిలో ఉన్న పాము కాటు వేసింది. పాము కాటు వేసిన విషయానిన గుర్తించిన సన్యాసిరావు ఇంటి ముఖం పట్టారు. పొలం సమీపంలో ఉన్న రహదారి వరకు వచ్చి కూర్చుండి పోయాడు. విషయాన్ని తెలుకున్న బాటసారి ఇంటికి దారి పెట్టారు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు సన్యాసిరావును దేవరాపల్లి జిల్లా కె.కోటపాడు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ వైద్యుల ప్రదమ చికిత్స అందిస్తుడగా సన్యాసిరావు మృతి చెందాడని తెలిపారు. సన్యాసిరావుది విజయనగరం జిల్లా వేపాడ మంలంలోని వావిలపాడు గ్రామం కావడంతో కోటపాడు ఆసుపత్రి వైద్యులు మృతదేహాన్ని ఎస్.కోట ప్రభుత్వాసుపత్రి తరలించారు. మృతుని భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వల్లంపూడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గడప గడపకు మన ప్రభుత్వం



శృంగవరపుకోట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

మండలంలోని తలారి సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పాల్గొని తలారీలో అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని అక్కడే పరిష్కారం చేవారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సండి సోమేశ్వరరావు, జడ్పీటీసీ ముమ్మూలూరి వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపిలు ఇందుకూరి సుధారాజు, పినిశెట్టి వెంకటరమణ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, వైఎస్సార్ సిపి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# టి20 ప్రపంచకప్‌కు భారత్‌జట్టు ఇదే



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా వేదికగా అక్టోబరునుంచి జరగనున్న టి20 ప్రపంచకప్ బరిలోకి దిగే భారత జట్టును బిసిసిఐ ప్రకటించింది. 15 మంది జట్టు వివరాలను చేతన్‌శర్మ నేతృత్వంలోని సెలక్షన్‌కమిటీ సోమవారం వెల్లడించింది. గాయాలతో జట్టుకు దూరం అయిన జస్‌ప్రీత్‌బుమ్రా, హర్షల్‌పటేల్‌లు జట్టులోకి వచ్చారు. ఆసియాకప్‌లో విఫలం అయిన ఆవేశ్‌ఖాన్‌పై వేటుపడింది. టీమ్ కాంబినేషన్ పరంగా యువ స్పిన్నర్ రవిబిష్ణోయ్‌ను కూడా టీమ్‌మేనేజ్‌మెంట్ పక్కనపెట్టి స్టాండ్‌బై ప్లేయర్‌గా ఎంపికచేసింది. మహ్మద్‌షమీ జట్టులోకి వస్తాడని అనుకున్నా బుమ్రా బ్యాకప్‌గా మాత్రమే ఉంచారు. ఆతనితోపాటు దీపక్‌చాహర్, రవిబిష్ణోయ్, శ్రేయస్ అయ్యర్‌లను స్టాండ్‌బై ప్లేయర్లుగా ఎంపికచేసారు. ఆసియా కప్‌బరిలోకి దిగిన జట్టులో కేవలం మూడు మార్పులుమాత్రమే చేసారు. గాయంతో దూరమైన రవీంద్రజడేజాస్థానంలో అక్షర్‌పటేల్‌ను తీసుకున్నారు.

రిషబ్‌పంత్‌ను పక్కనపెడతారని ప్రచారం జరిగినా లెఫ్ట్‌రైట్ కాంబినేషన్ నేపథ్యంలో దినేశ్‌కార్తీక్‌తో పాటు కొనసాగించారు. బౌలింగ్ విభాగంలో రెండు మార్పులుమినహా జట్టులో తీవ్రస్థాయిలో మార్పులు లేవు. ఇక బ్యాటింగ్ విబాగంలో కెప్టెన్‌శర్మతోపాటు కెఎల్‌రాహుల్, విరాట్‌కోహ్లీ సూర్యకుమార్ యాదవ్, దీపక్‌హుడా, హార్థిక్‌పాండ్యాలు తమస్థానాలు కొనసాగించారు. వాస్తవానికి జట్టును ప్రకటించేందుకు చివరి తేదీ ఈనెల 16వతేదీ అయినా ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా సిరీస్‌ల నేపథ్యంలో ముందుగానే సెలెక్టర్లుజట్టును ప్రకటించారు. గాయాలతో ఆసియాకప్‌కు దూరమైన హర్షల్‌పటేల్, జస్‌ప్రీత్‌బుమ్రా గాయాల అప్‌డేట్ కోసం ఇన్నాళ్లు వేచిచూసిన సెలక్టర్లుశనివారం ఫిట్‌నెస్ టెస్ట్ క్లియర్‌చేయడంతో సోమవారం హటాత్తుగా సమావేశం అయి జట్టును క్లియర్‌చేసారు.

టి20 ప్రపంచకప్‌కుముందు ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలతో జరిగే టోర్నీలకు కూడా బిసిసిఐ జట్లనుప్రకటించింది. ఈ రెండుసిరీస్‌లలో మహ్మద్ షమీ, దీపక్ చాహర్‌లకు తదుజట్టులో అవకాశం దక్కింది. టి20 ప్రపంచకప్ 2022 టోర్నీకి ఎంపికైన భువనేశ్వర్‌కుమార్, హార్ధిక్ పాండ్యా, దక్షిణాఫ్రికాతో టి20 సిరీస్‌కి దూరంగా ఉంటారు. ఇదేసమయంలో అర్ష్‌దీప్‌సింగ్, ఆస్ట్రేలియాతో సిరీస్‌కి దూరంగా ఉంటాడు.

మహ్మద్‌షమీ దీపక్‌చాహర్‌లు ఈరెండుసిరీస్‌లలో పాల్గొంటారు. టి20 ప్రపంచకప్‌జట్టులో కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్, విరాట్‌కోహ్లీ, సూర్య కుమార్ యాదవ్, దీపక్‌హుడా, రిషబ్‌పంత్(కీపర్), దినేశ్ కార్తీక్(కీపర్)హార్ధిక్ పాండ్యా, అశ్విన్, యుజ్వేంద్ర చాహల్, అక్షర్‌పటేల్, జస్‌ప్రీత్‌బుమ్రా, భువనేశ్వర్ కుమార్, హర్షల్‌పటేల్, అర్షదీప్‌సింగ్‌లు ఉంటారు. స్టాండ్‌బైప్లేయర్లుగా మహ్మద్‌షమీ, శ్రేయస్ అయ్యర్, రవిబిష్ణోయ్, దీపక్‌చాహర్‌లను ఉంచారు.

# ధోనీ స్ఫూర్తితోనే ఆసియాకప్‌లో విజయం



## శ్రీలంక కెప్టెన్ దసున్‌షనక

**దుబాయ్:** టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోనీ స్ఫూర్తితోనే ఆసియాకప్ 2022 టైటిల్ గెలిచామని శ్రీలంక కెప్టెన్ దసున్‌షనక తెలిపాడు. ఆదివారం పాకిస్థాన్‌తోజరిగిన ఫైనల్‌లో శ్రీలంక 23 పరుగులతేడాతో విజయం సాధించింది. ఏమాత్రం అంచనాలు లేకుండా బరిలోకి దిగిన లంక అసాధారణ ప్రతిభతో టైటిల్‌గెలిచి యావత్‌క్రికెట్‌ప్రపంచాన్ని విస్తుపోయేలాచేసింది. దుబాయ్‌మైదానంలోని టాస్ సెంటిమెంట్‌ను లంక జయించింది. కీలకఫైనల్‌లో టాస్ ఓడినా అద్భుత ఆటతీరుతో విజేతగా నిలిచింది. ఐపిఎల్‌ఫ్రాంచైజీ చెన్నై సూపర్‌కింగ్స్‌ను స్ఫూర్తిగా తీసుకుని విజయం సాధించామని దసున్ షనక తెలిపారు. విజయం తర్వాత మాట్లాడుతూ ఐపిఎల్ 2022 సీజన్‌ఫైనల్‌లో ఇదే మైదానం వేదికగా కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తోజరిగిన ఫైనల్‌లో చెన్నై తొలుత బ్యాటింగ్‌చేసి విజయం సాధించిందన్నాడు. పాక్‌తోమ్యాచ్‌కుముందు ఇదే విషయం తన మదిలోకి వచ్చిందని చెన్నై టాస్‌ఓడి గెలిచిన తీరును తమ ఆటగాళ్లతో చర్చించాననిచెప్పాడు. ఆసియాకప్2022 టోర్నీఫైనల్‌కు ముందుజరిగిన 11 మ్యాచ్‌ల్లో మూడుసార్లుమాత్రమే తొలుత బ్యాటింగ్‌చేసిన జట్లు గెలిచాయి. స్కాట్లాండ్, హాంకాంగ్, ఆఫ్ఘన్ వంటి చిన్న జట్లపైనే విజయాలు దక్కాయి. ఇతర మ్యాచ్‌ల్లో తొలుత బ్యాటింగ్‌చేసిన జట్టుఓటమి పాలైంది. రోహిత్‌శర్మ వరుసగామూడు మ్యాచ్‌ల్లో టాస్‌ఓడినవైనం జట్టుపై తీవ్ర ప్రభావంచూపించింది. హాంకాంగ్‌తో మ్యాచ్‌లో విజయం అందుకున్న టీమిండియా తర్వాత పాకిస్థాన్, శ్రీలంక మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. టాస్‌వల్లే ఆసియాకప్‌టోర్నీలో ఓడిపోయామని స్వయంగా టీమిండియా కెప్టెన్ ఆవేదన వ్యక్తంచేసాడు. పాక్‌శ్రీలంకమధ్య సూపర్‌ఫోర్ మ్యాచ్‌లోనూ టాస్‌ప్రభావం కనిపించింది. పాకిస్థాన్‌ని స్వల్పస్కోరుకే పరిమితంచేసిన శ్రీలంక ఆ లక్ష్యాన్ని 17 ఓవర్లలోఊదేసింది. ఫైనల్‌మ్యాచ్‌లో పాకిస్థాన్ టాస్ గెలవడంతో వాళ్లదే టైటిల్ అనుకున్నారు. అయితేలంకజట్టు అద్భుతంగా విక్టరీ సాధించింది. మ్యాచ్ అనంతరం టాస్‌పరంగా మాట్లాడుతూ షనక ధోనీ స్ఫూర్తితోనే విజయం అందుకున్నామన్నాడు. టాస్ ఓడిపోవడంతో పాకిస్థాన్‌కు ఎక్కువ అవకాశాలున్నాయని తెలుసు. అయితే ఐపిఎల్ 2021 ఫైనల్‌లో ఇక్కడే సిఎస్కే, కెకెఆర్‌ని డిఫెండ్‌చేస్తూ విజయంసాధించింది. టాస్‌ఓడిన తర్వాతనేను టీమ్‌ప్లేయర్లతో ఇదే చెప్పా, సిఎస్కేచేసిందే మనమూ చేయాలని చెప్పానని, అదేచేయడం ఆనందంగా ఉందని షనక వెల్లడించాడు.

## శ్రీలంకపతాకంతో పోజులిచ్చిన గౌతమ్‌గంభీర్



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ ఫైనల్‌లో పాక్‌పై విజయం సాధించిన ఎలంక జట్టుకు ఓ భారత మాజీ స్టార్ క్రికెటర్‌నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. ఢిలీన లెంపి కూడా అయిన ఈ గౌతమ్ గంభీర్ శ్రీలంక జాతీయ పతాకం పట్టుకుని మైదానంలోకి వెళ్లి ఫోజులిచ్చాడు. ఈ వివరాలను గంభీర్ స్వయంగా ట్వీట్‌చేసాడు.సూపర్‌స్టార్ టీమ్ నిజంగా అర్హులు. కాంగ్రాట్స్ శ్రీలంక అనే శీర్షికను జతచేసాడు. ఫైనల్‌మ్యాచ్‌లో శ్రీలంక అన్ని విభాగాల్లో రాణించి కప్‌ను దక్కించుకుంది. ఈ మ్యాచ్‌అనంతరం గంభీర్ మైదానంలోకివెళ్లి శ్రీలంక పతాకం పట్టుకుని శనక బృందానికి అభినందనలు తెలిపాడు.

## భారత జర్నలిస్టుపై పిసిబి ఛైర్మన్ అసహనం



**దుబాయి:** ఆసియాకప్ ఫైనల్‌లో శ్రీలంకచేతిలో పాక్ ఓటమి చెందిన తర్వాత పిసిబి ఛైర్మన్ రమీజ్‌రాజా ఒక భారత జర్నలిస్టుపట్ల అసహనం వ్యక్తంచేసాడు. ఆగ్రహం వ్యక్తంచేసాడు. స్టేడియం వెలుపల భారత జర్నలిస్టు ఒకరు ఓటమి వల్ల పాకిస్థాన్‌ప్రజలు విచారంగా ఉన్నారు. మీరు వారిక ఏం సందేశం ఇస్తారు అని ప్రశ్నించాడు. దీనిపై స్పందించిన రమీజ్‌రాజా ఆప్ ఇండియాసే హోంగే, ఆప్‌తో బడే ఖుష్‌హోంగే అంటూ అసహనం ప్రదర్శించాడు. మీరు ఇండియా జర్నలిస్టుకదా మీరుమాత్రంఖుషీ అయి ఉంటారులే అన్నట్లు ఎద్దేవాచేస్తూ మాట్లాడాడు. ఆతర్వాత ఆ జర్నలిస్టు మొబైల్‌ఫోన్‌ను కూడా రజా లాక్కున్నాడు. వెంటనే దాన్ని మళ్లీ ఇచ్చాడు. ఇకపోతే ఈ ఘటనకు సంబంధించిన విడియోను సదరు జర్నలిస్టు ట్వీట్‌చేసాడు. తన ప్రశ్నలో తప్పు ఏమైనా ఉందా అంటూ ప్రశ్నించాడు. క్రికెట్‌బోర్డుకు అధ్యక్షుడుగా ఉన్న రజా లాంటి వ్యక్తి అలాఫోన్ లాక్కోవడం సబబా అని అన్నాడు. ఆసియాకప్ ఫైనల్‌లో 23 పరుగులతేడాతో శ్రీలంకపై పాకిస్థాన్‌జట్టు ఓటమి పాలయిన సంగతి తెలిసిందే. భానుకరాజపక్సే బ్యాటింగ్‌పరంగాను, వనిందు హసరంగ ఆల్‌రౌండ్‌ప్రదర్శనతో పాకిస్థాన్‌పై శ్రీలంక విజయం సాధించింది. ఓటమి అనంతరం బ్యాటింగ్, పీల్డింగ్‌లలో తమ జట్టు ప్రదర్శనను బాబర్ ఆజమ్ తప్పుపట్టినసంగతి తెలిసిందే.

## యుఎస్ ఓపెన్ సింగిల్స్ విజేత అల్కరాజ్



**న్యూయార్క్:** యుఎస్ ఓపెన్‌లో స్పానిష్ యువ టెన్నిస్‌స్టార్ 19 ఏళ్ల కార్లోస్ అల్కరాజ్ కొత్త చరిత్ర సృష్టించాడు. న్యూయార్క్ వేదికగా ఆదివారం అర్ధరాత్రిజరిగిన యుఎస్ ఓపెన్ పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో నార్వేజియన్ కాస్పర్ రూడ్‌ను ఓడించి తొలిగ్రాండ్‌స్లామ్‌టైటిల్‌ను అల్కరాజ్ కైవసంచేసుకున్నాడు.

2.20 గంటల పాటు హోరాహోరీగాసాగిన ఈమ్యాచ్‌లో అల్క రాజ్ 6:4, 2:6, 7:6, 6:3 తేడాతో విజయం సాధించాడు. దీనితో ప్రపంచ నంబర్ వన్ స్థానం సొంతంచేసుకున్నాడు. తద్వారా రాఫెల్‌నాదల్ తర్వాత 19 ఏళ్లకే తొలిగ్రాండ్‌స్లామన టైటిల్‌ను సాధించిన అత్యంత పిన్నవయస్కుడిగా అల్క రాజ్‌నిలిచాడు. 2005లో రఫెల్‌నాదల్‌ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను సొంతంచేసుకుని ఈ ఘనత సాధించాడు.

## పెళ్లిపీటలెక్కుతున్న బ్యాడ్మింటన్ స్టార్



**తిరువనంతపురం:** బారత బ్యాడ్మింటన్‌స్టార్ హెచ్‌ఎస్ ప్రణయ్ పెళ్లిపీటలెక్కుతున్నాడు. తన గర్ల్‌ఫ్రెండ్ శ్వేతా గోమ్స్‌ని వివాహం చేసుకుంటున్నట్లు ట్విట్టర్ వేదికగా వెల్లడిం చిన సంగతి తెలిసిందే. ఫ్రణయ్ తన ట్వీట్‌లో ఫియాన్సీ శ్వేతా గోమ్స్‌తో దిగిన ప్రీ వెడ్డింగ్ ఫోటోలను షేర్‌చేసాడు. ఈ ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతు న్నాయి. 30 ఏళ్లప్రణయ్ ఈ ఏడాది భీకర ఫామ్‌లో కొనసాగుతున్నాడు. మేనెలలో జరిగిన థామస్ కప్‌లో భారత్ స్వర్ణం సాధించడంలో ప్రణయ్‌కీలక పాత్రపో షించాడు. అలాగే ఇటీవలే జరిగిన బిడబ్ల్యుఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్,జపాన్ ఓపెన్‌లోనూ ప్రణయ్ సత్తాచాటాడు. ప్రణయ్ హైదరాబాద్‌లోని పుల్లెల గోపీచంద్ అకాడమీలో శిక్షణ తీసుకున్నాడు. ప్రణయ్‌స్వస్థలం కేరళలోని తిరువనంతపురం.

## ఎయిర్ ఇండియా నుంచి మరో 30 సర్వీసులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** ప్రముఖ విమానాయన సంస్థ, టాటా గ్రూప్ యాజమాన్యం లోని ఎయిర్ ఇండియా దేశీయ, అంతర్జాతీయ విమానయాన సేవలను మరింత విస్తరించనుంది. దీనికోసం ఈ యేడాది డిసెంబర్ నుంచి మొదలు కొత్తగా 30 విమానాలను సేవల్లోకి తీసుకురానున్నట్లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. తద్వారా రాబోయే 15నెలల కాలంలో 5 బోయింగ్ విమానాలతో పాటు 25 ఎయిర్‌బస్ విమానాలను అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొంది. దీనికి సంబంధించి ఇప్పటికే విమానాల తయారీ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయని, కొత్త విమానాల రాకతో ఎయిర్ ఇండియాలో మొత్తం విమానాల సంఖ్య అదనంగా మరో 25 శాతం పెరుగుతాయని కంపెనీ అభిప్రాయపడింది. ఈ చర్య ఈ యేడాది ప్రారంభంలో టాటా గ్రూప్ ప్రభుత్వం నుంచి ఎయిర్ ఇండియాను కొనుగోలు తర్వాత జరిగిన అతిపెద్ద విస్తరణ ప్రక్రియ అని కంపెనీ తెలిపింది. సంస్థ లీజుకు తీసుకున్న విమానాల్లో 21 ఎయిర్‌బస్ ఏ320 నియోస్, ఐదు బోయింగ్ బీ777-200 ఎల్‌ఆర్, 4 ఎయిర్‌బస్ ఏ321 విమానాలు ఉంటాయని, వీటిని ఈ యేడాది డిసెంబర్ నుంచి 2023 మార్చి మధ్య కాలంలో సేవల్లోకి చేర్చనున్నట్లు స్పష్టం చేసింది. కొత్త విమానాలను దేశంలోని మెట్రో నగరాల నుంచి అమెరికా సహా అంతర్జాతీయ మార్గాల్లో నడపనున్నట్లు కంపెనీ వెల్లడించింది.



# అదానీపై కోర్టుకెళ్లిన అంబానీ

**ముంబై, సెప్టెంబరు 12:** ఒక పక్క ముఖేష్ అంబానీ కొత్త వ్యాపారాలను కొనుగోలు చేస్తూ విస్తరణను వేగవంతం చేయగా సోదరుడు మెల్లగా పుంజుకుంటున్నట్లు కనిపిస్తోంది. ఆస్తులు కోల్పోయిన అనిల్ అంబానీని ఆర్థిక సమస్యల నుంచి ఊరట లభిస్తున్నట్లు పరిస్థితులు చెబుతున్నాయి. తాజాగా అనిల్ అంబానీ కంపెనీ అదానీ కంపెనీ ఒప్పందాన్ని ఉల్లంఘించిందంటూ కోర్టుకు వెళ్లడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, అదానీ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్‌పై 1.7 బిలియన్ డాలర్లు అంటే రూ.13,400 కోట్ల మధ్యవర్తిత్వ దావాను వేసింది. రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తన ముంబై విద్యుత్ పంపిణీ వ్యాపారాన్ని విక్రయించడానికి అదానీ ట్రాన్స్‌మిషన్ ఒప్పందంలో నిబంధనలను ఉల్లంఘించినందుకు నష్టపరిహారం కోరుతూ ఆరోపించింది. రిలయన్స్ ఫిర్యాదులో డిసెంబర్ 2017 నాటి ఒప్పందంలోని నిబంధనల ఉల్లంఘనలను ఉదహరించింది. ముంబై సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ ముందు అనిల్ అంబానీ కంపెనీ అదానీని చుట్టుముట్టింది. అయితే దీనికి సంబంధించి కంపెనీ ఎలాంటి వివరణాత్మక సమాచారం ఇవ్వలేదు. ఈ విషయంలో ఇప్పటి వరకు అదానీ వైపు నుంచి ఎలాంటి స్పందన రాలేదు. రిలయన్స్ ఇన్‌ఫ్రా కూడా ఎలాంటి ప్రకటనా చేయలేదు. అసలు ఈ మొత్తం డీల్ విలువ అప్పట్లో రూ.18,800 కోట్లుగా ఉంది. ప్రస్తుతం అదానీ ట్రాన్స్‌మిషన్ షేరు ధర రూ.3,980గా ఉంది. ప్రస్తుతం కంపెనీ మార్కెట్ టర్నోవర్ దాదాపు రూ. 4,45,000 కోట్లుగా ఉంది. ఈ ఒక్కరోజే షేర్ రూ.55 వరకు పెరిగింది. రిలయన్స్ ఇన్‌ఫ్రా షేరు మార్కెట్ ముగిసే సమయానికి 7శాతం పెరిగి రూ.173.80 వద్ద ఉంది.



అనిల్ అంబానీని ఆర్థిక సమస్యల నుంచి ఊరట లభిస్తున్నట్లు పరిస్థితులు చెబుతున్నాయి.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 125 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 147 |
| విత్ స్కిన్ | (with skin) | 213 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 243 |

# రాబడుల్లో రైల్వే జోష్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** భారతీయ రైల్వే ఆదాయంలో అదరగొట్టింది. ఈ యేడాది ఆగస్టు చివరికి రూ.95,487 కోట్లుగా ఉంది. అంతకుముందు యేడాది ఇదే కాలంలోని గణాంకాలతో పోలిస్తే 26,271 కోట్ల రూపాయలు అధికంగా నమోదైంది. ఈ మేరకు రైల్వే శాఖ ప్రకటన విడుదల చేసింది. ప్రయాణికుల రూపంలో వచ్చిన ఆదాయం క్రితం యేడాది ఇదే కాలానికి 13,574 కోట్ల రూపాయలు రాగా, 116 శాతం వృద్ధితో ఈ యేడాది రూ.25,277 కోట్లకు చేరింది. రిజర్వ్డ్, అన్ రిజర్వ్డ్ విభాగాల్లోనూ వృద్ధి నెలకొంది. బొగ్గు రవాణాతోపాటు ఆహార ధాన్యాలు, ఎరువులు, సిమెంట్, మినరల్ ఆయిల్, కంటైనర్ ట్రాఫిక్, బ్యాలెన్స్ ఇతర వస్తువుల విభాగాలు ఈ వృద్ధికి ముఖ్యంగా దోహదపడ్డాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. సరుకు రవాణా రూపంలో ఆదాయం 20శాతం వృద్ధితో 65,505 కోట్ల రూపాయలకు చేరింది. 2021-22 పూర్తి ఆర్థిక సంవత్సరానికి రైల్వే ఆదాయం 1,91,278 కోట్ల రూపాయలుగా ఉండడం విశేషం.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబరు 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం ఆద్యంతం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మార్కెట్లకు అండగా నిలిచాయి. మరోవైపు దేశీయంగా స్థూల ఆర్థిక గణాంకాలు సానుకూలంగా ఉండడం కూడా సూచీలను ముందుకు నడిపించాయి. సెన్సెక్స్ చివరికి 321.99 పాయింట్లు పెరిగి 60,115.13 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 103 పాయింట్లు పెరిగి 17,936.35 వద్ద స్థిరపడింది. ఈ నెల ఆరంభం నుంచి బ్రెంట్ చమురు బ్యారెల్ ధర 13శాతం దిగొచ్చింది. టెక్ మహీంద్రా, టైటాన్ కంపెనీ, యాక్సిస్ బ్యాంకు, టాటా స్టీల్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, రిలయన్స్, విప్రో, ఎల్‌అండ్‌టి, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. సన్ ఫార్మా, హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్ పెయింట్స్, మారుతి సుజుకి, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. రామకృష్ణ ఫోర్జింగ్స్ షేరు ధర సోమవారం 2.14శాతం పెరిగి రూ.207.75 వద్ద నిలిచింది. ఈ కంపెనీ రూ.205 వద్ద 4.6మిలియన్ల కన్వర్టబుల్ వారెంట్స్‌ను జారీచేయనున్నట్లు ప్రకటించింది. అదానీపోర్ట్స్ సెజ్‌షేర్లు సోమవారం 3శాతానికిపైగా పెరిగి రూ.934 వద్ద కొత్త గరిష్టానికి చేరాయి. గత వారం రోజుల్లో షేరు ధర 10శాతం, గత నెల వ్యవధిలో 19శాతం పుంజుకుంది. జూన్ త్రైమాసికంలో బలమైన ఆర్థిక ఫలితాలు, భవిష్యత్తులో బలమైన వ్యాపార వృద్ధి అంచనాలే షేరు రాణించడానికి కారణం.



# ఎలక్ట్రిక్ హైవేలు వచ్చేస్తున్నాయ్: గడ్కరీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** విద్యుత్ వాహనాలను మరింత ప్రోత్సహించే దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. సోలార్ ఎనర్జీ సాయంతో రహదారులపై ట్రక్కులు, బస్సులు పరుగులు పెట్టేందుకు వీలుగా ఎలక్ట్రిక్ హైవేలు అభివృద్ధి చేయబోతున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. దీనిపై ప్రభుత్వం కసరత్తు చేస్తోందని చెప్పారు. ఇండో-అమెరికన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. ఎలక్ట్రిసిటీతో నడిచే విధంగా దేశ రవాణా వ్యవస్థను తీర్చిదిద్దాలని ప్రభుత్వం కోరుకుంటోందని చెప్పారు. ఎలక్ట్రిక్ వాహనాల కోసం సోలార్, పవన విద్యుత్ ఆధారిత ఛార్జింగ్ మెకానిజంను ఉపయోగించుకోవాలన్న దృఢ నిశ్చయంతో ప్రభుత్వం ఉందని గడ్కరీ చెప్పారు. ఇందులో భాగంగా ఎలక్ట్రికన హైవేలను అభివృద్ధి చేసే అంశంపైనా పనిచేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా రోడ్లపై వేళ్లే ట్రక్కులు, బస్సులు సోలార్ ఎనర్జీని వినియోగించుకుంటాయని వివరించారు. జాతీయ రహదారులపై ఉన్న టోల్ ప్లాజాల్లో సైతం సోలార్ ఎనర్జీని వినియోగించుకునేలా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 26 గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేలను నిర్మిస్తున్నామని చెప్పారు.




# వాణిజ్యం

## భారత్‌లో యూనికార్న్‌ల పెట్టుబడులు రూ.20 లక్షల కోట్లు

**చెన్నై, సెప్టెంబరు 12:** స్టార్టప్ పరిశ్రమలో 100 యూనికార్న్‌లకు ఇండియా ఆవాసంగా నిలిచినట్లు ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా పేర్కొన్నారు. వీటి మొత్తం ఉమ్మడి విలువ 250 బిలియన్ డాలర్లుగా తెలియచేశారు. గత కొన్నేళ్లలో ఈ సంస్థలు 63 బిలియన్ డాలర్ల పెట్టుబడులను సమీకరించినట్లు వెల్లడించారు. దేశీయంగా అంకుర సంస్థలు ఊపిరి పోసుకునేందుకు అనువైన పటిష్టవ్యవస్థ ఏర్పాటైనట్లు కాంచీపురం ఐఐఐటి, డిజైన్, తయారీ నిర్వహించిన 10వ స్నాతకోత్సవంలో కొత్త గ్రాడ్యుయేట్లనుద్దేశించి మంత్రి ప్రసంగించారు. సిలికాన్ వ్యాలీలోని 25శాతం స్టార్టప్‌లను భారత సంతతికి చెందినవారే నిర్వహిస్తుండడం గర్వించదగ్గ విషయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇక్కడ నుంచి గ్రాడ్యుయేట్ అయిన వ్యక్తి ఎంటర్‌ప్రెన్యూర్‌గా మారి ఇతరులకు ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తారన్న అభిప్రాయంతో ఈ విషయాలను ప్రస్తావిస్తున్నట్లు తెలియచేశారు. 25శాతం స్టార్టప్‌లను భారతీయులు నిర్వహిస్తున్న సిలికాన్ వ్యాలీపై ఇప్పటికే మీలో చాలా మంది దృష్టిపెట్టి ఉంటారని వ్యాఖ్యానించారు.



## మరిన్ని రంగాలకూ పిఎల్ఐ ప్రోత్సాహకాలు !

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** దేశీయంగా ఉత్పత్తిని పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకొచ్చిన ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకాన్ని మరిన్ని రంగాలకు విస్తరించాలని పారిశ్రామిక వర్గాల నుంచి డిమాండ్ వినిపిస్తోంది. దీనిపై ప్రభుత్వం చర్చలు జరుపుతున్నట్లు ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. కొన్ని రకాల ఎలక్ట్రానిక్ పరికరాలు, ఔషధ, వైద్య పరికరాలు, ఆటు బొమ్మలు, ఫర్నీచర్, సైకిళ్లు, కంటైనర్ల వంటి రంగాలకూ దీనిని విస్తరించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు పేర్కొన్నారు. మొత్తం 14 రంగాలకు 2 లక్షల రూపాయలు విలువ చేసే ప్రోత్సాహకాలను అందచేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం గత యేడాది పిఎల్ఐను తీసుకొచ్చింది. ఇప్పటి వరకు వివిధ రంగాలకు 1.97 లక్షల కోట్ల రూపాయలను ప్రకటించారు. అయితే వీటిలో కొంత మిగులు ఉండడంతో ఆ మొత్తంతో మరికిన్న రంగాలకూ ఈ పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.